

website : www.yagnopaveetham.com e-mail : yagnopaveetham@gmail.com
యజ్ఞోపవీతం
బ్రాహ్మణ చైతన్య మాస పత్రిక
సంపాదకులు :
"సమాజ సేవారత్న" ఓరుగంటి మల్లిక్
విడిప్రతి : రూ. 15/-
డిసెంబర్ 2016 పేజీలు : 40 జీవితచందా : రూ. 2000/- వార్షికచందా : రూ 200/-
భువికేగిన గాన గంధర్వుడు శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణ
మయూర్ అగరుబత్తీలు
మయూర్
లిక్విడ్ బ్లూ వారి
విశిష్ట ఉత్పత్తులు
ఉచితం
మయూర్
టాయ్‌క్లీన్
45-00 రూ॥
విలువ గల
మయూర్ హెర్బల్ ఫినాయిల్
ఉచితం

# మీ గృహ కార్యక్రమాలలో " యజ్ఞోపవీతం " పత్రికను భాగస్వామ్యం చేయండి !









మీ గృహములో జరిగే కార్యక్రమాల్లో " యజ్ఞోపవీతం " పత్రికను ఉచితముగా మీ ఆత్మీయులకు, బంధు మిత్రులకు అందజేయండి. "యజ్ఞోపవీతం" పత్రిక విడిప్రతి రూ. 15/- అయితే కనీసం 20 కాపీలు రూ. 300/- యం.ఓ. లేదా డి.డి.ని పంపాలి. మీకు పంపించే ప్రతి పుస్తకంపై మీ గృహకార్యక్రమం సందర్భం పేర్కొనబడి, మీ పేరుతో మీరు ఉచితంగా అందజేస్తున్నట్లు ప్రింట్ వేసి స్టిక్కరింగ్ చేసి అందంగా వాటిని అతికించి మీకు కొరియర్‌లో (కొరియర్ ఖర్చు మేమే భరాయిస్తూ) అందజేయబడతాయి.

ప్రపంచంలో బహుశా ఏ పత్రికా ఇలాంటి అద్భుత అవకాశం కల్పించలేదని భావిస్తున్నాము. ఈ అద్భుత అవకాశాన్ని మా పాఠకులు వినియోగించుకోవలసిందిగా కోరుతున్నాము.

గృహప్రవేశం, శ్రీ సత్యనారాయణవ్రతం, నిశ్చితార్థం, వివాహం, శ్రీమంతం, నామకరణం, స్వదేశాగమనం, నూతన వ్యాపార ప్రారంభం, కొత్తగా ఉద్యోగంలో చేరేవారు, ప్రమోషన్ వచ్చినవారు, బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్ళేవారు ఇలా శుభ కార్యక్రమాలకు...., హనుమత్ జయంతి, వరలక్ష్మీ వ్రతం, నూతన ఆంగ్ల సంవత్సరం, సంక్రాంతి, ఉగాది, తొలి ఏకాదశి, శ్రీరామనవమి, గురుపౌర్ణమి, దత్తజయంతి వంటి పండుగల సందర్భంగాను వినియోగించుకోగలరు. అంతేకాదు మీ పుట్టిన రోజు, షష్టిపూర్తి వంటి కార్యక్రమాల్లో "యజ్ఞోపవీతం" ని భాగస్వామ్యం చేసుకోండి. ఇది మన పత్రిక అని గర్వంగా చెప్పు కునేలా అహర్నిశలు కృషి చేస్తున్నాం. మీరంతా సహకారం అందిస్తారు కదూ !

**మరింత సమాచారం కొరకు :** ఏ సంచిక, ఎన్ని కాపీలు, ఏ తేదినాటికి పంపాలో, స్టిక్కరింగ్ చేయాల్సిన మ్యాటర్ మీ సెల్/ఫోన్ నెంబరుతో సహా మాకు తెలపండి. సెల్ : 99662 50595, ఫ్యాక్స్ : 08596-222325 కు తెలుపగలరు.

**వివరములకు :**

**యజ్ఞోపవీతం**, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.

సెల్ : 99662 50595 , 94404 58966

## ఈ పత్రిక ముఖ్యోద్దేశ్యం

**పురాణ ఇతిహాసాలు వెల్లడించినట్లు బ్రాహ్మణుడు ఆదర్శవంతుడుగా ఉండాలి. అపుడే సమాజం బాగుంటుంది. "సర్వేజనా సుఖినోభవంతు" అని కోరుకునే బ్రాహ్మణుడు తాను ఆచరించాల్సిన బాధ్యతలను గుర్తుచేసి, తద్వారా సమాజంలో మంచి ఆదర్శవంతమైన మార్పు తేవడానికే ఈపత్రిక కృషిచేస్తుంది.**


ఈ పత్రికలోని ప్రతి అంశం ప్రతి మనిషీ ఆచరిస్తే **"స్వర్గధామమే"** అవుతుంది.

**ఇది ఒక కులపత్రిక కాదు. ఇది ప్రజాహిత**

ప్రారంభం: అక్టోబర్-2004

# యజ్ఞోపవీతం

5/51, శివాలయం వీధి, మార్కాపురం-523316, ప్రకాశంజిల్లా
సెల్: 9966250595, ఫ్యాక్స్: 08596-222325.





**గాయత్రి మంత్రం**

ఓం భూర్భువ స్సువః। ఓం తత్సవితు ర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి। ధియో యోనః ప్రచోదయాత్

**సంపుటి : 14 (9) డిసెంబర్ 2016 సంచిక : 9**

నీవు ప్రచురించే పత్రిక చౌకబారుదికాక స్థిరమైనదిగా, ఉదాత్త మైనదిగా ఉండాలి. శాశ్వత మైన విలువలున్న రచనలు చేయగల రచయితలను సంపాదించాలి. అలాంటి వారిని సమీకరించు కోవాలి. (15-9-1895న బ్రహ్మావాదిన్ అనే ఆంగ్ల పత్రికలో మొదటి వాక్యమిది). అలసింగ పెరుమాళ్ ఆపత్రిక సంపాదకులు. సేవకు, వినమ్రతకు ప్రతిరూపమై విరాజిల్లిన అలసింగ ధన్యుడు.

*పత్రిక అంటే: ఇష్టదేవతగా ఉండాలి.* - స్వామి వివేకానంద.

## యజ్ఞోపవీతం పత్రిక చందా వివరాలు

**వార్షిక చందా రు. 200/-**
**3సం॥లకు రు. 580/-**
**5సం॥లకు రు. 950/-**
**జీవితచందా రు. 2,000/-**

గమనిక:- పైకం యం.ఓ. లేదా ఆన్‌లైన్ ద్వారా పంపగలరు. చిరునామా :-యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం- 523316కు పంపండి.

**S.B.I.ఆన్‌లైన్‌లో నగదుగా చెల్లించేవారు అదనంగా రు.50/- చెల్లించవలెను. S.B.I.Online A/C No: నెం:30186257961 For NETT BANKING**
**I.F.S.Code: S.B.I.N0012918**
**SYNDICATE BANK.Online A/C No: నెం:36673070001720,**
**I.F.S.Code: Sy.NB.00013667, నెట్‌బ్యాంకింగ్/ చెక్కుట్రాన్స్‌ఫర్ చేసేవారికి అదనపు ఖర్చులేదు.**
**డి.డి.లు యజ్ఞోపవీతం, మార్కాపురం** పేరుతో పంపవచ్చు.
యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం-523316, ప్రకాశంజిల్లా.

## విషయసూచిక


| | |
|---|---|
| మా ప్రతినిధులు | : 4 |
| సంపాదకీయం | : 5 |
| జనవరి నెల శుభముహూర్తాలు | : 6 |
| దివికేగిన గానగంధర్వుడు | : 7,8 |
| దీర్ఘాయుష్మాన్‌భవ | : 9 |
| నోట్ల రద్దుతో అస్తవ్యస్తమైన ఆర్థిక స్థితి | : 10,11 |
| శంకరశర్మ సపరేట్ దుకాణానికి సమాయాత్తం | : 12 |
| **ధారావాహికం:**ఉపనిష్కథలు-1 | : 13,14 |
| కుంభకోణంచుట్టూ ఉన్న నవగ్రహదేవాలయాలు | : 15 |
| మార్గశిరమాస విశిష్టత | : 16 |
| **ధారావాహికం:** ఆధ్యాత్మరామాయణం | : 17,18 |
| వార్తలు | : 19 |
| మీరు గతజన్మలో ఎలా పుట్టారో,ఏ పనిచేశారో . .. | : 20 |
| దేవాలయానికి వెళ్ళేటప్పుడు పాటించవలసిన నియమములు | : 21 |
| **ధారావాహికం:**వ్యక్తివ వికాసం: పిచ్చుకనేర్పిన పాఠం | : 22 |
| ఇంట్లో ఈ ఒక్కఫోటో ఉంటేచాలు . .. | : 23 |
| **ధారావాహికం:** రామాయణంలో వివిధ పాత్రలు సీతాదేవి -శ్రీలక్కరాజు | : 24,25 |
| **ధారావాహికం:** సోదరి బృందంతో కృష్ణవేణి-ముళ్ళపూడి,మున్నలూరి | : 26,27 |
| **ధారావాహికం:** పురాణమీమాంస | : 28 |
| **ధారావాహికం:**విద్యా,ఉద్యోగ సమాచారం | : 29 |
| **ధారావాహికం:** మార్తశిర లక్ష్మీవ్రతం | : 30 |
| తెలుగు పద్యసౌరభానికి బాలచైతన్యకృషి | : 31 |
| **ధారావాహికం :** చిన్నారుల పేజి-రంతిదేవుడు | : 32 |
| **ధారావాహికం :** ఆరోగ్య యజ్ఞం | : 33 |
| డిసెంబర్ నెల రాశిఫలాలు | : 34,35 |
| యజ్ఞోపవీతం-వివాహబంధం,వధూవరుల సమాచారం | : 36 |
| విజయవాడ వివాహ సమాచారం | : 37 |
| వివాహ పరిచయవేదిక సమాచారం-ప్రకటనలు | : 38 |


### ప్రతి బ్రాహ్మణుడిపై వున్న బాధ్యతలు :

| | |
|---|---|
| 1.దేశభక్తి | 2.హిందుత్వం |
| 3.ఆస్తికత్వం | 4.సదాచారాల సంరక్షణ |
| 5.వేదాల పరిరక్షణ | 6.శీలత |

ఇత్యాది గుణాలు కలిగి, సంఘంలో ఆదర్శప్రాయుడై వుండాలని 'యజ్ఞోపవీతం' ఆకాంక్షిస్తుంది


### యజ్ఞోపవీతం పత్రిక ప్రకటనల టారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ పేజి కలర్ 220M.M.X163 M.M | =రు.10,000 |
| కవర్ కలర్ పేజి స్ట్రిప్ 33M.M.X163 M.M. | = రు. 2,000 |
| 2వ కవర్ పేజికలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 9,000 |
| 39వ కవర్ పేజి కలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 8,000 |
| హాఫ్ పేజి కలర్(39వపేజి) 110M.M X163 M.M | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) ఫుల్‌పేజి (220X163 M.M) | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) హాఫ్ పేజి (110X163 M.M) | = రు. 2,500 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) క్వార్టర్ పేజి (55X163 M.M) | = రు. 1,500 |

మినిమమ్ సైజు = రు.250, క్లాసిఫైడ్ మినిమమ్ = రు.100

**ప్రతి నెలా ఆఖరువారంలో (ముందు నెలది) పత్రిక వెలువడును. పత్రికకు సంబంధించి ప్రకటనలు P.D.F లేదా COLADRA లో చేసి లేదా PAGEMAKER (6.5), ANU (7)లో C.D. ని 20వతేదీలోగా పంపాలి. C.D.తో పాటు D.D.లేదా CHEQUE ను 'యజ్ఞోప వీతం', మార్కాపురం పేరుతో పంపుతూ, కవర్‌పై యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం -523316 చిరునామాకు పంపాలి.**

మేనేజర్, యజ్ఞోపవీతం, ప్రకటనల విభాగం.


**email : yagnopaveetham@gmail.com**
**Website : www.yagnopaveetham.com**

# మా స్వచ్ఛంద ప్రతినిధులు

శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్,సెల్: **8985748012.**

శ్రీదోర్భాల కాశీనాధ్‌శర్మ,ఫత్తేనగర్,హైదరాబాద్,సెల్: **9441674418.**

శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి,సెల్:**9292659347,8816276614.**

శ్రీచీమలమఱ్ఱి వెంకట సుబ్బారావు,ఒంగోలు, ఫోన్: **08592-237035.**

శ్రీముప్పాళ్ళ శివప్రసాదరావు,నరసరావుపేట,సెల్:**9247332807,08647-231580.**

శ్రీ యం.సుబ్రహ్మణ్యశర్మ,రైల్వేకోడూరు,కడపజిల్లా,సెల్:**7702632655.**

## విలేకరులు

శ్రీ వంకా శ్రీహరిప్రసాదరావు,నెల్లూరు,సెల్: **8019979039.**

శ్రీ గుదె అనంతరామయ్య,దుర్గి,గుంటూరుజిల్లా,సెల్: **9959147854.**

శ్రీమతి కంభాలూరు వాణీమూర్తి(భాగ్యలక్ష్మి),సోమశిల,నెల్లూరుజిల్లా,

శ్రీ అయ్యగారి రాజశేఖరశర్మ,చిన్నవరం,రాజమండ్రి,సెల్:**9949958977.**(తొలగించాం)

శ్రీ సోమయాజులక్రిష్ణప్రసాదరావు,హిర,శ్రీకాకుళంజిల్లా,సెల్:**9440273027.**(తొలగించాం)

శ్రీ ద్వారకా శ్రీనివాస్,విజయనగరం,సెల్: **9849434509/7396560574.**

శ్రీ కె.కృష్ణకిషోర్,ధర్మవరం,అనంతపురం జిల్లా,సెల్:**9246865655.**

శ్రీ నిట్టూరు జగదీష్‌బాబు,కానాల,కర్నూలుజిల్లా,సెల్:**8978328266.**

శ్రీవి.రమేష్‌శర్మ,విజయపురం,చిత్తూరుజిల్లా,సెల్:**8096875111.**

**గమనిక:ప్రాతినిధ్యంలేనిప్రాంతాల్లో విలేకరులను తీసుకొనబడుతుంది.ఆసక్తి ఉన్నవారు సెల్:9966250595 ను సంప్రదించగలరు.2పాస్‌పోర్టుసైజు ఫోటోలు,బయోడేటా, రూ.200/- పంపిన, వారికి ఐడెంటిటి కార్డు, ఒక బ్యానర్,రసీదు పుస్తకము పంపబడును. నియమితులైనవారు వార్తలుపంపుతూ,యజ్ఞోపవీతంపత్రిక చందాలు బుక్‌చేయ వచ్చును.**

## పాఠకులకు ముఖ్య గమనిక

యజ్ఞోపవీతం చందా చెల్లించడానికి లేదా యజ్ఞోపవీతం వారి వివాహబంధం పుస్తకము కొరకు లేదా సంధ్యావం దనం వి.సి.డి లేదా జాతకం, ఇతరత్రా పుస్తకాల కోసం మీరు డబ్బు పంపేవారు ఈ జాగ్రత్తలు గమనించగలరు-

**1.**మీకు స్టేట్‌బ్యాంకు లేదా ఇతర బ్యాంకుల్లో అకౌంట్ వుంటే దానిద్వారా మా అకౌంట్ యస్.బి.ఐకి లేదా సిండి కేట్ బ్యాంకు అకైంట్‌కు మీచెక్కును ఆయా బ్యాంకుల్లో మా అకౌంట్‌నెంబరు వ్రాసి ఇస్తే మా అకౌంట్‌లో ఎలాంటి అదనపు ఖర్చులేకుండా ఎంతమొత్తమైతే అంతమొత్తం మాకు అందగలదు.

**2.**మీకు నెట్ బ్యాంకింగు సౌకర్యం వుంటే మా అకౌంట్‌కుట్రాన్స్‌ఫర్‌కు ఎలాంటి అదనపు ఖర్చులేకుండా పంపవచ్చు.

**3.**నగదుగా బ్యాంకులో మా ఖాతాకు జమచేస్తే మీరు **బ్యాంకు సర్వీసు చార్జీలు రూ.57.50అదనంగా చెల్లించాలి.**అలా చెల్లించక పోతే మీరు మాకు పంపే పైకంలో కట్ అవుతుంది. గమనించగలరు.

**4.**పోస్టాఫీసుద్వారా కూడా ఈ.యం.ఓ సదుపాయంతో కూడా పంపవచ్చు.

**5.**సిండికేట్‌బ్యాంకు మా అకౌంట్‌కు మీరు నేరుగా ఎలాంటి అదనపు ఖర్చు లేకుండా పైకం పంపవచ్చు.

**మరోముఖ్యవిషయం:** మీరు బ్యాంకు లేదా యం.ఓ పంపగానే ఎందుకోసం పైకం పంపింది తెలుపుతూ సెల్**9966250595**కు మెసేజ్ పంపండి.మేము చెక్‌చేసి తిరిగి మీకు ఫోన్ చేసి కన్‌ఫర్మ్ చేయగలము.

– సంపాదకులు.

## యం.ఓ పంపే చందాదారులకు సులువైన మార్గం

మీరు పోస్టాఫీసులో ఈ.యం.ఓ పంపుతున్నారు. అలాగాక మీ ఊరిలోని పోస్టాఫీస్ ఆన్‌లైన్ సదుపాయం వున్నవారు ఈ విధంగా చేయవచ్చు. **ఓరుగంటి అశ్వర్థ మల్లికార్జున్ పేరుతోగల పోస్టల్ సేవింగ్ ఖాతా నెం.3038427696,మార్కాపురం శాఖకు మీ ఊరి నుండి ఈ ఖాతాకు జమ చేయవచ్చును.**మీరు ఈ.యం.ఓ కు అయ్యే రూ.100/–లకు రూ.5/– పోస్టల్ కమీషన్ ఖర్చు కూడా లేకుండా నేరుగా మాఖాతాకు జమచేయవచ్చు.అయితే మీరు **ఏరోజు, ఎంత మొత్తం,** ఎందుకోసం జమచేసింది ***మాసెల్:9966250595/ 9440458966కు యస్.యమ్.యస్ తప్పక పంపాలి.*** అలాచేయలేని వారు పోస్టాఫీసులో **0.50** పైసల కార్డు తీసుకుని మీరు పైకం కట్టిన తేది, ఎందుకోసం, ఎంత మొత్తం పంపింది మా కార్యాలయానికి తప్పక తెలియపర్చాలి. ***అలా చేయకపోతే మాకు వివరాలు తెలియక మీరు కోరుకున్నది పంపడానికి వీలు పడదని గమనించగలరు.***

**యజ్ఞోపవీతం,**
**శివాలయంవీధి, మార్కాపురం-523316,**
**ప్రకాశంజిల్లా,ఆంధ్రప్రదేశ్**

**చందాదారులకు విజ్ఞప్తి:** పోస్టల్‌వారు చందా నెంబరు, చందా ముగింపు వివరాలు అడ్రసుపై ప్రింట్‌చేయ కూడదని తెలిపినందున,మీచందా నెంబరు,ఇతర వివరాలు తెలుపలేకపోతున్నాం. –సంపాదకులు.

## కొత్త సంవత్సరం నుండి యజ్ఞోపవీతం కొత్తశీర్షికలతో మరింత చేరువగా...


నూతన సంవత్సరంలో పాఠకులకు మరింత చేరువగా,కొత్త శీర్షికలు, ప్రవేశపెడుతున్నాం. **పాఠకులుగా మీకు ఎలాంటి శీర్షికలంటే ఇష్టమో,పాఠకులకు ఉపయోగకరమో మాకు సూచించండి!**

మీ సూచనలను పరిగణలోకి తీసుకొని వాటిని ప్రవేశపెడ్తాం.

ఎక్కువ సంఖ్యలో ఎక్కువమంది కోరిన శీర్షిక సూచిస్తే వారికి చిరుకానుకను పంపుతాం!

వెంటనే ఆలోచిచండి.మాకు వెంటనే తెలియపర్చండి. –సంపాదకులు

గాయత్రి యంత్రం





## సంపాదకీయం

# బ్రాహ్మణులను బి.సి జాబితాలో చేర్చండి!

# పోరాడుతున్న ఒకే ఒక్కడు

బ్రాహ్మణులను వెనుకబడిన కులాల క్రింద గుర్తించి వారికి విద్య,ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని రాష్ట్ర బి.సిల కొరకు ఏర్పాటుచేసిన మంజునాథ కమీషన్ ముందు హాజరై తన వాదనను వినిపించి, కమీషన్ వారిని అబ్బురపరిచిన వ్యక్తి యర్ర గుంట్ల జగన్‌మోహన్ కృషి అభినందనీయం.జాతీయస్థాయిలోగానీ మరియు రాష్ట్రస్థాయిలో వున్న ఏ బ్రాహ్మణ నాయకులు చేయని పనిని ఒక సామాన్యవ్యక్తి **"బ్రాహ్మణ కులాన్ని కూడా వెనుకబడిన కులాల్లో చేర్చాలని పోరాడుతున్నారంటే"** జాతీయ,రాష్ట్ర బ్రాహ్మణ సంఘ నేతలు సిగ్గుపడాలి.

శ్రీకాకుళంజిల్లా మందనకు చెందిన జగన్‌మోహన్ ఒక్కడే ఈ విషయంపై పోరాడుతున్నాడు.రిజర్వేషన్ల కారణంగా ఉద్యోగాలు,ప్రమోషన్లు తద్వారా ఆర్థికంగా దెబ్బతింటున్న బ్రాహ్మణులు,అలాగే సామాజికంగాను,రాజకీయంగా,విద్యాపరంగా బ్రాహ్మణులకు రిజర్వేషన్లు లేకపోవడం వల్ల అన్నిరంగాల్లోనూ బ్రాహ్మణులు వెనుకబడి వున్నారని జగన్‌మోహన్ తాను నష్ట పడ్డాడని, ఇప్పటికైనా కనీసం తనజాతిని బి.సి.లో చేర్చితే బ్రాహ్మణజాతి అభ్యున్నతి సాధిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తపరుస్తూ, ఒక్కడుగానే పోరాడుతున్నాడు.శ్రీకాకుళంలోను,ఆ తర్వాత విజయనగరంలోనూ మంజునాథ్ కమీషన్ ముందు హాజరై బ్రాహ్మణులను బి.సిలుగా ఎందుకు గుర్తించాలో తన వాదనను వినిపించడం,అందుకు వారు సంతృప్తి వ్యక్తపర్చడం విశేషం.

ఉన్నతకులంగా పుట్టినప్పటికీ,చాలా కుటుంబాలు పేదరికంలో ఉన్నాయని, ఫార్వడ్ క్యాస్ట్‌గా ఉన్నందువలన విద్య,ఉద్యోగాలను పొందలేకపోతున్నామని,బ్రాహ్మణులకు రిజర్వేషన్లు వర్తించ లేకపోవడంవల్లే బ్రాహ్మణకులం అభివృద్ధి చెందలేకపోతుందన్నారు.

**రిజర్వేషన్లలో తమకు బి.సిలో యఫ్ కేటగిరిగా కేటాయించినా ఫర్వాలేదని, ఒరియా మరియు తెలుగు బ్రాహ్మణులకు ఈ సదుపాయం కలిగించాలని కోరారు.8నుంచి లేదా కనీసం 5శాతం యఫ్ కేటగిరిలో ఉంచాలని కోరుతున్నారు.**

జగన్‌మోహన్ మన జాతికోసం చేస్తున్న పోరాటానికి మనం చేయి చేయి కలుపుదాం.అంతేకాని మనమేమిటి ఇంత బ్రతుకు బ్రతికి బి.సిల రిజర్వేషన్ ఏమిటి?అని ప్రిస్టేజీకోసం జాతి అభ్యున్నతిని కాలరాయకండి అని **"యజ్ఞోపవీతం"** వేడుకొంటున్నది.రిజర్వేషన్లను ఏ ప్రభుత్వ మొచ్చినా రద్దుచేయలేదు.పోరాటం జరిపిన కులాలను జతచేసుకుంటూ వెళతాయి.కనుక మన భవిష్యత్తుకు వారసులకు విద్యాఉద్యోగాలపట్ల మన జనాభాశాతం మేరకు లబ్దిపొందడం జరగాలని ఆశిద్దాం.



– ఓరుగంటి మల్లిక్,
సంపాదకులు

సంపాదకీయంపై మీ అభిప్రాయాలు నిర్మోహమాటంగా తెలుపవచ్చు.email: yagnopaveetham@gmail.com



# జనవరి నెల శుభ ముహూర్తాలు పండుగలు,సెలవు దినములు

పుష్యమాసం

31-12-2016-శనివారం,విదియ,ఉత్తరాషాడ,మకర లఘ్నం.ఉదయం.8.26ని॥లకు అన్నప్రాసన,విశేష ప్రయాణాలు, శ్రీమంతం, సాధారణ కార్యక్రమాలకు మీనలఘ్నం మధ్యాహ్నం.గం॥11.26ని॥లకు అన్నప్రాశన, విశేష ప్రయాణాలు,శ్రీమంతం, సాధారణ కార్యములకు,పిల్లలను ఉయ్యాలలో వేయుట.

1-1-2017-శనివారం,తదియ,శ్రవణం,మకర లఘ్నం,ఉదయం.గం॥8.22ని॥లకు అన్నప్రాశన,విశేషప్రయాణాలు, శ్రీమంతం,సాధారణ కార్యములకు.మీనలఘ్నం-గం॥ 11.22ని॥లకు - అన్నప్రాశన,విశేషప్రయాణాలు, శ్రీమంతం, సాధారణ కార్యక్రమాలకు,పిల్లలను ఉయ్యాలలో వేయుట.వేషలఘ్నం-మధ్యాహ్నం.గం॥1.49ని॥లకు విశేషప్రయా ణాలకు, సాధారణ కార్యములకు,పిల్లలను ఉయ్యాలలో వేయుటకు.

2-1-2017-సోమవారం,చవితి,మకర లఘ్నం-ఉదయం.గం॥8.18ని॥లకు అన్నప్రాశన,విశేషప్రయాణాలు,శ్రీమం తం,సాధారణ కార్యములకు,పిల్లలను ఉయ్యాలలో వేయుటకు. మీనలఘ్నం-గం॥ 11.18ని॥లకు అన్నప్రాశన, విశేష ప్రయాణాలు, శ్రీమంతం, సాధారణ కార్యక్రమాలకు,పిల్లలను ఉయ్యాలలో వేయుట.మేషలఘ్నం-గం॥1.45ని॥లకు అన్నప్రాశన,విశేషప్రయాణాలు, శ్రీమం తం,సాధారణ కార్యములకు,పిల్లలను ఉయ్యాలలో వేయుటకు.

5-1-2017-గురువారం సప్తమి,ఉత్తరాభాద్ర,మకర లఘ్నం.ఉ॥8.06లకు,అన్నప్రాశన, విశేష ప్రయాణాలు, శ్రీమంతం, సాధారణ కార్యక్రమాలకు,పిల్లలను ఉయ్యాలలో వేయుట.మధ్యాహ్నం-గం॥71.33ని॥లకు మేషలఘ్నం-విశేష కార్యములకు,శ్రీమంతం,పిల్లలను ఉయ్యాలలో వేయుటకు-

12-1-2017-గురువారం,పౌర్ణమి,పునర్వసు,మకర లఘ్నం,ఉదయం.గం॥7.35ని॥లకు అన్నప్రాశన, విశేష ప్రయా ణాలు, శ్రీమంతం, సాధారణ కార్యక్రమాలకు,పిల్లలను ఉయ్యాలలో వేయుట.

13-1-2017,శుక్రవారం,పాడ్యమి,పుష్యమి,మకర లఘ్నం,ఉద॥గం॥7.34ని॥లకు అన్నప్రాశన, విశేష ప్రయాణాలు, శ్రీమంతం, సాధారణ కార్యక్రమాలకు,మీనలఘ్నం,ఉద॥ 10.34ని॥లకు అన్నప్రాశన, విశేష ప్రయాణాలు, శ్రీమం తం, సాధారణ కార్యక్రమాలకు, పిల్లలను ఉయ్యాలలో వేయుట.

15-1-2017,ఆదివారం తదియ,మఖ,మీనలఘ్నం,ఉద॥గం॥10.26ని॥లకు అన్నప్రాశన, విశేష ప్రయాణాలు, శ్రీమంతం, సాధారణ కార్యక్రమాలకు,పిల్లలను ఉయ్యాలలో వేయుట.మేషలఘ్నం,మధ్యాహ్నం గం॥12.53ని॥ లకుఅన్నప్రాశన, విశేష ప్రయాణాలు, శ్రీమంతం, సాధారణ కార్యక్రమాలకు,పిల్లలను ఉయ్యాలలో వేయుట.

18-1-2017,బుధవారం.షష్ఠి,హస్తా,మేషలఘ్నం,మధ్యాహ్నం,గం॥ 12.41ని॥లకు అన్నప్రాశన, విశేష ప్రయాణాలు, శ్రీమంతం, సాధారణ కార్యక్రమాలకు,పిల్లలను ఉయ్యాలలో వేయుట.

19-1-2017,గురువారం సప్తమి,చిత్తా,మీనలఘ్నం,ఉద॥గం॥ 10.10ని॥లకు,అన్నప్రాశన, విశేష ప్రయాణాలు, శ్రీమంతం, సాధారణ కార్యక్రమాలకు,పిల్లలను ఉయ్యాలలో వేయుట.

23-1-2017,సోమవారం,ఏకాదశి,అనూరాధ,కుంభలఘ్నం,ఉద॥గం॥9.14ని॥లకు అన్నప్రాశన, విశేష ప్రయాణాలు, శ్రీమంతం, సాధారణ కార్యక్రమాలకు,పిల్లలను ఉయ్యాలలో వేయుట.

25-1-2017,బుధవారం,త్రయోదశి,మూల,కుంభలఘ్నం,ఉద॥9.06ని॥లకు,అన్నప్రాశన, విశేష ప్రయాణాలు, శ్రీమంతం, సాధారణ కార్యక్రమాలకు,పిల్లలను ఉయ్యాలలో వేయుట.

మాఘమాసం-29-1-2017,ఆదివారం,విదియ,ధనిష్ఠ,రహితం కాలేదు,వృషభలఘ్నం,మధ్యాహ్నం,గం॥ 1.27ని॥లకు క్రయ,విక్రయా లకు,దస్త్రం,పిల్లలను ఉయ్యాలలో వేయుటకు,శతబిషం,తులాలఘ్నం,ఆర్ద్రా,గం॥12.51 ని॥లకు, వివాహం,గృహప్రవేశం.

30-1-2017,సోమవారం,తదియ,శతభిషం,వృశ్చిక లఘ్నం.గం॥1.49ని॥లకు- వివాహం,గృహప్రవేశం,మేషలఘ్నం- ఉద॥ 11.59ని॥ లకు, ఉపనయనం,గృహప్రవేశం,క్రయవిక్రయాలు,దస్త్రం,అన్నప్రాశన,అక్షర స్వీకారం,వివాహం, దేవతాప్రతిష్ఠ

## జనవరి నెల పండుగలు,సెలవులు

**1వతేది** ఆంగ్ల నూతన సంవత్సరం

**8వతేది** ముక్కోటి ఏకాదశి

5వతేది శ్రీరమణమహర్షిజయంతి

**12వతేది** స్వామి వివేకానంద జయంతి

**13వతేది** భోగి

**14వతేదీ** మకర సంక్రాంతి,

**ఉత్త రాయణ పుణ్యకాల ప్రారంభం**

**15వతేది** కనుమ,సంకటహర చతుర్థి

**16వతేది** త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు

**24వ తేది** శ్రవణ కార్తె

**26వతేది** మాసశివరాత్రి

రిపబ్లిక్ డే

# దివికేగిన గానగంధర్వుడు



మంగళంపల్లి బాలమురళీకృష్ణ 6 జులై 1930లో జన్మించారు. 22నవంబర్ 1916లో స్వర్గస్తులయ్యారు. ప్రఖ్యాత కర్ణాటక సంగీత గాయకుడు, వయోలిన్ విద్వాంసుడు, వాగ్గేయ కారుడు, సినీసంగీత దర్శకుడు, గాయకుడు ప్రపంచ వ్యాప్తంగా 25వేలకు పైగా కచేరీలు చేశారు. 8సం॥ల అతి చిన్న వయసులోనే కచేరీ చేయడం ద్వారా **"బాల మేధావి"** అనిపించుకున్నారు. 1939నుంచి ఆయన ప్రొఫెషనల్ కచ్చేరీలను చేస్తూనే ఉన్నారు. ఆయన వైలెన్,మృదంగం, కంజీరా లాంటి వాయిద్యాలన్నీ బాగా వాయించగలరు.

భక్త ప్రహ్లాద సినిమాలో నారదునిగా, సంధని సింధూరం అనే మళయాళం సినిమాలో నటించారు. పలు చిత్రాలకు ఆయన సంగీతాన్ని అందించారు. పద్మభూషన్, డాక్టరేట్‌ల వంటి బిరుదులను పొందారు. ప్రపంచస్థాయిలో బెనిలియర్ అత్యుత్తమ పురస్కారాన్ని కూడా అందుకున్నారు. చెన్నైయ్‌లోని తన స్వగృహంలో మధ్యాహ్న భోజనం తరువాత నిద్రించి,నిద్రలోనే అనాయాస మరణం పొందారు.

**బాల్యం మరియు నేపథ్యం:** బాలమురళీకృష్ణ తూర్పుగోదావరి జిల్లా రాజోలు తాలూకా శంకరగుప్తంలో మంగళంపల్లి పట్టాభిరామయ్య,సూర్యకాంతమ్మ దంపతులకు 1930 జులై 6న జన్మించారు. ఆయన కుటుంబీకులు వృత్తిరీత్యా ఇతర ప్రాంతాల్లో స్థిరపడ్డారు.

తండ్రి పట్టాభిరామయ్య స్వగ్రామం సఖినేటిపల్లి మండలం అంతర్వేది పాలెం. కొచ్చెర్లకోట రామరాజు ఆయన మొదటి గురువు. తరువాత తమిళనాడులో పక్షితీర్థంకు చెందిన సుబ్రహ్మణ్యం అయ్యర్ దగ్గర కొన్నాళ్ళు శిష్యరికం చేశారు. ఉన్నట్టుండి ఆయన కనపడకపోవడంతో మళ్ళీ పెద్దకల్లేపల్లికి వచ్చి సుసర్ల దక్షిణామూర్తిశాస్త్రి దగ్గర చేరాడు. ఆయన తదనంతరం ఆయన శిష్యుడైన పారుపల్లి రామకృష్ణయ్యపంతులు దగ్గర ఉన్నతస్థాయి సంగీతం నేర్చుకుని విజయవాడలో స్థిరపడ్డాడు. ఆయన ప్రముఖ సంగీతకారుడు మరియు వేణువు,వయోలిన్,వీణ విద్వాంసుడు. వయోలిన్ టీచర్‌గా శంకరగుప్తంలో సంగీత తరగతులు నిర్వహించేవాడు. పుట్టిన 15వ రోజునే తల్లి సూర్యకాంతం మరణించడంతో అమ్మమ్మగారి ఊరైన గుడిమెల్లంకలో తండ్రి ఆలనాపాలనలో పెరిగాడు. చిన్నతనంలోనే అతనిలో సంగీత ప్రతిభను గుర్తించి అతని తండ్రి పారుపల్లి రామకృష్ణయ్య పంతులు దగ్గరికి శిష్యరికానికి పంపారు. పట్టాభిరామయ్య కూడా ఆయన దగ్గరే సంగీతం నేర్చుకోవడం విశేషం.

1938 జులైలో 8ఏళ్ళ ప్రాయంలో విజయవాడలో తన గురువు పారుపల్లి రామకృష్ణయ్య,ఆయన గురువు సుసర్ల దక్షిణామూర్తి పేరున ఏర్పాటుచేసిన సద్గురు ఆరాధనోత్సవాలు సందర్భంగా మొట్టమొదటి సారిగా కచేరి చేశాడు. ఇదే కార్యక్రమంలో ఆయన గానానికి ముగ్దుడైన ప్రముఖ హరికథా విద్వాంసుడు ముసునూరి సత్యనారాయణ అతని పేరు మురళీకృష్ణకు ముందు **"బాల"**ను చేర్చి బాలమురళీకృష్ణగా చేర్చారు.

**వృత్తి-జీవితం:** బాలమురళీకృష్ణ తన వృత్తిజీవితాన్ని చాలా చిన్న వయసులోనే ప్రారంభించాడు. మరణించే వరకు ప్రపంచవ్యాప్తంగా 25 వేల కచేరీలు చేశారు. సంగీతంలోని అన్ని విభాగాలలోను విస్తారమైన పాండిత్యం, మంత్రముగ్ధులను చేసే గాత్రం,కంపోజింగ్‌లో ప్రత్యేకశైలి అతనిని సంగీత సామ్రాజ్యంలో అత్యున్నత శిఖరాలకు చేర్చింది. హిందూస్థాని సంగీతంలోని ప్రముఖ సంగీతకారులతో కలిసి పనిచేశారు. జుగల్‌బంధీతరహా కచేరీల రూపకల్పనకి ఆధ్యుడు. ఇతరహా కచేరి మొట్టమొదట పండిట్ భీంసేన్‌జోషితో కలిసి ముంబాయిలో నిర్వహించారు. పండిట్ హరిప్రసాద్‌చౌరాసియా,కిషోర్‌అమోన్కర్ మొదలగువారితో కూడా జుగల్‌బందీకచేరీలు చేశారు. ఈ కచేరీలు అతనికి దేశం మొత్తంలో ప్రజాదరణ తీసుకరావడమేగాక,సంగీతం ద్వారా దేశసమైక్యతను పెంపొందించడానికి దోహదపడ్డాయి. బాలమురళీకృష్ణ,వయోలిన్,వయోల,వీణ, మృదంగం మొదలగు సంగీత వాయిద్యాలు వాయించడంలో ప్రావీణ్యం సంపాదించాడు. ఎన్నోజాతీయ,అంతర్జాతీయ పురస్కారాలు అందుకున్నాడు. వీరు తిరుమలతిరుపతి దేవస్థానం,శృంగేరి పీఠాలకు ఆస్థాన విద్వాంసుడుగా ఉన్నారు.

**కచేరీలు:** తన చిన్నప్పుడు గురువు పారుపల్లి రామకృష్ణయ్య వెంట తమిళనాడంతా తిరిగాడు. అప్పట్లో ప్రతిఊర్లోను **రశికమణి** అని పేరు మోసిన ఒక ధనవంతుడైన సంగీత ప్రియుడు ఉండేవాడు. అతని మెప్పుపొందివాళ్ళింట్లో కచేరీచేస్తేనే యువ కళాకారులకు గౌరవం దక్కేది. చిన్న వయసులో గురువువెంట వెళ్ళిన బాలమురళి వారందరి ముందర గాత్రం వినిపించి బహుమతులు,ప్రశంసలు పొందడంతో అతనికి అనేక స్థానిక అవకాశాలు లభిస్తూ ఉండేవి. క్రమంగా ఈ పాతకాలపు పద్ధతులన్నీ వెనుకపడడంతో సంగీత సభల ప్రాబల్యం పెరిగింది.

మిగతాప్రక్కపేజీలో . . .

చావుకు,పుట్టుకకు చికిత్స లేదు కనుక వాటి మధ్యకాలాన్ని ఆనందించండి.

*7వ పేజీ తరువాయి . . .*



బాలమురళీకృష్ణ అమెరికా, బ్రిటన్, ఇటలీ, ఫ్రాన్స్, రష్యా, శ్రీలంక, మలేషియా,సింగపూర్ మరియు అనేక ఇతర దేశాలలో కచేరీలు చేశారు.

తెలుగులోనే కాక, సంస్కృతం, కన్నడం,తమిళం, హిందీ, బెంగాలీ, పంజాబీ భాషలలో కూడా పాటలు పాడారు. 2016 ఫిబ్రవరి 18న అనకాపల్లిలో చివరిసారిగా కచేరీలు చేశారు.

**సినిమాలు:** 1957 జనవరి 12వ విడుదలైన వరలక్ష్మీపిక్చర్స్ వారి సతీసావిత్రి సినిమాద్వారా ఆయన గాయకుడిగా,సంగీత దర్శకుడిగా చిత్రరంగానికి పరిచయం అయ్యారు. తర్వాత ఆయన గాత్ర ధర్మానికి అనువైన చిత్రాల్లో సంగీత దర్శకులు ఆయనచేత పాడిస్తూ వచ్చారు. 1967లో రోజారమణి ప్రహ్లాదుడిగా,యస్.వి.రంగారావు హిరణ్యకసిపునిగా నటించిన భక్తప్రహ్లాద చిత్రంలో ఆయన నారదుడిగా నటించారు. అదే సినిమాలో **"ఆది అనాదియే నీవే దేవా,నారద సన్నుత నారాయణ, వరమొసగే వరమాలి"** పాటలు కూడా పాడారు. అలాగే నర్తనశాల చిత్రంలో ఆయన పాడిన **"సలలిత రాగ సుధారస సారం,శ్రీరామాంజనేయ యుద్ధంలో "మేలుకో శ్రీరామా, ముత్యాల ముగ్గు సినిమాలో "శ్రీరామ జయరామ, గుప్పెడు మనసు చిత్రంలో "మౌనమే నీబాస ఓమూగ మనసా, మేఘసందేశం చిత్రంలో "పాడనా వాణి కళ్యాణిగా మొదలైన పాటలు బహుళ ప్రజాదరణ పొందాయి.** కన్నడ సినిమా మధ్వాచార్యకు ఆయన అందించిన సంగీతానికి గాను 1986 లో ఉత్తమ సంగీత దర్శకుడుగా,హంసగీతిలో ఆలపించిన గీతానికి 1975లో ఉత్తమ సినీగాయకునిగా జాతీయ సినిమా పురస్కారాలు పొందారు.

**బిరుదులు మరియు పురస్కారాలు:** బాలమురళీకృష్ణకు ఎన్నో బిరుదులు మరియు పురస్కారాలు లభించాయి. వాటిలో కొన్ని-

సంగీత కళానిధి,గానకౌస్తుభ,గాన కళాభూషణ, గాన గంధర్వ, గాయక శిఖామణి,జ్ఞాన శిఖామణి,జ్ఞాన చక్రవర్తి,గాన పద్మం, నాదజ్యోతి,సంగీత కళాసరస్వతి,నాద మహర్షి,గంధర్వ గాన సామ్రాట్,జ్ఞాన సాగర మొదలైనవి.

దేశ సమైక్యతకు కృషిచేసినందులకు గాను మహారాష్ట్ర గవర్నర్ బాలమురళీకృష్ణను సన్మానించారు. కర్ణాటక సంగీత కారులలో పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ మూడు జాతీయ పురస్కారాలు పొందిన ఏకైక వ్యక్తి బాలమురళీకృష్ణ. పద్మశ్రీ, పద్మభూషణ్,పద్మవిభూషణ్‌లాంటి జాతీయపురస్కారాలతోపాటు ఎన్నో విశ్వవిద్యాలయాలనుంచి గౌరవ డాక్టరేట్లు అందుకున్నారు. సినీ సంగీత దర్శకుని గాను, సినీ గాయకుని గాను జాతీయ అవార్డులు అందుకున్నారు.

**రాగాలు:** మహతి,సుముఖం,సర్వశ్రీ, ప్రతిమధ్యమావతి, గణపతి,సిద్ధి, అనే కొన్ని కొత్త రాగాలను కూడా ఆవిష్కరించారు. ఈ కొత్త రాగాలు కనిపెట్టడం వల్ల ఆయన కొన్ని విమర్శలకు కూడా గురి అయ్యాడు.

**జీవితంపై పుస్తకాలు:** బాలమురళీకృష్ణ సాధికారిక సంక్షిప్త జీవిత చరిత్ర అనదగ్గ పుస్తకం బందా వెంకయ్య వ్రాసిన **'మురళీమాధురి"**ఈ పుస్తకంలో బాలమురళి చిన్ననాటి సంగతులు,ఆయన అభిమానులకు ఆశక్తి కలిగించే ఎన్నో విషయాలు ఉన్నాయి. దీనికి నూకల చిన సత్యనారాయణ ఉపోద్ఘాతం వ్రాసాదు.

## నిర్రుతి (కాశీకండము)

**ఆధారిత గ్రంథము: పూర్వంగాధాలహరి**

శ్రీవేమూరి శ్రీనావాసరావు,తణుకు.

**ని**ర్రుతి అష్టదిక్పాలురలలో ఒకరు.ఇతడు నైరుతి దిశయందున్న నిర్రుతి.లోకమునకు అధిపతి.ఇతని భార్య దీర్ఘాదేవి.ఇతడు పూర్వ జన్మమున పింగాక్షుడను బోయవాడు.

ఈ పింగాక్షుడను బోయెకులమున పుట్టినను ఎన్నడునూ జీవహింస చేసినవాడు కాదు.ధర్మపరుడై దైవచింతన కలిగియుండెడివాడు.

అతని పినతండ్రి దారకుడను వాడు.మార్గస్థులను కొల్లగొట్టి, వారి ధనాధికములను దోచుకొని ఉండెడివాడు. ఇతడొకనాడు కొందరు బాటసారులై దాడిచేసి కొట్టుచుండగా వారు నిస్సహాయులై ఏడ్వసాగారు. ఆ యేడ్పులను ఆ దారివెంబడి వెళ్ళుచుండిన పింగాక్షుడు విని వానిని రక్షించుటకై అక్కడకు పరుగెడివచ్చెను.వచ్చుచుండగా వారిని పీడించుచున్న పినతండ్రి కనబడ్డాడు.ఆ దౌర్జన్యం నచ్చని పింగాక్షుడు పినతండ్రినైనను ఎదురించదలచి,అతనితోను,అతని అనుచరులతోను పోరు సాగించెను. దుర్మార్గులైనవారు పింగాక్షుని బాణములతో కొట్టి చంపివేసిరి.

పరోపకారం చేయు యత్నంలో పింగాక్షుడు తన ప్రాణములు కోల్పోయెను కావున ఇతనికి పుణ్యలోకము లభించి నైరుతీ దిశకు అధిపతి అయ్యెను. సేకరణ: యం.చంద్రశేఖరశర్మ,బెంగుళూరు.

చదవండి! సాయిసన్నిధి బాబా ఆత్మీయుల మాసపత్రిక
వార్షిచందా రూ. 200/-, విడిప్రతి రూ. 15/-

సగం నిజం చెప్పడమంటే పెద్ద అబద్ధం చెప్పిట్లు.

## దీర్ఘాయుష్మాన్‌భవ! అంటే ...?

**చా**లా సంవత్సరాల క్రితం మహాస్వామి వారి దర్శనానికి నలుగురైదుగురు పండితులు వచ్చారు.స్వామివారికి సాష్టాంగం చేసి,వారి ముందు కూర్చున్నారు.మహాస్వామివారు భక్తులతో మాట్లాడుతూ ఆ కూర్చున్న పండితులను ఉద్దేశించి ఇలా అడిగారు.

భక్తులు నాకు నమస్కరిస్తే నేను వారిని **"నారాయణ, నారాయణ"** అని ఆశీర్వదిస్తాను. మరిమీరు గృహస్థులు ఏమని ఆశీర్వదిస్తారు?

మేము దీర్ఘాయుష్మానుభవ సౌమ్య అని ఆశీర్వదిస్తాము. అదే సాంప్రదాయం అని అన్నారు.

**అంటే ఏమిటి?**అని మహాస్వామివారు ప్రశ్నించారు. చాలాకాలం సౌఖ్యంగా ఉండు అని దీని అర్థం.

మహాస్వామివారు అక్కడ ఉన్న అందరు పండితులను అదే ప్రశ్న వేశారు.అందరూ అదే సమాధానం చెప్పారు. మహాస్వామి వారు కొద్దిసేపు మౌనంగా ఉండి **"మీరందరూ చెప్పిన అర్థం తప్పు"**అన్నారు.

పండితులు ప్రశ్నార్ధకంగా చూసారు.వాళ్ళందరూ పెద్దవిద్వాంసులు.సంస్కృత,వ్యాకరణాలలో శిరోమణులు.మంచి విద్వత్ కలిగినవారు.

సంస్కృత వాక్యం **"దీర్ఘాయుష్మాన్ భవ"** అనునది చాలా సామాన్యము. సంస్కృత పరిజ్ఞానం ఏమీ లేకపోయినను అర్థమగును. కానీ మహాస్వామివారు ఆ అర్థం తప్పు అంటున్నారు అని పండితులు ఒకరిమొహాలు ఒకరు చూసుకొనుచున్నారు. వారి పరిస్థతి చూసి,మహాస్వామివారు **"నేను చెప్పనా దాని అర్థం"** అని అన్నారు. పండితులంతా చెవులురిక్కించారు. **పంచాంగములోని (తిథి,వార,నక్షత్ర,యోగ,కరణ) పంచాంగములలో ఉన్న 27 యోగములలో ఒకటి ఆయుష్మాన్ యోగము, పదకొండు కరణములలో ఒకటి భవ కరణము,వారములలో సౌమ్యవాసరం,అంటే బుధవారం అని అర్థం.ఎప్పుడైతే ఇవి మూడు అంటే ఆయుష్మాన్ యోగము,భవకరణము, సౌమ్యవాసరము-బుధవారము కలిసి వస్తాయో అది శ్లాఘ్యము అంటే చాలా శుభప్రదము మరియు యోగకారకము.కావున ఈ మూడు కలిసిన రోజున ఏమేమి మంచి ఫలములు సంభవము అగునో అవి నీకు ప్రాప్తించుగాక! అని అర్థం.**

ఈ మాటలు విన్న వెంటనే ఆ పండితులు ఆశ్చర్యపోయి అందరూ మహాస్వామి వారికి సాష్టాంగం చేసి నమస్కరించారు.

## మేము సైతం! కదంతొక్కడి!!



**ఈ** ఫోటోలోని వ్యక్తి పేరు యర్రగుంట్ల జగన్‌మోహన్.శ్రీకాకుళం జిల్లా మంథనకు చెందిన ఓ సామాన్య బ్రాహ్మణుడు.రిజర్వేషన్లు తమ జాతికి లేకపోవడం వల్ల తాను అనుభవించిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని, బ్రాహ్మణులను బి.సి (వెనుకబడిన తరగతుల జాబితాలో) చేర్చాలని కోరుతూ పోరాటం చేస్తున్నారు.మంజునాథ్ కమీషన్ ముందు శ్రీకాకుళం,విజయనగరం జిల్లాల్లో హాజరై బ్రాహ్మణులకు ఎందుకు వెనుకబడిన కులాల జాబితాలో చేర్చాలి, వారు పడుతున్న కష్టనష్టాలను సమగ్రంగా కమీషన్ ముందు వివరించారు. వారు కూడా వీరి వాదన సమర్ధనీయమేనని భావించినట్లు తెలిసింది.

అయితే ఇది 13జిల్లాలోని కేవలం 2రోజిల్లాల్లో మంజునాథ్ కమీషన్ ముందు హాజరుకాగలిగారు. మిగతా 11జిల్లాల్లో మన బ్రాహ్మణ సోదరులు మంజునాథ్ కమీషన్ తమ జిల్లాలకు వచ్చినపుడు తమ వాదనను వినిపించాల్సి ఉంది.ఇందుకోసం తాను సహకరిస్తానని జగన్‌మోహన్ తెలిపారు.

ఎలాగైనా మనం రిజర్వేషన్లు సాధించుకుంటే మన జాతి అందరూ లబ్ది పొందే అవకాశం వుందని,ప్రత్యేకంగా వెనుకబడిన కులంగా ప్రకటించకలేకపోయిన ప్రస్తుతం ఉన్న వెనుకబడిన జాబితాలో బ్రాహ్మణులను **"యఫ్"**కేటగిరి క్రింద నమోదుచేసినా విద్యా,ఉద్యోగ,ఉపాధి రంగాల్లోనైనా లబ్ది పొందడానికి అవకాశం ఉంటుందని ఆయన తెలుపుతున్నారు.

ఆరిజర్వేషన్ విధానంపై సరిఅయిన గైడెన్సు కోసం మీరు జగన్‌మోహన్‌ను సంప్రదించవచ్చు. వారిసెల్ నెం: 8341081392. మీ జిల్లాకు మంజునాథ్ కమీషన్ వస్తున్న సమాచారం ముందుగా తెలుసుకొని,ఆరోజు తగు సమాచారంతో మన వాదన వినిపించవలసిందిగా కోరుతున్నాం. **-యజ్ఞోపవీతం.**

### ధర్మసందేహాల ప్రశ్నలు పంపుటకు కూపన్

పేరు:..................................................................

ఊరు:..................................................................

మీప్రశ్న:...............................................................

..........................................................................

..........................................................................

పంపినవారి సంతకము.



# నోట్ల రద్దుతో అస్తవ్యస్తమైన ఆర్థిక స్థితి





నవంబరు 8వతేదీన భారత కేంద్రప్రభుత్వం రూ.1000/-,రూ.500/-లనోట్లను రద్దుచేస్తున్నట్లు ప్రకటించింది.ఆ కరెన్సీని పొరుగు దేశమైన పాకిస్థాన్ నకిలీ నోట్లను తయారుచేస్తూ,భారతదేశంలో ఉగ్రవాదాన్ని పెంచేందుకు ఆ కరెన్సీని వినియోగిస్తుందని, అంతేకాక నల్లడబ్బు గలవారిని అరికట్టేందుకు ఈ చర్యను తీసుకోవలసి వచ్చిందని ప్రధాని నరేంద్రమోదీ ప్రకటించారు. దీనికి భారదేశంలో 100కి 98శాతం మంది మేధావులు, సామాన్యప్రజలు సైతం సంపూర్ణ మద్దతునిచ్చారు. అయితే రాను రాను సామాన్యుడిపై ఈనోట్ల రద్దు ప్రభావం చాలా ఇబ్బందులకు గురిచేస్తుండడంతో మోదీకి మద్దతినిచ్చిన జనాలు ఇపుడు తీవ్రంగా శాపనార్థాలు పెడుతున్నారు.విదేశాలలో నల్లడబ్బు దాచినవారి డబ్బును తెప్పించి భారతదేశంలో ప్రతిపౌరుని ఖాతాకు రూ.5లక్షలు జమ చేస్తానన్న మోడీ ఆఖరుకు తాము సంపాదించి, బ్యాంకుల్లో దాచుకున్న డబ్బును డ్రా చేసుకోవడానిపై ఆంక్షలు పెట్టి సుమారు 80మంది మరణానికి కారకుడయ్యారు.క్యూల్లో నిలబడలేక సొమ్మసిల్లి మరణించిన వృద్ధులు కొందరైతే,తమ డబ్బు విత్‌డ్రా చేసుకోవడానికి వీలులేక ఇబ్బందులకు గురై మిగతావారు మరణించారు.

వెయ్యిరూపాయలు నల్లకుబేరులకు చేరుకున్నదని అందుకే పెద్దనోట్లను రద్దుచేశానని చెప్పిన మోదీ రూ.2వేల నోట్లను విడుదలచెయ్యడమేమిటని సామాన్యుడు సైతం ప్రశ్నిస్తున్నారు. మొదటగా విడుదలచేసిన రూ.2వేలనోటుకు చిల్లర దొరకక ప్రజల ఇబ్బంది అంతా ఇంతా కాదు.రూ.500నోట్లు అందుబాటులోకి రావడానికి తీవ్రజాప్యం మరింత ఇబ్బంది కలిగించింది. 86శాతం వినియోగంలో నున్న పెద్దనోట్ల రద్దు ప్రణాళికా బద్ధంగా జరగలేదు. 14శాతమే ప్రజలు వినియోగం చేస్తున్న నోట్లకు తీవ్రలోటు ఏర్పడింది.చిల్లరనోట్లు అందుబాటులోకి తేలేకపోవడం ప్రభుత్వ అసమర్ధతను వెల్లడించింది. డబ్బు ముద్రణ తగినంతలేకపోవడంతో ఆఖరుకు ప్రభుత్వ ఉద్యోగులు తమ జీతాలు ఖాతాలో అయితే జమయ్యాయి కాని ఆ డబ్బు డ్రాచేసుకోలేని దుస్థితి ఏర్పడింది.కార్మికులు, కర్షకులు రోజు కూలీతో జీవనాన్ని సాగించే కోట్లాదిమంది ప్రజలు పస్తులతో కాలం గడపాల్సివచ్చింది.

ప్రపంచవ్యాప్తంగా కొన్నిదేశాల్లో కరెన్సీని రద్దుచేసి నపుడు ఆ దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమ యినట్లు చరిత్రే వెల్లడి చేసింది.ఇది నరేంద్రమోడీ ఎందుకు గమనించలేకపోయారో తెలియదు.వివిధ దేశాల్లో నోట్ల రద్దుజరిగినపుడు ఆయా దేశాల ఆర్థిక స్థితిగతులను ఈ క్రింద వివరిస్తున్నాం.చూడండి.-

***నైజీరియా:***1984లో నైజీరియాలో మహమ్మద్ బుహారి ప్రభుత్వ హయాంలో పాతనోట్లను రద్దుచేసి కొత్త కరెన్సీని ప్రవేశపెట్టారు.అయితే ఈ నిర్ణయంవల్ల ఆ దేశ ఆర్థికవ్యవస్థ చిన్నాభిన్నమయ్యింది.ఆర్థిక మాధ్యంలో అల్లాడింది.

***ఘణ:***1982లో ఘణా దేశంలో 50సెడిస్ నోటును రద్దు చేశారు. అయితే విచిత్రంగా ఈ నిర్ణయం తర్వాత ఆదేశ ప్రజలు బ్లాక్‌మార్కెట్‌ను ప్రోత్సహించి ఆస్తులను కూడగట్టుకున్నారు . దీంతో ఆర్థిక వ్యవస్థ కుప్పకూలింది.

***పాకిస్థాన్:*** పాకిస్థాన్ కూడా నోట్ల రద్దుకు మినహాయింపుకాదు. డిసెంబర్ 2016 నుంచి పాకిస్థాన్‌లో కొత్తరకం కరెన్సీని చెలామణి తేవాలని అక్కడి ప్రభుత్వ భావిస్తుంది.

***జింబాబ్వే:*** ఈ దేశంలో మొదట్లో ట్రిలియన్ డాలర్ నోటు వినియోగంలో ఉండేది. అప్పట్లో జింబాబ్వే ద్రవ్యోల్బణం సమస్యతో కుదేలయ్యింది.రాబర్టుబుగాబే ఆ దేశ అధ్యక్షుడు కాగానే ఆ నోట్లను రద్దు చేశారు.వాటిస్థానంలో 0.5డాలర్ల తక్కువ విలువ కలిగిన నోట్లను ప్రవేశపెట్టారు.

***ఉత్తరకొరియా:*** 2010లో ఉత్తరకొరియా అధ్యక్షులు కిన్‌జాంగ్-2చపాతనోట్లను రద్దుచేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ యొక్క చర్యలవల్ల దేశప్రజలంతా తినడానికి తిండి దొరక్క అల్లాడారు.పాతనోట్లపై ఉన్న రెండు సున్నాలను

*మిగతా ప్రక్కపేజీలో . . .*

10 వ పేజీ తరువాయి. . .



తగ్గిస్తూ వాటి స్థానంలో కొత్తనోట్లను ప్రవేశపెట్టారు.

***రష్యా:*** బోర్బచేవ్ అనే ఆ దేశ అధ్యక్షులు పెద్దనోట్లను రద్దు చేశాడు. నల్లధన నియంత్రణ కోసం తీసుకున్న ఈ నిర్ణయం దేశప్రజలపై తీవ్ర ప్రభావాన్ని చూపింది.

***ఆస్ట్రేలియా:*** ప్రపంచ కరెన్సీలో ఓ నూతన మార్పుకు శ్రీకారం చుట్టిన దేశం ఆస్ట్రేలియా ప్లాస్టిక్ కరెన్సీని అమలులోకి తెచ్చిన మొదటిదేశం ఆస్ట్రేలియా. ఫేక్ కరెన్సీని అరికట్టేందుకు తీసుకున్న ఈ నిర్ణయం అప్పట్లో తీవ్ర సంచలనమయ్యింది. అయితే ఈ నోట్లు ప్రవేశపెట్టడంవల్ల ఆర్ధిక వ్యవస్థపై ఎలాంటి దుష్ప్రభావం పడకపోవడం గమనార్హం.

***మయన్మార్:*** 1987లో బ్లాక్‌మనీని నియంత్రించడానికి అక్కడి మిలటరీనోటు విలువను దాదాపు 80శాతం తగ్గించింది. దీనివల్ల ఆ దేశం ఆర్ధిక స్థితి పతనావస్థకు చేరింది. డబ్బుకోసం ఒకరినొకరు కొట్టుకొని చాలామంది ప్రజల చావుకు కారణమయ్యింది.

ఇన్ని దేశాల్లో ఈ విధంగా జరిగితే నరేంద్రమోడీ తగు అధ్యయనం చేయకుండా పెద్దనోట్ల రద్దు చేయడం ఆయన్ను గెలిపించడమే ప్రజలు చేసిన శాపంలా భావిస్తున్నారు. బ్లాక్‌మనీ ఉన్నవారు ఎంత ఇబ్బందిపడుతున్నారో తెలియదు కానీ,కోట్లాదిమంది ప్రజలు గతనెలరోజులుగా పడుతున్న బాధలు వర్ణనాతీతం.


మోదీ ఇక బంగారంపైకూడా ఆంక్షలు పెడుతున్నారు. తినడానికి తిండిలేనివారు సైతం తమ భార్యల తాళిబొట్టు బంగారమైనా పవిత్రతో ఉంచుకుంటూ ఉన్న అనేకమంది పేదలు ఉన్న దేశం మనది. భారతదేశంలో సాంప్రదాయంలో బంగారం ఒక సాంప్రదాయ వస్తువు. అంతేకాదు ఆపద్ధర్మంగా ప్రజలకు వినియోగపడేది బంగారమే. తాతతండ్రులు ఆడపిల్లల నామకరణం నుండి, పెళ్ళివరకు ఆ తర్వాత కూడా బంగారు ఆభరణాలను కానుకగా ఇవ్వడం సాంప్రదాయం. అలాంటిది బంగారంపై ఆంక్షలు చేయడం స్త్రీలలో ఆక్రోశాన్ని కలుగజేస్తుంది. నల్లకుబేరులను ఉగ్రవాద కార్యకలాపాలను అరికడ్తానన్న ముసుగులో భారదేశ ప్రజలనే తీవ్ర ఇబ్బందులు కలుగజేస్తున్న మోదీ ప్రభుత్వం తగినమూల్యం పొందక తప్పదు. నిత్యావసర వస్తువులకు కళ్ళెం వేయలేకపోయారు. విదేశాలలో ఉన్న బ్లాక్‌మనీని తిరిగి తెప్పించలేకపోయారు. ధరలు ఆకాశానికి పెరిగినప్పుడల్లా జీతాలు పెంచడంవల్ల రూపాయి విలువ భారదేశంలోనే తగ్గిపోయింది. దీనివల్ల లేబరు చార్జీలు పెరిగిపోయాయి. ఇవి ఏవీ కంట్రోలు ప్రధాని చేతిలో లేకుండా పోయాయి. బ్యాంకుల్లో పొదుపు చేయమని జీరో అకౌంట్ పెట్టమని దానిద్వారా దాచుకున్నవారికి సంక్షేమపథకాలును తగ్గించేందుకు కుట్ర జరిగింది. బ్యాంకులంటే నమ్మకం పోయేలా మోదీ వ్యవహరిస్తున్నారు. దాచుకున్నడబ్బు ఆవ్యక్తే తన అవసరానికి డ్రా చేసుకోలేని స్థితికి తెచ్చారు. ఆర్ధిక శాస్త్రవేత్తలు మోదీ చర్యను ఇపుడు తీవ్రంగా దుయ్యపడుతున్నారు. అనాలోచిత నిర్ణయం మోదీ తీసుకున్నారని,దీనివల్ల దేశ ఆర్ధికవ్యవస్థ అతలాకుతలం అవుతుందని వాపోతున్నారు.

ఇక కరెన్సీ వద్దు ప్లాస్టిక్ కార్డు వినియోగించమని మోదీతోపాటు కొందరుముఖ్యమంత్రులు వంతపాడుతున్నారు. అక్షరాస్యతలో 26శాతం వెనుకబడిన భారత దేశంలో ప్రజలు డెబిట్,క్రెడిట్‌కార్డులను వినియోగించుకోవమని సెలవిస్తున్నారు. అభివృద్ధిచెందిన అమెరికాదేశంలోనే ఇప్పటికి కేవలం 45శాతంమంది ప్రజలు మాత్రమే ఈ కార్డులను వినియోగిస్తుండగా, 55శాతంమంది నగదు కార్యకలాపాలు సాగిస్తున్నారు. సమస్యను ప్రక్కదోవపట్టడానికి రాజకీయనాయకులు చేస్తున్న కుట్ర ఇది. గ్రామీణప్రాంతాల్లో కనీసం బ్యాంకులు కూడా లేని ప్రాంతాలు అనేకం ఉన్నాయి. బ్యాంకులు అందుబాటులో లేక తమవద్దే డబ్బు దాచుకుంటున్న ప్రజలు ఇంకా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నారు. డబ్బు బ్యాంకులో వేసుకోవడం,తీసుకోవడమనేది తెలియని వారు అనేకులు ఉంటే కరెన్సీని వాడకుండా చేస్తామని ఉత్తర ప్రగల్భాలు పలుకుతున్న దౌర్భాగ్యపు ముఖ్యమంత్రులలో మన తెలుగువారు కూడా ఉండడం మన శోచనీయం.

ప్రస్తుతం ఉన్న ఆర్ధిక స్థితిగతులు ఇప్పట్లో మారతాయన్న నమ్మకం ప్రజలకు రోజు రోజుకు సన్నగిల్లిపోయింది. తగినన్ని రూ.500కొత్త నోట్లను సరఫరా అప్పటికి అవుతందో కరెక్టుగా రిజర్వుబ్యాంకువారే చెప్పలేకపోతున్నారు. రద్దుచేసిన వెయ్యి రూపాలయల స్థానంలో మరో కొత్త వెయ్యిరూపాయలనోటు ఆవిష్కరణ జరుగగలదని చెబుతున్నారు. ఇప్పటికే రూ.2వేల నోటు చలామణిలోకి వచ్చేసింది. పెద్దనోట్లు నల్లకుబేరుల వద్దకు వెళతాయని మళ్ళీ పెద్దనోట్ల ఆవిష్కరణ ఎంతవరకు సబబో తెలియడంలేదు. సామాన్యుడే ఇబ్బంది పడుతున్నారు. డిసెంబరు 1వతేదీన బెంగళూరులో ఇద్దరు ఇంజనీర్లవద్ద కోట్లాది రూపాయల రూ.2వేల కొత్త కరెన్సీ బయటపడింది. ఇది భారతప్రభుత్వం వైఫల్యం కాదా? ఇలా ఒకరిద్దరే దొరికారు. ఇంకా ఎంతమంది దరికి రూ.2వేల నోట్లుచేరాయో? సామాన్యుడికి మాత్రం ఆనోటూ మారక, ఇతర నోట్లు అందుబాటులోలేక తీవ్ర ఇబ్బంది పడుతున్నాడు. అతిపెద్ద ప్రజాస్వామ్యదేశం అని గర్వపడుతూ తలెత్తుకొని చెబుతాం. ఇదేనా ప్రజల అవస్థలు పట్టించుకోకుండా వ్యవహరించడం ఇది ప్రజాస్వామ్యమా? మీరే ఆలోచించండి!

***–ఓరుగంటి మల్లిక్,సంపాదకులు***

# శంకరశర్మ సపరేట్ దుకాణానికి సమాయాత్తం!



ఆల్ ఇండియా బ్రాహ్మిణ్‌ఫెడరేషన్ అధ్యక్షులుగా పనిచేసిన కోట శంకరశర్మ,ప్రస్తుతం ఆల్ ఇండియా బ్రాహ్మిణ్ ఫెడరేషన్ ముఖ్య సలహాదారుగా ఉన్నారు. ఖమ్మంలో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణసేవాసంఘ సమాఖ్యకు ఎన్నికలు జరిగినపుడు ఏ.ఐ.బి.యఫ్ అబ్జర్వర్‌గా ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షులు జ్వాలపురి శ్రీకాంత్‌శర్మను శంకరశర్మ నియమించిగా అప్పటి పెద్దిబొట్ల లక్ష్మీనారాయణ టీం ఆయనను ఆ ఎన్నికల అబ్జర్వర్‌గా లోపలికి అనుమతి ఇవ్వలేదు.ఆ ఎన్నికల్లో నెల్లూరుకు చెందిన వెల్లంచేటి చంద్రమౌళి సమాఖ్య అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈ కార్యవర్గం కాలపరిమితి పూర్తయినా,ఎన్నికలు నిర్వహించకపోవడంతో,ఏ.ఐ.బి.యఫ్ రెండేళ్ళక్రితం శంకరశర్మ ఆధ్వర్యంలో రాష్ట్రసమాఖ్యకు ఎన్నికలు జరిపి,అధ్యక్షునిగా జ్వాలాపురి శ్రీకాంత్‌శర్మను,కోనూరు సతీష్‌శర్మను ప్రధానకార్యదర్శిగా ఎన్నికైనట్లు ప్రకటించారు.ఆ కార్యవర్గంతో చురుకుగా శంకరశర్మ పలు కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వారు కూడా రాష్ట్రంలో పలు సభలకు హాజరై,సమాఖ్య ఉనికిని ప్రభావితం చేశారు. అయితే విజయవాడలో ఇటీవల బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ సమక్షంలో జరిగిన ఘర్షణ,దాడులలో కొందరు సమాఖ్యకు చెందిన వారు అరెస్టు కావడం,వారిని బయటికి తీసుకరావడంలో రాష్ట్ర సమాఖ్య నాయకత్వం విఫలమయ్యిందని భావించి,దీనిపై ఏ.ఐ.బి.యఫ్ నాయకత్వానికి నివేదిక ఇవ్వడం జరిగిందని,ఏ.ఐ.బి.యఫ్ పరిశీలనలో గోదావరి,కృష్ణా పుష్కరాలలో బ్రాహ్మణులకు తగిన ఏర్పాట్లు చూడలేకపోయింది,సేవాకార్యక్రమాలు తగినన్ని చేయలేకపోయిందని వారు భావిస్తూ ఏ.ఐ.బి.యఫ్ ప్రస్తుత రాష్ట్ర సమాఖ్యను రద్దు చేసినట్లు లేఖలు ఏ.ఐ.బి. యఫ్.సెక్రటరీ జనరల్ ప్రతాప్ సంతకంతో ఉన్న లేఖ జిరాక్స్‌తో రాష్ట్రసమాఖ్య కార్యవర్గాన్ని రద్దుచేసి,తిరిగి సమాఖ్యకు ఎన్నికలు నిర్వహిస్తామని శంకరశర్మ వివరణతోకూడిన లేఖలు (జిరాక్స్) రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల బ్రాహ్మణ నేతలకు పంపినట్లు తెలుస్తుంది.కాగా,ఏ.ఐ.బి.యఫ్ తమను రద్దుచేసే అధికారం లేదని ప్రస్తుత కార్యవర్గం వాదిస్తున్నారు.తమ కార్యకలాపాలు తమ పదవీకాలం వరకు తాము కొనసాగిస్తామని వారు బహిరంగానే వెల్లడిస్తున్నారు.శంకరశర్మ రాష్ట్రంలోని పలు ప్రాంతాలను పర్యటిస్తూ,రాష్ట్ర సమాఖ్యను ఎందుకు రద్దు చేయవలసి వచ్చిందో వివరిస్తూ,ఒక ప్యానల్‌ను తయారుచేయడానికి ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నట్లు తెలుస్తుంది.

## నెల్లూరులో ఘనంగా జరిగిన మూడుజిల్లాల బ్రాహ్మణ ఆత్మీయ సమావేశము








ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో నెల్లూరుజిల్లా బ్రాహ్మణ సేవా సంఘాల సమితి నిర్వహణలో నవంబరు 13వతేదీన నెల్లూరులో రంగనాయకులపేటలోని శ్రీతల్పగిరి రంగనాథస్వామి కళ్యాణమండపంలో నెల్లూరు,చిత్తూరు,ప్రకాశంజిల్లాల బ్రాహ్మణ ఆత్మీయ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ముఖ్యఅతిధులుగా కోన రఘుపతి,డా॥సముద్రాల వేణుగోపాలాచారి,డా॥వి.శిరరామకృష్ణారావు,బ్రాహ్మణ కార్పొరేషన్ క్రెడిట్ సొసైటి సి.ఏ.ఓ అభిజిత్ జయంత్,కార్పొరేటర్ ఉచ్చిభువనేశ్వర ప్రసాద్‌లు పాల్గొని ప్రసంగించారు. వేదపండితులకు,పురోహితులకు, వృద్ధులైన పండితులకు ప్రతినెలా ఫించన్ ఇవ్వాలని,కార్పొరేషన్‌తో బ్రాహ్మణ సంఘాల సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహించాలని,బ్రాహ్మణ జనాభా ఉన్నచోట రాజకీయా పార్టీలు సీట్లుకేటాయించాలని,బ్రాహ్మణ కార్పొరేషన్‌ను చట్టబద్ధత కల్పించాలని సమావేశం తీర్మానించింది.గతంలో ఓ పేద విద్యార్థిని చదువుకు సం॥కి రూ.20వేలు చొప్పున సమాఖ్య ఆర్థికసహాయాన్ని అందజేయాలన్న వాగ్దానాన్ని నెరవేర్చింది. టంగుటూరి ప్రకాశం పంతులు మనుమడు శ్రీనివాసుకు కోన రఘుపతి,వేణుగోపాలాచారి,పదివేల చొప్పున విరాళం ప్రకటించారు.

- ఇసుకపల్లి కామేశ్వర ప్రసాద్,నెల్లూరు.




# ఉపనిషత్కథలు: జగత్తంతా ఈశ్వరమయం

## (ఈశావాస్య మిదగ్ం సర్వమ్)



ఉపనిషత్ అనగానే మన మనస్సులో ఒక దృశ్యం ఏర్పడుతుంది. పచ్చనిచెట్లతో కళ కళలాడుతున్న ఒక ప్రశాంతమైన ప్రదేశంలో ఒక ఆశ్రమము. ఆ ప్రదేశంలో ఒక రావిచెట్టు,ఆ చెట్టు మొదట్లో ఒక ఎతైన అరుగు, దానిమీద ఒక పవిత్రమైన ఆసనం. దానిమీద కూర్చొని వేదాలు బోధిస్తున్న గురువు. దానికి ఎదురుగా దగ్గరిలో పరిశుభ్రంగా ఉన్న నేలమీద దర్భలతో చేసిన ఆసనాలపైన కూర్చొని,గురువుగారు చెప్పిన దానిని వినయ విధేయలతో వల్లె వేస్తున్న శిష్యులు.

ఉపనిషత్ అంటే మన మనస్సులో ఇలాగే కనపడుతుంది. ఎందుకంటే **"ఉప"** అంటే- దగ్గరగా అని అర్ధం. **"ని"** అంటే- క్రింద అని అర్ధం. **"షత్"**అంటే -కూర్చోవడం. ఉపనిషత్ అంటే దగ్గరగా క్రింద కూర్చోవడం అని అర్ధం. ఉపనిషత్తులు గురువుగారికి సమీపంగా క్రింద కూర్చొని మాత్రమే నేర్చుకోవాలి. ఇది ఎవరింట్లో వాళ్ళే వుండి పుస్తకాలు చూస్తూ చదివే చదువు కాదు. ఉద్యోగాలకి,కాలక్షేపానికి చదువే చదువు అసలే కాదు.
మనలో ఉన్న అజ్ఞానాన్ని పోగొట్టి, ముక్తి మార్గాన్ని బోధించి, భగవంతునికి తెలియపర్చే విద్య. గురువుకు దగ్గరగా కూర్చోవడమంటే శరీరానికి దగ్గరగా అని కాదు. గురువుగారి మనస్సుని తెలుసుకొని తన మనస్సుని గురువుగారి మనస్సుతో అనుసంధానం చెయ్యాలి అని అర్ధం. అసలు వేదాలంటే ఏమిటి?

ప్రతిజీవి పరమాత్మ స్వరూపమే. మనిషిలో తనలో ఉన్న పరమాత్మ స్వరూపాన్ని మర్చిపోయి,జీవుడుగానే మసలుకుంటున్నాడు. మనిషికి తన అసలైన స్థితి ఏమిటనేది తెలియపరిచేవే వేదాలు. వేదమంటే తెలుసుకోవడమే అర్ధం. దేని గురించి తెలుసుకోవాలి అని ఆలోచిస్తే,తెలుసుకున్నాక ఇంకా తెలుసుకోవడానికి ఏది మిగలలేదు అనే స్థితికి చేర్చేదే వేదవిద్య. ఆత్మదర్శనం కలిగేటట్లు చేసి,నాలోను పరమాత్మ ఉన్నాడు అని తెలుసుకోగలిగే బ్రహ్మజ్ఞానాన్ని వేదవిద్య బోధిస్తుంది.

కృతయుగంలోను,త్రేతాయుగంలోనూ వేదం మొత్తం ఒకటిగానే ఉండేది. ఒకటిగా ఉన్న వేదం అప్పటి ప్రజలు అర్ధం చేసుకొనేందుకు వీలుగా ఉండేది కాదు. ఆ విషయాన్ని అర్ధం చేసుకున్న కృష్ణద్వైపాయనుడు ద్వాపర యుగంలో ఆ వేదాన్ని రుగ్వేదం,యజుర్వేదం ,సామవేదం,అదర్వణవేదం అనే నాలుగు భాగాలుగా విభజించారు. అప్పటినుంచే వ్యాసమహర్షి వేదవ్యాసుడిగా పిలవబడ్డాడు.

నాలుగు భాగాలుగా విభజించబడిన వేదం. మళ్ళీ నాలుగు భాగాలుగా విభజించబడినది. **1.**సంహిత (మంత్రాలు),**2.**బ్రాహ్మణాలు(పూజలు,యజ్ఞయాగాదులు మొదలైన కర్మకాండలకు సంబంధించినవి), **3.**అరణ్యకాలు (ఉపాసనలు),**4.**ఉపనిషత్తులు (పరమాత్మ తత్వం).

మానవులకు మోక్షమార్గం గురించి తెలియజేసేవే ఉపనిషత్తులు. ఇవి వేదానికి అంతం అంటే చివరిలో ఉంటాయి. కనుక వేదాంతం అని అంటారు. కొన్ని ఉపనిషత్తులు వేదానికి చివరిలోనే కాదు సంహితలోను,బ్రాహ్మణాల్లోను,అరణ్యకాల్లోను కూడా ఉంటాయి. మానవ జీవితాన్ని తరింపచేసుకొని ముక్తిని పొందడానికి అవసరమైన గొప్పజ్ఞానాన్ని తెలియజేస్తాయి. ఈ ఉపనిషత్తులు నాలుగు వేదాల్లోను కలిపి మొత్తం 1180 ఉన్నాయి. కానీ మనకు ప్రస్తుతం 108మంత్రాలతో సహా అందుబాటులో ఉన్నాయి. ఇందులో 10 ఉపనిషత్తులు అత్యంత ముఖ్యమైనవిగా చెబుతారు. అవి ఈశ,కేన,కఠ, ప్రశ్న,ముండక, మాండూక్య, తైతిరీయ, ఐతరీయ, తాండోగ్య, గృహదారణ్యక అని పది ఉపనిషత్తులు.

నాలుగు భాగాలుగా విభజించిన వేదాలను నేర్పడానికి నలుగురు శిష్యుల్ని ఎంచుకున్నారు వేదవ్యాస మహర్షి.శైలుడనే మహర్షితో రుగ్వేదం,వైశంపాయన మహర్షితో యజుర్వేదం,జైమినీ మహర్షితో సామవేదం, సమంతా మహర్షితో అధర్వణ వేదం అధ్యయనం చేయించారు. మహర్షులందరూ తాము నేర్చుకున్న వేదభాగాన్ని తమ శిష్యులకు నేర్పించారు. ఆ శిష్యులు తాము నేర్చుకున్న వేదాన్ని మళ్ళీ తమ శిష్యులకి నేర్పించడంతో వేదవిద్య క్రమముగా వ్యాప్తిలోకి వచ్చింది.

వైశంపాయన మహర్షి తను నేర్చుకున్న వేదభాగాల్లో ఒక్కటైన యజుర్వేదాన్ని యాజ్ఞవల్క్యుడు మొదలైన శిష్యులకు నేర్పించాడు. ఒకరోజు భారతదేశంలో ఉన్న మహర్షులందరూ మేరు పర్వతంమీద ఒక సమావేశాన్ని జరపాలని నిర్ణయించుకున్నారు. అందరూ తప్పకుండా ఆ సమావేశానికి హాజరవ్వాలని రానివాళ్ళకి బ్రహ్మహత్యాదోషం కలుగుతుందని కూడా నిర్ణయించారు.

అనుకోని కారణాలవల్ల వైశంపాయన మహర్షికి అక్కడికి వెళ్లడానికి వీలుకలుగలేదు. దానివల్ల ఆయనకి బ్రహ్మహత్యాదోషం కలిగింది. పసివాడైన ఆయన మేనల్లుడు ప్రమాదవశాత్తు ఆయన కాళ్ళక్రిందే పడి చనిపోయాడు. దానితో వైశంపాయన మహర్షికి బ్రహ్మహత్యాదోషంతో పాటు బాలహత్యాదోషం సంక్రమించింది. పాపాల్ని పోగొట్టుకోవడం కోసం తన శిష్యులైన చరకాధ్వర్యుల్ని పిలిచి,తపస్సు చేయమన్నాడు. గురువు ఆజ్ఞ ప్రకారం చరకాధ్వర్యు

**మిగతా ప్రక్కపేజీలో . . .**

**మన అజ్ఞానం,మన జీవితకాలాన్ని తగ్గిస్తుంది.**

**13వ పేజీ తరువాయి...**

లు తపస్సు చేస్తున్నారు.

ఆ సమయంలో యాజ్ఞవల్క్యమహర్షి తన గురువైన వైశంపాయన మహర్షిని కలుసుకోవాలని వచ్చాడు. చరకాధ్వర్యులు తపస్సు చేయడం చూచి, విషయం ఏమిటని గురువుని అడిగారు. వైశంపాయనులు జరిగిన విషయం శిష్యుడికి వివరించాడు. అది విని యాజ్ఞవల్క్య మహర్షి గురువర్యా! వీళ్ళకి జ్ఞానం తక్కువ. అంత గొప్ప తపస్సు చేయ డం వీళ్ళవల్ల ఏమౌతుంది,మీకు కలిగిన పాపాలన్నీ పోయేలా నేను గొప్ప తపస్సు చేస్తాను,దయచేసి అనుగ్రహించండి అని అన్నాడు.

తనతోటి శిష్యులను అవమానపరుస్తూ మాట్లాడిన యాజ్ఞవల్క్య మహర్షిని చూసి,నీతో కలిసి చదువుకుంటున్న వారిని తోటి బ్రాహ్మణులని అమితమైన అహంకారముతో అవమానించి మాట్లాడావు.ఇంత అహంకారంతో విర్రవీగుతున్న నీవు నావద్ద విద్య నేర్చుకొనేందుకు అర్హుడవు కాదు. నేను నీకు నేర్పించిన వేద విద్యను ఇక్కడే వదిలిపెట్టి వెళ్ళిపో అని అన్నారు వైశంపాయన మహర్షి.

గొప్ప శక్తిసామర్థ్యాలు,ఆత్మాభిమానం కలిగిన యాజ్ఞవల్క్య మహర్షి తాను నేర్చుకున్న యజుర్వేద మంత్రాన్ని గురువుగారి వద్ద వదిలేసి వెళ్ళిపోయాడు. యాజ్ఞవల్క్యమహర్షి వదిలివెళ్ళిన యజుర్వేద మంత్రాన్ని వైశంపాయన మంత్రాన్ని శిష్యులు చరకాధ్వర్యులకి నేర్పించాడు.ఆ మంత్రాలే కృష్ణ యజుర్వేదం.సంహిత పేరు తైత్తర్యం.

యాజ్ఞవల్క్య మహర్షి తను నేర్చుకున్న యజుర్వేద మంత్రాన్ని గురువుగారి వద్ద వదిలేసి,తర్వాత సూర్యుడి అనుగ్రహంతో వాటిని మళ్ళీ పొందగలిగాడు.

**"యజూంష్య యాతయామాని మునయే దాత్ర్వసాదిత:"** ఆయన నేర్చుకున్న యజుర్వేదాన్ని శుక్ర యజుర్వేదం అని అంటారు. కణ్వ మహర్షిని తమ మాంధ్యందిన మహర్షిని తన శిష్యులుగా స్వీకరించి శుక్ల యజుర్వేదాన్ని వాళ్ళకి నేర్పించాడు.ఈ వేద భాగాన్ని **"వాజసనేయసంహిత"** అంటారు.

**"అన్నంవై వాజ:"**అనే వేదవాక్యం ప్రకారం **వాజ:** అంటే అన్నమని ,సని అంటే దానమని అర్థం. కనుక **"వాజసని"** అంటే అన్నదానమని అర్థం. యాజ్ఞవల్క్య మహర్షి తండ్రి ప్రతిరోజూ అన్నదానం చేసేవాడు. అందువల్ల ఆయన్ని వాజసని అని పిలిచేవారు.వాజసని కుమారుడు కనుక యాజ్ఞవల్క్య మహర్షి వాజసనేయుడు. ఆయన చెప్పిన మంత్రాన్ని **వాజసనేయ సంహిత** అని పలిచేవారు.



వాజసనేయ సంహితలో 40అధ్యాయాలు ఉంటాయి.మొదటి నుండి 39వ అధ్యాయం వరకు ఉన్న మంత్రాలు యజ్ఞయాగాదులవంటి కర్మల గురించి తెలియజేస్తుంది.

యాజ్ఞవల్క్యుడి ఆశ్రమం నదీతీరంలో వైదిక సంస్కృతికి, సాంప్రదాయానికి కొలువై ఉంది. ఎటుచూసినా చల్లటి వాతావరణాన్ని నింపుతూ మంచుకొండలే. కొండచరియలు,దట్టమైన అడవులతో నిండి ఉన్నాయి. అడవుల్లో పెద్ద పెద్ద ఫలవృక్షాలు, పూలచెట్లు,సుందరంగా అల్లుకున్న పొదలు,కొండల మధ్యనుంచి జలజలా పారుతున్న గంగానది అక్కడి వాతావరణం ఎంతో ఆహ్లాదకరంగా ఉంది.

శిష్యులు సూర్యోదయానికి ముందే లేచి స్నానం, సంధ్యావందనం,జప తపాలు పూర్తిచేసుకొని విద్యాభ్యాసం చేయడానికి గురువుగారి రాకకోసం ఎదురుచూస్తున్నారు.శిష్యులు ఆయనకు సాష్టాంగ నమస్కారంచేసి,ఎదురుగా తమతమ ఆసనాలపై కూర్చున్నారు. యాజ్ఞవల్క్య మహర్షి వేదమంత్రాలను కణ్వమహర్షికి,మధ్యంధినుడికి మిగిన శిష్యులకి చెబుతున్నారు. శిష్యులు కూడా గురువు చెబుతున్న మంత్రాన్ని అత్యంత శ్రద్ధతో నేర్చుకుంటూ గురువుగారి స్వరంతో తమ స్వరాన్ని కలుపుతూ వల్లెవేస్తున్నారు.

గురువుగారి మొదటి అధ్యాయం దత్తపూర్ణ మాస యోగం నుండి మొదలుపెట్టి 39వ అధ్యాయంలో అశ్వమేథ యాగ వివరణతో కూడిన కర్మవిభాగం పూర్తిచేశారు. ఆరోజు 40వ అధ్యాయం వాజసనేయ సంహితలో ఆఖరి భాగం ప్రారంభమవుతుంది. దీన్ని శృతిశిరస్సు అంటారు. ప్రతి సంహితలోను ఉండే ఇటువంటి ఉపనిషత్తులు జ్ఞానాన్ని బోధిస్తాయి.40వ అధ్యాయంలో **"ఈశావాస్య మిదగ్ం సర్వం"**అనే మంత్రంతో మొదలయ్యే ఈశావాస్యోపనిషత్తులో మొదటి మంత్రం బ్రహ్మతత్వాన్ని, నివృత్తి ధర్మాన్ని, జ్ఞానమార్గాన్ని బోధిస్తుంది.

ఈ ప్రపంచంలో ఉన్న ప్రతి వస్తువుని ఈశ్వరుడు అనే భావంతోనే చూడాలి. ప్రపంచమంతా నిండివుండేది ఈశ్వరుడే. కావలసినవన్నీ భగవంతుడే సమకూర్చాడు. వాటిని త్యాగభాగంతో అనుభవిస్తూ ఆనందంగా బ్రతుకు ఎవరి ధనాన్ని ఆశించకు.తన కంటిముందు కనిపిస్తున్న ప్రపంచానిది కదులుతూ,మార్పుచెందుతూవుండే స్వభావం ఎవరు కదిలిస్తున్నారు? ఎలా కదులుతుంది? అన్నింటిలోనూ వ్యాపించి ఉండి పైకి మనకు కనపించకుండా ఉన్న ఈశ్వరుడి ఆజ్ఞ ప్రకారమే ఇదంతా జరుగుతుంది.

కనిపిస్తున్న ప్రతి వస్తువులోనూ, ప్రాణికోటిలోనూ తనే ఉండి ఒక పద్ధతి ప్రకారం నడిపిస్తూ, నామరూప గుణాలు లేకపోయినా అన్నీ ఉన్న ప్రపంచంగా కనిపిస్తున్న పరమాత్మని తెలుసుకోవాలి.మనిషి, మృగం,పక్షి,చెట్టూ,పుట్టా ఆడ,మగ,చిన్నా,పెద్దా మొదలగు అన్ని ప్రాణుల్లోను ఉన్న భగవంతుని గ్రహించగలిగిన సాధకుడే పరమాత్మని తెలుసుకోగలడు. **మిగతా వచ్చే సంచికలో...**

# కుంభకోణంచుట్టూ ఉన్న నవగ్రహదేవాలయాలు

తమిళనాడులోని కుంభకోణం క్షేత్రానికి అతి సమీపంలో నవగ్రహదేవాలయాలు ఉన్నాయి. వీటిని దర్శించి,గ్రహపీడ లను భక్తులు తొలగించుకుంటారు.ఈ ఆలయాలనే నవగ్రహస్థలాలు అంటారు.

**సూర్యదేవాలయం:** కుంభకోణానికి 15కిలోమీటర్ల దూరంలో ఉంది. ఆరోగ్యం,భాస్కరాదిచ్ఛేత్ అన్న సూక్తి మనకు తెలిసిందే.రవి సంపద ప్రదాత కూడ.1100సం॥లో కులోత్తుంగ చోళమహారాజు సూర్యదేవాలయాన్ని నిర్మించాడు.ప్రతి ఏడాది పంటలు చేతికివచ్చే జనవరి మాసంలో సూర్యునికి కృతజ్ఞతలు తెలియజేసేందుకు విశేషమైన ఉత్సవాన్ని ఇక్కడ నిర్వహిస్తారు.తమిళంలో సూర్యనార్‌కోవిల్ అని పిలుస్తారు.

**చంద్రదేవాలయం:** తిన్గాలూర్‌కోవిల్ అని పిలువబడే చంద్రదేవాలయ దర్శనం సుఖాన్ని,దీర్ఘాయిష్యుని ప్రసాదిస్తుందని నమ్మిక,సెప్టెంబర్,అక్టోబర్ మాసాలతో వచ్చే పురట్టాసి మార్చి ఏప్రిల్ నెలలో వచ్చే ఫల్గుణి నక్షత్ర సమయాలలో చంద్రకాంతి ఇక్కడ ఆలయంలోని శివలింగంపై ప్రసరించడం విశేషం.జ్యోతిషశాస్త్ర ప్రకారం మానసికవత్తిడి,దు:ఖాన్ని తగ్గించేవాడు చంద్రుడని చెబుతారు. ఈ ఆలయం తిరువయ్యూర్‌కి 5కిలోమీటర్ల దూరంలె ఉంది.

**అంగారక స్థలం:** తిరువయ్యార్‌కు 6కిలోమీటర్ల దూరంలో కుజ దేవాలయం ఉంది. దీనికి వైటీశ్వరన్‌కోవెల్ అని పేరు.అనేక వ్యాధులను అంగారకుడు పోగొడతాడని విశ్వాసం.ధైర్యం,విజయం,శక్తికి అంగారకుడే కారణం.ఇక్కడే జఠాయువు,గరుడుడు, సూర్యుడు,అంగారకుని పూజించారని స్థలపురాణం ఉంది.వివాహ ఆలశ్యమైతే అంగారక క్షేత్రాన్ని దర్శిస్తే వెంటనే పెళ్ళి అవుతుంది.

**బుధాలయం:** కుజాలయానికి 10కిలోమీటర్ల దూరంలో బుధుని దేవాలయం ఉంది.ఇక్కడి స్వామి స్వేతారణ్యేశ్వరుడు. అమ్మవారు బ్రహ్మవిద్యాబింకాదేవి,వాల్మీకి రామాయణంలో ఈ దేవాలయం గురించి ఉందని చెబుతారు.ఈ ఆలయం సుమారు 3వేల ఏళ్లనాటి పురాతన ఆలయం అని తెలుస్తుంది.మెర్క్కుకయరి అనే బుధునికి సంబంధించిన ఆలయంగా దీనిని భావిస్తారు.బుద్ధి,తెలివితేటలను బుధుడు ప్రసాదిస్తాడు.

**బృహస్పతి దేవాలయం:** కుంభకోణానికి 18కిలోమీటర్ల దూరంలో ఆలంగుడిలో ఈ గురుదేవాలయం ఉంది.ఇక్కడి స్వామిని అరణ్యేశ్వరలింగమంటారు.ఇది స్వయంభూలింగం.దీనికి ఆబాత్సగయేశ్వర అని కూడా పేరు.అమ్మవారు ఉమాదేవి,దీన్ని గురుస్థాన ఆలయంగా భావిస్తారు.ఇక్కడ దక్షిణామూర్తి స్వామివారు ఆరాధన చేస్తారు.పార్వతి అమ్మవారు ఇక్కడి ఆలయం లోపలున్న అమృత పుష్కరిణిలో పునర్జనం పొందిందని కథనం.ఇక్కడే శివునిలో ఐక్యమైందని చెబుతారు.

**శుక్రదేవాలయం:** వీనస్ అని పిలవబడే శుక్రగ్రహానికి ఈ క్షేత్రం ప్రసిద్ధమైనది. కంచానూర్‌లో సూర్యదేవాలయానికి 3కిలోమీటర్ల దూరంలో ఉంది. దీనికి పలాసవనం,బ్రహ్మపురి,అగ్నిస్థలం అని కూడా పేర్లు ఉన్నాయి.ఆక్కడే బ్రహ్మదేవుడు పార్వతీపరమేశ్వరుల వివాహాన్ని దర్శించాడట.భార్యల ఆరోగ్యంకోసం భర్తలు ఇక్కడికి వచ్చి ప్రార్థనలు చేస్తారు.

**శనిస్థలం:** తిరుసల్లార్‌లో శనిస్థలం ఉంది. కుంభకోణానికి 53కిలోమీటర్ల దూరంలో కరైకాల్‌కు 5కిలోమీటర్ల దూరంలో ఈ ఆలయం ఉంది. శనికి అంకితమైన దేవాలయం ఇది ఒక్కటే అని ఇక్కడి వారు అంటారు.లక్షలాది భక్తులు శనిగ్రహ అనుగ్రహం కోసం ఇక్కడికి వచ్చి పూజలు నిర్వహిస్తారు.ఇక్కడే నలమహారాజుని శని పట్టుకొని పీడించడం ప్రారంభించాడని కథ.ఇక్కడి నలతీర్థం చాలా మహిమ కలిగింది. ఇందులో స్నానం చేస్తే పాపాలన్నీ కొట్టుకపోతాయి.

**రాహు స్థలం:** కుంభకోణానికి 5కిలోమీటర్ల దూరంలో తిరునంగేశ్వరంలో ఈ దేవాలయం ఉంది. ఇక్కడి శివుడు నాగనాధస్వామి, అమ్మవారు గిరిభుజాంబికాదేవి,ఇక్కడ ఆదిశేషుడు,దక్షుడు,కారకోటుడు,రాహువు స్థలమైన ఈ శివుడిని అర్చించారు.

**కేతుస్థలం:** కీజపేరుంపల్లం అనేచోట పూంపుహార్‌కు 2కిలోమీటర్ల దూరంలో కేతుస్థలం ఉంది.ఇక్కడి శివుడు మహామహిమాన్వితుడు.రాహుకేతువుల జంట సర్పాకారంలో కలిసి ఉంది.క్షీరసాగరమదనంలో శివునికి సయాం చేసారని ప్రతీతి. ఈ ఆలయం కేతు గ్రహానికి అంకితమైంది.

'యజ్ఞోపవీతం' జీవితచందా రూ.2000/-మాత్రమే.జీవితచందా చెల్లించిన వారికి యజుర్వేద సంధ్యావందన వి.సి.డి మరియు సంధ్యావంద పుస్తకమును ఉచితంగా పంపబడును.

# మార్గశీర్షమాస విశిష్టత



**మా**ర్గశిర మాసం హిందూ పంచాంగం లోని తొమ్మిదవ నెల. ఈ నెలలో పౌర్ణమి నాటికి మృగశిరా నక్షత్రం సంభవిస్తున్న కారణంగా ఈ నెలకు మార్గశీర్ష మాసమని పేరు. ఈ నెలకు **"ఆగ్రహాయన"** అనే మరొక నామము కూడా కలదు.

పురాతన హిందూ కీలచక్రం ప్రకారం మార్గశీర్ష మాసం మొదటి నెలగా పరిగణించబడేది. కాలక్రమేణా ఇది మారి చైత్రం మొదటి నెలగా పరగణించబడుతుంది.

ఈ పవిత్రమైన మార్గశీర్ష మాస మధ్యంలో సూర్యుడు వృశ్చికరాశి నుండి ధనుర్రాశిలోకి ప్రవేశిస్తాడు. దీనినే ధనుస్సంక్రమణము అంటారు. ఈ ధనుస్సంక్రమణం జరిగేరోజు మొదలు కొని ధనుర్మాసంగా పరిగణిస్తారు. ఈ నెల హేమంత ఋతువుకు ఆరంభం అని కూడా చెప్పవచ్చు. ధనుర్మాసం ప్రతి సంవత్సరం దాదాపు డిసెంబర్ నెల 15వ తేదీకి కొంచెం అటూ ఇటూగా మొదలవుతుంది. ధనుర్మాసం మొదలుగా తెలుగు రాష్ట్రాల ప్రతి ఇంట రకరకాల ముగ్గులతో కళకళలాడుతూ ఉంటాయి.

మార్గశీర్ష మాసం ధనుర్మాసం కలిసిన ఈ నెల రోజుల సమయం అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. ధనుర్మాసం విష్ణువుకు ఎంతో ప్రీతికరమైన కాలం కావడం చేత ఈ నెలలో కేశవుడు శ్రీమహావిష్ణువు యొక్క ఆరాధన చేస్తారు. ఈనెలలో నేను కొలువుంటానని సాక్షాత్తు శ్రీకృష్ణుడు భగవద్గీతలో చెప్పాడు.

ఈనెల విష్ణు ప్రీతికరమైనది కావడం చేత ఆ శ్రీమహాలక్ష్మికి పూజలు జరిపించడం ఎంతో శుభదాయకం. మన దేశంలో ఎన్నో ప్రాంతాలలో మార్గశిర లక్ష్మీవారం వ్రతం జరుపుకోవడం మనం చూడవచ్చు. ఈ వ్రతాచరణవల్ల ప్రతి ఇల్లు ఆరోగ్యం, ఆనందం మరియు సిరిసంపదలతో వర్ధిల్లుతుందని నమ్మకం.

ధనుర్మాసం నెలరోజులు విష్ణాలయాలలో కేశవుని కొలువు మరియు తిరుప్పావై పారాయణ చేస్తారు. లక్ష్మీవారాలు లక్ష్మీ పూజలు జరుపుకుంటారు. వీటితోపాటు సూర్యభగవానుని, ఆంజనేయ స్వామిని మరియు కార్తికేయుడిని కూడా కొలుస్తారు. మార్గశీర్ష శుద్ధ షష్టి రోజున సుబ్రహ్మణ్య షష్ఠిగా జరుపుకొంటారు. పెళ్లైన స్త్రీలు ఈ సుబ్రహ్మణ్యుని కొలిచినట్లైతే సంతాన ప్రాప్తి కలుగుతుందని నమ్మకం. ఆ మరుసటిరోజు సప్తమి. ఈ సప్తమిని మిత్ర సప్తమి అని కూడా పిలుస్తారు. ఈరోజు సూర్యభగవానుని ఆరాధన చేస్తారు.

మార్గశీర్ష మాస త్రయోదశినాడు కొన్ని ప్రాంతాలలో హనుమద్వ్రతము చేస్తాము. ఈరోజే ఆంజనేయ మందిరాలలో పూజలు, ఆంజనేయ స్వామికి వడ మాలలు, అప్పాల మాలలు సమర్పిస్తారు. తమల పాకులతో పత్రిపూజ కూడా జరుపుతారు.

మార్గశీర్ష మాస పౌర్ణమిని దత్తజయంతిగా జరుపుకుంటారు. దత్తాత్రేయుడు మునివర్యులైన అత్రి మరియు మహాపతివ్రతయైన అనసూయ దంపతులకు బ్రహ్మ, విష్ణు మరియు మహేశ్వరుల వరం వల్ల జన్మించిన దైవాంశ సంభూతుడు.


మార్గశీర్షమాసంలో నాలుగు లక్ష్మీవారాలు కూడా లక్ష్మీ పూజ చేయడం విశేషం. ఈ నెలలో లక్ష్మీ ఆలయాలు భక్తురాళ్ళతో కిటకిటలాడుతూ ఉంటాయి. ఆ ప్రాంతం అంతా ఎంతో ఆహ్లాదంగా పండగ వాతావరణం నెలకొని ఉంటుంది.

మార్గశీర్ష శుద్ధ ఏకాదశిని మోక్ష ఏకాదశిని మోక్ష ఏకాదశి /ముక్కోటి ఏకాదశి/ వైకుంఠ ఏకాదశిగా పిలుస్తారు. ఈనాడు శ్రీమన్నారాయణుడిని అర్పించడం మరియు తిరుమలలో ఉత్తర ద్వార దర్శనం అత్యంత పుణ్యదాయకం. దేశంలోని అన్ని వైష్ణవాలయాలలో ఉత్తర ద్వార దర్శనం ఏర్పాట్లు జరుగుతాయి.

మార్గశిర శుక్ల ఏకాదశినాడు తిరుమలలో స్వామి పుష్కరిణిలో అరుణోదయ సమయంలో స్నానం చేయడం మోక్షదాయకం.

**డిసెంబర్ 5వ తేది సుబ్రహ్మణ్య షష్టి**
**డిసెంబర్ 6వ తేది మిత్ర సప్తమి**
**డిసెంబర్ 10వతేది ముక్కోటి ఏకాదశి/ఉత్తర ద్వార దర్శనం/మోక్ష ఏకదశి/వైకుంఠ ఏకాదశి.**
**డిసెంబర్ 12వతేది -త్రయోదశి-హనుమద్వ్రతము**
**డిసెంబర్ 14వతేది -మార్గశిర పౌర్ణమి**
**డిసెంబర్ 16వతేది-ధనుర్మాసం ప్రారంభం.**
**డిసెంబర్ 15నాటి నుండి తెలుగు రాష్ట్రాల ఇంటి లోగిళ్ళన్నీ ముగ్గులతో కళకళలాడుతూ ఉంటాయి.**

**యజ్ఞోపవీతం జీవితచందా రూ.2,000/- చెల్లించి, బ్రాహ్మణ అభ్యున్నతికి కృషిచేయండి!**
**యజ్ఞోపవీతం పత్రిక ప్రతి బ్రాహ్మణుల హృదయస్పందన.**
**వివరాలకు: 9966250595.**






వ్యాస ప్రణీతమగు ఆధ్యాత్మ రామాయణం


# ఆధ్యాత్మ రామాయణం





-శ్రీగోటేటి శ్రీరామారావు,చెన్నై, ప్రముఖాంధ్ర సంపాదకులు.

**గతసంచిక తరువాయి. . .**



**వా**లి ఒకించుక ఓర్పు వహించి,తారను కౌగలించుకుని- ప్రియ తారా, సహజమగు స్త్రీ స్వభావమున నీవు భీతినొందుచున్నాను. నాకే భయమూ లేదు. ప్రభువగు రాముడు లక్ష్మణ సంయుతుడై ఇటకు వచ్చియుండెనేని,నిక్కముగా రామునితో నాకు స్నేహము కలుగును. విశ్వసింపుము. పుణ్యశీలీ! భూభారము తొలంగింప అఖిలలోక నాధుడగు నారాయణుడు శ్రీరాముడై అవతరించినాడని వినియుంటిని. అట్టి పరంధాముని‌కి తన వారూ పెరవారూ అను పక్షపాతముండదు. సాధుస్వభావుడగు ఆయన పాదములకు నమస్కరించి మన ఇంటికి గొనివత్తును.తనను సేవించిన వారిని అతడు ప్రేమించి సేవించునట.సర్వేశ్వరుడగు నాతడగు నాతడు భక్తిచేతనే అతడు ప్రసన్నుడగును.సుగ్రీవుడు కనుక స్వయముగ యుద్ధమునకు వచ్చినచో అతణ్ణి తప్పక చంపివేతును. ప్రియా భామినీ యోచింపకుము.శతృవుగా సుగ్రీవుడు కనుక స్వయముగ యుద్ధమునకు వచ్చినచో అతణ్ణి తప్పక చంపివేతును. ప్రియా భామినీ యోచింపకుము,శతృబూవుగా సుగ్రీవుడు యుద్ధమునకు ఆహ్వానించినపుడు ఎవ్విధముగ అతణ్ణి యువరాజ్యాభిషేకము చేయుదురు? తారాస్వలోకములూ అంగీకరించిన శూరుడను నేను. అటువంటి వీరుడనైన నేను భీరువువలె ఎలా నింటనుండగలను? నీవు దు:ఖము వీడుము.నిశ్చింతగా ఇంటనుండుము. అంటూ అశ్రుజల నేత్రియైన తార కన్నీరు తుడిచి సుగ్రీవుణ్ణి వధించు తలంపుతో,యుద్ధక్షేత్రమున సుగ్రీవుని ధీరమును చూచుచు బయల్వెడలెను.


వచ్చుచున్న వాలిని సుగ్రీవుడు కనుచూ,మెడలోని పుష్పమాలను యిచ్చిన ధైర్యమును పుంజుకుంటూ,మదపుటేనుగు వలె ముందుకురికి వాలి రొమ్ముపై బలముగ మోదెను. అలా వాలిని సుగ్రీవుడూ,సుగ్రీవుణ్ణి వాలీ ఒకరినొకరు మోదుకుంటూ, రాముణ్ణి చూచి సుగ్రీవుడు మరింత ధైర్యం పుంజుకొనెను. సత్యవాక్య పాలకుడగు శ్రీరాముడు వారిరువురూ పరస్పరం కొట్టుకొనుచుండగా-తన శరీరమును ఇంద్రధనస్సులు సంధించి, ఆ కర్ణాంతమూ లాగి వృక్ష మూల నుండి వాలిని లక్ష్యముగా చేసుకుని సంధించెను.రాముని శరాఘాతమునకు వాలి రొమ్ము చీలి,భయంకరనాదము చేయుచూ వాలి నేల కూలెను.

క్షణిక కాలము స్పృహ కోల్పోయిన వాలి, తెలివి తెచ్చుకుని రాజీవ లోచనుడైన రాముని ఎడమచేతిలోని ధనువునూ, కుడిచేత వేరొక శరీరమును పట్టి,జటామకుటము చుట్టి, నారచీరలు కట్టి,జటామకుటము చుట్టి,కంఠమున విభూషణ మాలను ధరించి,బలిష్టమూ,విశాలమగు భుజముతో ఇరువైపునా సుగ్రీవ సౌమిత్రులు సేవించుచుండ - రాముణ్ణి జూచి తిరస్కారస్వరముతో-"రామా - నావలన ఏ అపకారము జరిగినదని,నన్ను వధించితివి రామా! ధర్మవిరుద్ధముగ నీవిట్టి కార్యము నొనర్చితివే! చెట్టు మాటున దాగి నాపైన దొంగవలె బాణము వదిలితివి, దీనివలన నీకేమి కీర్తి లభించును? నీవు మనువంశ సముద్భవుడైన సుక్షత్రియుడవే అయివుండిన నా సముఖమున నాతో యుద్ధము చేసి,ఫలము పొంది యుండవలసినది. సుగ్రీవునిచే నీకొనరింపబడిన ఉపకారమెద్ది,నావలన కానిదెద్ది?నీ సతి దండకవనములో రావణుని చేత అపహరింపబడినదని, సుగ్రీవుని శరణు వేడితివని వింటిని,లోక విదితమైన నాబలమును ఎరుగవైతివే! నేనే సంకల్పించి యుండిన రావణుడ్ని సకల కుటుంబముతో కట్టి,లంకతో సహా సీతమ్మను అర్ధముహూర్త కాలములోనే తెచ్చి యుండెడివాడనే! రామా! లోకములో నిన్ను ధర్మాత్ముగవని చెప్పుకొందురు.నన్ను ఓవానరుని ఓ బోయవాని వలె పొంచి వుండి,చంపి,నీవు ఏ ధర్మము నందితివి. వానర మాంసము తినుటకైననూ పనికిరాదు. అట్టి నన్ను చంపి ఏమి చేసుకొందువు? అట్లు అసంబద్ధముగా తన్నుతాను సమర్ధించుకుంటూ పలికిన వాలితో-

రాఘవుడు,వాలీ! నేను ధర్మరక్షకుడనై విల్లబులు పట్టితిని.అధర్మ పరులను వధించి సధర్మము పాలించుట నా విధి. కుమార్తె, సోదరి,తమ్ముని భార్య, కోడలు నలుగురూ సోదరీ సమానులే! వారిలో ఏ ఒక్కరిని సంగమించిననూ,లేదా మనసు వెట్టిననూ ధర్మవిరుద్ధం.అట్టివాడు మహాపాపి యగును. ప్రభువు చేతవాడు దండింపబడు వాడేయగును.వనచరా! నీవు చిన్న సోదరుని భార్యతోబలాత్కారముగా రమించుచుంటివి.అందుచేతనే ధర్మవేత్తనగు నాచే దండింపబడితివి.నీవు వానరుడవై యుండీ, లోకమును పవిత్రము చేయుటకే మహ ఆత్ములైనవారు సంచరించుచుందురని తెలియక మతిమీరి మాట్లాడుచున్నావు అని రాముడాడిన మాటల్లోని ధర్మార్ధము తెలిసికొని,భయవ్యాకులడై,వాలి రామునకి ప్రణమిల్లుతూ-

**మిగతా ప్రక్కపేజీలో . . .**

**17వ పేజీ తరువాయి భాగం . . . . .**



శ్రీరామా! నీవు పరమేశ్వరుడవని తెలుసు కుంటిని. తెలియనిదనంతో చులకనగా మాట్లాడినందుకు క్షమింపుము. స్వయముగా నీశరము సంబంధింపబడిన నందున నేను ప్రాణములు విడుచుచున్నాను. నీదర్శనము మహా మునులకు సహితమూ దుర్లభము.ఏ దివ్యనామము నోట బలికిన పరమ పదము లభించునో,అట్టి పవిత్రనామము కలవాడవు.నా ఎదుటనే నిలియి ఉన్నావు.నిన్ను పరమపురుషునిగా జానకిని లక్ష్మిగా ఎరింగితిని, బ్రహ్మనే ప్రార్థింపబడి రావణ సంహారము చేయ అవతరించితివని తెలిసికొంటిని.రామా! నీ ఉత్తమ పదమునకు పోవుచున్న నాకు అనుమతి నిమ్ము,నాతో సమాన బలశాలి యగు నా పుత్రుడు అంగదునిపై దయ చూపుము రామా! వాలి దీనంగా కోరెను.

వాలిప్రార్ధనను ఆలకించిన రాముడు వాలిని వాత్సల్య మున చేతితో స్పృశించిగనే ఆ కపి వీరుని ప్రాణములు అలభ్యమూ, పరమయోగి గణములకు సిద్ధింపని దివ్యపదము నొందెను.

వాలి ప్రాణములువిడువగనే వాలి లనుయూయులైన వానరులందరూ కిష్కిందకు పరుగులు పెట్టి గారతో "తల్లీ! వాలి రణరంగమున నేల కొరిగినాడు.అంగదుని రక్షించుకుంటూ,మంత్రు లను అప్రవమత్తులను చేయుము. కిష్కిందకు నలుప్రక్కలా కల ద్వారముల్ను బంధించి,నగర రక్షణ చేయుదము. అంగదుని వానర రాజుగా రాజ్యాభిషేకము చేయుదము" అని వార్త తెలుపగానే,తార శోక విహల్యమయ్యెను. పదేపదే హృదయమునూ,తలనూ బాదుకొ నుచూ,ఇంక అంగదుడేల,రాజ్యమూ నగరముతో పని ఏమున్నది! రాజ్యమూ,ధనమూ నాకేల-

ఇటులనే పతి (వాలి) కడకేగి సహగమనము చేయుదును అనుచూ రోదించి,తలవెంట్రుకలు విడివడ,శోకార్తియై భర్త కళేబర మున కేగా,నేలపై రక్త సిక్తుడైన వాలిని చూచుచు- 'నాధా నాధా' అని రోధించుచు వాలి పాదయుగళముపై కుప్పలా కూలెను.

ఆమె రోధించుచున్న తీరు సుగ్రీవాది వానరులందరకూ జాలి గొల్పినది. కొంత దవ్వుకు లేచి,రాముని చూచుచూ,రామా! నీ యే బాణముచే వాలి హతుడయ్యెనో, అదే బాణముచే నన్నునూ హతురాల్ని చేయుము. వాలి పోయిన లోకమునకు పోవుదును. నేను ప్రక్కన లేనిచో అతనికి స్వర్గమైననూ సుఖముండదు. అతడు నాకై ఎదురు చూచుచుండును. నీకు పత్నీ వియోగము దు:ఖము అనుభవైకమే కదా! వాలి కడకు నన్ను వెంటనే పంపుము.నీకు సత్నీదాన ఫలము లభించకలదు.అనుచూ-

సుగ్రీవా! వాలిని వధించిన రామునిచే అతి సులభముగా నీకు రాజ్యమప్పగింపబడినది. శతృవులే లేని నిరాటంకముగ వానర సామ్రాజ్యమును రమతో కలిసి అనుభవింపుము.అంటూ దు:ఖ తరంగములు తరలివస్తున్న తార నుద్దేశించి,శ్రీరాముడు "భీరులారా! శోకింపని విషయమునకై ఎందులకు శోకించెదవవు. నీ పతి యన్న వాడు ఇక్కడ పడివున్న శరీరమా? లేక అందుండు జీవుడా? తత్వము నెరిగి తెలుపుము. దేహమే పతి యందువా? ఇది జడము. చర్మ మాంస,రక్త,చీము,ఎముకలతో నిర్మింపబడినది.ఇది కాల ము. కర్మము,గుణముల కారణముగా ఉత్పానమయినది. ఇంతకు ముందు ఇపుడు కూడా నీ యెదుటనే కదలడు. జీవుడే పతి యందువా? జీవుడు నిరామయుడు.జననమొందడు,నాశనము కాదు. ఒకచోట నిలవడు.ఒకచోట నుండి మరొక చోటకు కదలడు.జీవుడు స్త్రీ పురుష నపుంసకములలో ఏదియును కాదు. సర్వగతుడు.అవ్యయుడు. ఒక్కడే ఒక్కడు. రెండవ వాడు లేని వాడు.ఆకాశమువోలే నిర్లేపుడూ,నిత్యుడూ,జ్ఞానమయుడు, పరిశు ద్ధుడు.అట్టి జీవున కొరకు యేడ్చెదవేల అని బదులు పలుకంగనే-

రామా! దేహము కాష్టమువలె జడము.జీవుడు నిత్యుడు. చైతన్య స్వరూపుడు అట్లయిన సుఖదు:ఖాదులతో సంబంధము దేనివలన కలుగుచున్నదో తెలుపుము అని తార ఈడిగినది.

అందుకు రాముడు- దేహముతో ఇంద్రియములతో అహంకార మమకారముత ద్వారా సంబంధముండునో అంత వరకూ ఆత్మ అనాత్మత్వ వివేకహీనులకు సుఖదు:ఖాది భోగ శోక రూప సంసారముతో సంబంధము ఉండితీరును. సంసార ము ఆత్మయందు మిధ్యగా ఆరోపితమైనది.విషయములనే ధ్యానించువానికి, స్వప్నములో మిధ్య పదార్ధములు దర్శించువానివలె తనంతతాను సంసారము విడివడును.కేవలము జ్ఞానము కలిసిన కారణముగానే సంసారము తొలగును. అవిద్యా సంబంధము వలన తత్కార్య రూపమైన అహంకారము వలన, అద్దానితో సంబంధ మేర్పడుట వలన ఈసంసారము అవాస్తవిక మయ్యునూ,రాగద్వేషములతో నిండి యుండును.శుభాంగీ- మనస్సే సంసారము,మనస్సే బంధము,ఆత్మ మనస్సుతో ఏకమ గుట వలన తత్సంబంధములైన సుఖదు:ఖాది రూపములు పొందు చున్నారు.శుద్ధమైన స్పటికము స్వాభావికముగ వర్ణరహితమైననూ లక్క వంటి పదార్ధముల వంటి పదార్ధ సమీపములతో వాటి వర్ణము నెలా పొందును? నిజముగ స్పటిక నందు ఆయా వర్ణము లుండవు.బుద్ధి ఇంద్రియాలకు సమీపముగా ఉండుటచేత,ఆత్మకు బలవంతముగా సంసారము ఏర్పడుట వలన ఆత్మ తనను గుర్తిం పతగు మనసును స్వీకరించి,దానిచే పుట్టు రాగద్వేషాది గుణముల ప్రభావమునకు లోనై,సంసార చక్రమున తగులుకొనును.తొలిగా మనసు,తదుపరి రాగద్వేషాది గుణములు రచించును.

**మిగతా వచ్చేనెలలో . . .**

## ఆదాయమార్గాను పెంచుకోవడమే దేవాదాయ లక్ష్యం

-విశాఖ శారదాపీఠాధిపతి స్వరూపానందసరస్వతి విమర్శ


గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న స్వరూపానంద సరస్వతి

శ్రీశైలం: రాష్ట్ర దేవాదాయశాఖ దేవాలయాల్లో ఆదాయమార్గాలపై దృష్టి పెట్టడమే తప్ప, ఆగమానలు అనుసరించడం లేదని విశాఖ శారాదాపీఠాధిపతి స్వామి స్వరూపానంద సరస్వతి విమర్శించారు. ఆయన ఇటీవల శ్రీశైలంలోని భ్రమరాంబా మల్లికార్జున స్వామి వార్ల దర్శనార్థం వచ్చారు. ఆలయ మహాద్వారం వద్ద ఈఓ యన్ భరత్‌గుప్తా,అర్చకులు,వేదపండితులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో విశాఖ శారదాపీఠం తరుపున ముద్రించిన **"శ్రీచక్రనవావరణార్చన విధి"**గ్రంథాన్ని ఆవవిష్కరించారు. నిత్యాన్నదాన ఏర్పాట్లు,శివాజీ గోపుర నిర్మాణ పనులను పరిశీలించారు.

స్వరూపానంద సరస్వతి విలేకరులతో మాట్లాడుతూ నూతనంగా ఆవిష్కరించిన పుస్తకంలో నవావరణార్చన ఏవిధంగా చేయాలో వివరించినట్లు చెప్పారు.విజయవాడ కనకదుర్గ,శ్రీశైలం శ్రీభ్రమరాంబాదేవి ఆలయాల్లో పూర్ణదీక్షాపరులు కాని వారు అమ్మవారిని తాకుతుండడం మహాదోషమంటూ మండిపడ్డారు. అర్చన విధులు తెలిసిన వారి ద్వారా ఈ పూజలు జరిగితేనే దేవాలయాలు శక్తివంతం అవుతాయన్నారు.శ్రీశైలమల్లన్న పేదల పెన్నిధిగా అభివర్ణించారు.మల్లికార్జునస్వామి గర్భాలయంలో అభిషేకం టిక్కెట్టును రూ.5 వేలుగా పెట్టడం దారుణమన్నారు. దర్శన టిక్కెట్లు ధరలు పెంచడం,ప్రసాదాలు అమ్ముకొని ఆదాయం కోసం ఆలోచిస్తున్నారని విమర్శించారు.భక్తుల హృదయాలను ఆదాయ కేంద్రాలుగా భావించడం దురదృష్టకరమన్నారు. భగవంతునికి భక్తుడికి ఆదాయమే అనుసంధానంగా మారిందని విమర్శించారు.త్వరలో ఆంధ్ర,తెలంగాణా దేవాలయాల్లో నవావరణార్చనలను పూర్ణదీక్షాపరులచే జరిపించే విధంగా ఉద్యమాలు చేపట్ట నున్నట్లు స్వరూపానంద తెలిపారు.

వార్తలు

## బ్రాహ్మణ కార్పొరేషన్‌కు డైరెక్టర్ల నియామకం

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంఘానికి కొత్త డైరెక్టర్లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. గుమ్మానాగరాజు(శ్రీకాకుళం),దువ్వూరి సురేష్(అంబాజీపేట,తూ.గో.జిల్లా),వై.నరసింహమూర్తి(భీమవరం),కాజా వెంకట శివరామసుబ్బారావు(విజయవాడ),యన్.పద్మావతి(గుంటూరు),డి.వి.శ్యామారావ్ (అనంతపురం జిల్లా) లను బ్రాహ్మణ సంక్షేమ సంఘ డైరెక్టర్లగా నియమించింది. వీరి పదవీ కాలం రెండేళ్ళని ప్రభుత్వం పేర్కొన్నది.

## పొత్తూరికి జాతీయ పురస్కారం

ప్రెస్‌కౌన్సిల్ స్వర్ణోత్సవం సందర్భంగా ప్రధానోత్సవం సీనియర్ పాత్రికేయులు పొత్తూరి వెంకటేశ్వరరావును ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇటీవల జాతీయ పురస్కారంతో సత్కరించింది. కౌన్సిల్ స్వర్ణోత్సవం సందర్భంగా గత 50ఏళ్ళగా పత్రికా రంగంలో ఆయన చేసిన విశేష సేవలకు గుర్తింపుగా కేంద్ర మంత్రులు వెంకయ్యానాయుడు,రాజ్యవర్ధన్ సింగ్‌రాథోడ్,ప్రెస్ కౌన్సిల్ ఛైర్మన్ జస్టిస్ చంద్రమౌళి,కుమార్ ప్రసాద్ ఈ అవార్డును ప్రదానం చేశారు. ప్రధాని మోడి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పొత్తూరి వత్తిళ్ళకు గురికాకుండా నిక్కచ్చిగా తన భావాలను వ్యక్త పరిచేవారు. 82ఏళ్ళ పొత్తూరి వెంకటేశ్వరరావు,ఆంధ్ర జనతా పత్రికలో తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. అనంతరం ఆంధ్రభూమి, ఆంధ్ర ప్రభ,ఉదయం,ఈనాడు పత్రికల్లో సంపాదకులుగా పనిచేశారు. టి.టి.డి.పబ్లికేషన్స్‌లో గౌరవ సంపాదకునిగా బాధ్యతలు నిర్వర్తించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ, ఉస్మానియా, నాగార్జునా వర్శిటీల్లో జర్నలిజం,మాస్ కమ్యునికేషన్స్ విభాగం బోర్డు సభ్యునిగాను వ్యవహరించారు.హైదరాబాద్‌లోని డాక్టర్ అంబేద్కర్ ఓపన్ యూనివర్శిటీలో జర్నలిజం కోర్సు మెటీరియల్‌కు సంబంధించి ముఖ్య సంపాదకునిగా పనిచేశారు.ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్నతి విద్యామండలి సభ్యుడిగా రాష్ట్రంలోని అన్ని విద్యాలయాలలో జర్నలిజం,మాస్ కమ్యునికేషన్ కోర్సుల్లో సమూల మార్పులకు కృషిచేశారు. ప్రెస్‌కౌన్సిల్ పురస్కారం అందుకోవడం ఆనందంగా ఉందని పొత్తూరి చెప్పారు. ప్రస్తు సమాజంలో స్వేచ్ఛా జర్నలిజం అవసరం ఎంతో ఉన్నదని, పత్రికల యజమానులు పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కాకుండా స్వేచ్ఛగా వ్యవహరించాలని సూచించారు.

## తల్లిదండ్రులు దయతలిస్తేనే కొడుకు ఇంట్లో ఉండవచ్చు! -ఢిల్లీ హైకోర్టు సంచలన తీర్పు

తల్లిదండ్రులు స్వయంగా సంపాదించుకున్న ఇంటిలో ఉండే చట్టబద్ద హక్కు కుమారుడికి లేదని ఢిల్లీ హైకోర్టు తీర్పునిచ్చింది.ఆ కుమారుడికి వివాహం జరిగినా,జరగకపోయినా తల్లిదండ్రుల దయాదాక్షిణ్యాలతో మాత్రమే వారి ఇంట్లో ఉండటానికి వీలవుతుందని స్పష్టం చేసింది.సత్సంబంధాలు ఉన్న సమయంలో తమ ఇంట్లో ఉండేందుకు కుమారుడికి అనుమతి ఇచ్చారంటే దాని అర్థం ఆ కుమారుడి జీవితాంతం అతని భారాన్ని మోయాలని కాదని వివరించింది.

# మీరు గత జన్మలో ఎలా పుట్టారో,ఏపని చేసేవారో తెలుసుకోవాలని ఉందా?అయితే ఇది చదవండి!



చాలామంది తమకు పూర్వజన్మ ఉందని ప్రగాఢంగా నమ్ముతారు. మనిషి పుట్టుక ఏడు జన్మలని, మిగిలిన వన్నీ జంతువుల సహచరాల రూపంలో ఉంటాయని విశ్వసిస్తారు. ఇది ఇలా ఉండగా దీంతో సాధారణంగానే మన పూర్వజన్మ గురించి తెలుసుకోవాలని కుతూహలం ప్రతి ఒక్కరిలోనూ ఉంటుంది. ఈ జన్మలో మనం ఎలా ఉన్నా గత జన్మలో రాజకీయ నాయకుడా? పారిశ్రామికవేత్తనా? వ్యాపార వేత్తనా? అనేది తెలిస్తే చాలా బాగుంటుందని అనుకుంటారు. అయితే ఇలా కనుక్కోవడం పెద్ద కష్టమేదీ కాదని న్యుమరాలజి చెబుతుంది. ప్రస్తుత జీవితాన్ని బట్టి పాస్ట్ లైఫ్ తెలుసుకోవచ్చని పేర్కొంటుంది. మరి మీ పాస్ట్ లైఫ్ సీక్రెట్ తెలుసుకోవడం ఎలాగో చూడండి.

**ఇలా చేయాలి:-**

ముందుగా పాత్‌నెంబరు)పుట్టిన తేదీ తెలుసుకోవాలి. అందుకు పుట్టిన తేదీ ఆధారంగా చేసుకోవాలి. ఉదాహరణకు:- 12జూన్ 1960.మీ డేటాఫ్ బర్త్ అయితే (1+2+)(6+) (1+9+6+0)=25.దీన్ని సింగిల్ డిజిట్ లోకి మార్చాలి. అంటే 25=2+5=7.

ఇన్నర్‌నీడ్ నెంబర్ (పేరుతో వచ్చిన నెంబరు) తెలుసుకోవాలి.నీ పేరులోని ఒవెల్స్‌ని కూడాలి.అంటే ఒవెల్స్ అయిన **A**=1,అని,**E**=5అని,**I**=9అని,**O**=6అని,**U**=3గా గుర్తించాలి.**ఉదాహరణకు:** మీపేరు ప్రియాశర్మ అయితే 9+1+1+1=12=1+2=3

ఇప్పుడు పుట్టిన తేదీని,ఇన్నర్‌నీడ్ నెంబర్‌ని కూడాలి.అంటే 7+3=10.దీన్ని సింగల్ డిజిట్‌గా మార్చాలి.10=1+0=1 అంటే మీ పాస్ట్ లైఫ్ నంబరు 1అన్నమాట. ఇలా మీకు వచ్చిన నెంబర్‌ని బట్టి మీపాస్ట్ లైఫ్ సీక్రెట్ తెలుసుకోవచ్చు. మీగత జన్మ గురించి ఇలా-

**నెంబర్-1.**ఒకవేళ మీపాస్ట్‌లైఫ్ నెంబర్ 1వచ్చిందంటే మీరు గత జన్మలో రాజు లేదా రాణి అయిఉంటారు. మీరు గౌరవించబడి ఉంటారు. లేదా పోలీస్,పొలిటీషియన్ కూడా అయిఉండవచ్చు. ప్రస్తుతం: ఒకవేళ ప్రస్తుత జీవితంలో త్యాగం, వంటిరి తనంతో బాధపడుతూ ఉండవచ్చట.

**నెంబర్-2.**మీపాస్ట్ లైఫ్ నెంబరు 2 వచ్చిందంటే మీరు చాలా వరకు మీ గత జన్మ చాలా కష్టమైన నిర్ణయాలతో నిండివుంటుంది. గత జన్మలోని సోల్‌మెట్‌ని ప్రస్తుత లైఫ్ టైంలో కలిసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.ప్రస్తుతం:మీరు, ప్రేమ, ఎమోషన్స్‌కు చాలా ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు.మీ లైఫ్‌లో ఏదైనా లేదా ఎవరినైనా మిస్సయ్యే అవకాశం ఉంటుంది.

**నెంబర్-3.**గత జన్మలో మీరు ఆర్టిష్ట లేదా రచయిత,మీరు పూర్వజన్మను బాగా సంతోషంగా ఎంజాయ్‌చేసి ఉంటారు.కుటుంబాన్ని,లైఫ్‌ని చాలా అందంగా మలుచుకుని ఉంటారు.అలాగే ఈ నెంబర్ వ్యక్తులు గత జన్మలో గార్డనర్,బేకర్స్,వంటవాళ్ళు అయిఉండవచ్చు.

**నెంబర్-4.**మీది చాలా ఆసక్తికరమైన జీవితం. కానీ అన్ని సందర్భాల్లో పాజిటివ్‌గా ఉండకపోవచ్చు. ఈనెంబర్‌కు సంబంధించిన వ్యక్తులు చాలా వరకు ఆర్మీలో లేదా బానిసలుగా ఉంటారు.మరికొందరు జైల్‌కీపర్స్‌గా కూడా ఉండవచ్చు.

**నెంబర్-5.**నెవబర్ 5కలిగినవాళ్ళు వార్‌జోన్‌లో ఉండి ఉండవచ్చు. విప్లవాలు మీ జీవితంలో కీలకభాగం అయి ఉంటాయి.ప్రస్తుత జీవితంలో కూడా విరామం లేనట్టు కొన్నిసార్లు ఫీలవుతారు.

**నెంబర్-6.**నెంబర్ 6ని పాస్ట్‌లక్ష్మఫ్ నెంబరుగా కలిగినవారు గత జన్మలో ఆథ్యాత్మికవేత్త,ధ్యానం,శ్రద్ధాభక్తులు కలిగిన వ్యక్తి అయివుంటారు.అలాగే యాక్టర్స్ లేద ఆవ్యాపారవేత్త అయివుండే అవకాశాలు ఉంటాయి.ప్రస్తుత జీవితం: ఒకవేళ మీరు ప్రస్తుతజీవితంలో సంతోషం లేకుండా ఉంటే దారాళమైన ప్రేమ,క్షమాగుణం అలవాటు చేసుకోవాల్సిన అవసరం ఉంటుంది.

**నెంబర్-7.** 7అనేది ఆథ్యాత్మిక సంఖ్య. మీరు సామాన్యులకు చేసే సేవ,మీకున్న తెలివితేటల కారణంగా మిమ్మల్ని చాలా గౌరవిస్తారు, లీడర్‌గా భావిస్తారు.మీ నమ్మకాలను ఇతరులపై రుద్దకూడదని భావిస్తారు.

**నెంబర్-8.**నెంబర్ 8ని పాస్ట్‌లైఫ్ నెంబరుగా కలిగినవారు మెడిసన్‌కు సంబంధించిన జీవితం గడిపి ఉంటారు. అలాగే సంపన్నమైన వ్యాపారి లేదా భూమి యజమాని అయి వుండవచ్చు. మీ జీవితంలో డబ్బు కీలక పాత్ర పోషిస్తుంది. ప్రస్తుత జీవితం: ఈ జీవితంలో కూడా డబ్బు కీలక పాత్ర పోషిస్తుంది. ఎమోషనల్‌గా కంటే చాలా ప్రాక్టికల్‌గా ఉంటారు. డబ్బుకోసం ఎంత సామసానైనా చేస్తారు. దేన్నిఅయినా ఒదులు కుంటారు.

**నెంబర్-9.**ఈనెంబర్ పొందినవారు గత జీవితంలో జ్యోతిష్యుడు,జర్నలిస్ట్ అయి ఉండవచ్చు. సన్యాసి,మూగ మాటలు రానివాళ్లుకూడా అయివుండవచ్చు. అలాగే కొంతమంది హాస్పటల్‌లో పనిచేసి ఉండవచ్చు. ఇంత వరకు సహాయపడి ఉండవచ్చని న్యూమరాలజి చెబుతుంది.

**మనం నిరంతరం జీవించడానికి సన్నద్ధులమవుతున్నాం,తప్ప నిజంగా జీవించడంలేదు.**

# దేవాలయానికి వెళ్ళినపుడు పాటించవలసిన నియమాలు!



**1.** తీర్థం తీసుకున్నప్పుడు మూడుసార్లు విడివిడిగా ఒకదాని తర్వాత మరొకటి కలవకుండా పుచ్చుకొనవలెను. వెంట వెంటనే మూడు సార్లు ఒక కాలమున తీసుకోరాదు.

**2.** ఒత్తిని నూనెలో తడిపి వెలిగించి, దానితో రెండు ఒత్తు లను దీపారాధన వెలిగించాలి. ఉదయం పూట తూర్పు దిశగా రెండు ఒత్తులు ఉండేటట్లు దీపం యొక్క ముఖం ఉండాలి. సాయంత్రం పూట ఒక ఒత్తి తూర్పుగా, రెండది పడమటగా ఉండాలి.

**3.** శివునికి అభిషేకం, సూర్యునికి నమస్కారం, విష్ణువుకి అలంకారం, వినాయకునికి తర్పణం, అమ్మవారికి కుంకుమ పూజ ఇష్టం. ఇవి చేస్తే మంచి జరుగుతుంది.

**4.** దైవ ప్రసాదాన్ని తినాలి కాని, పారవేయరాదు.

**5.** దీపమును నోటితో ఆర్పరాదు. ఒక దీపం వెలుగుచుండగా, రెండవ దీపాన్ని మొదట దీపంతో వెలిగించరాదు. దీపం వెలిగించగానే బయటకు వెళ్ళరాదు.

**6.** దేవుని పూజకు ఉపయోగించు ఆసనం వేరొక పనికి వాడరాదు.

**7.** దేవాలయానికి వెళ్ళినపుడు విగ్రహానికి ఎదురుగా నిలబడి నమస్కారం, స్తోత్రములు చదువకూడదు. ప్రక్కగా నిలబడి చేతులు జోడించి నమస్కరించి వేడుకోవాలి.

**8.** పురుషులు దేవునికి సాష్టాంగ నమస్కారం చేయవచ్చు. స్త్రీలు చేయరాదు. వారు మోకాళ్ళపై ఒంగి నుదురును నేలకు ఆనించి నమస్కారం చేయాలి.

**9.** యుద్ధమునకై శంఖమును పూరించుచున్న కృష్ణుడు మరియు ఒక్కడే నిలబడి వేణువు ఊదుతున్న కృష్ణుడు ఫోటో గాని, విగ్రహం కాని ఇంటిలో ఉండరాదు. మరియు ధ్యానం చేయుచున్న ఈశ్వరుడు, హనుమంతుడి ఫోటోలు ఉండ రాదు. లక్ష్మీదేవి కూర్చొని ఉన్న ఫోటోగాని, విగ్రహం కాని ఉండాలి. నిలబడి ఉన్నది వాడరాదు.

**10.** శివలింగానికి, నందీశ్వరుని మధ్యలో మనుషులు నడవ రాదు.

**11.** ఉదయం, సాయంకాలం 2సార్లు దీపం పెట్టడం అవాటు చేసుకోండి.

**12.** తులసీదళములను పూజ చేయునపుడు దళములుగానే వేయాలి. ఆకులుగా త్రుంచిన దోషం. మరుజన్మలో భార్యా వియోగం కలుగును. ఏ పుష్పములైనా త్రుంచి, ఆకులతో పూజించిన భార్యాభర్తలకు వియోగం సంభవించును.

**13.** తాకుట వలన దోషం లేనివి: - (అంటే అంటు కానివి) తీర్థయాత్రయందు, పుణ్యక్షేత్రముల యందు, దేవాలయముల యందు, మార్గమునందు, వివాహము నందు, సభలందు, పడవలు, కార్లు, రైళ్ళు, విమానాలు మొదలగు వాహనాలలో ప్రయాణ మందు స్పర్శ దోషం లేదు.

**14.** ఆదివారం సూర్యుని ఆలయం, సోమవారం శివుడు మరియు గౌరీమాత ఆలయం, మంగళవారం ఆంజనేయస్వామి, సుబ్రహ్మణ్య స్వామి ఆలయాలు, బుధవారం వినాయకుడు మరియు అయ్యప్ప స్వామి ఆలయాలు, గురువారం సాయిబాబా, దత్తాత్రేయ, వెంకయ్య స్వామి గురువుల ఆలయాలు, శుక్రవారం అమ్మవారి ఆలయాలు, శనివారం వేంకటేశ్వరస్వామి ఆలయాలు మరియు గ్రామ దేవతల ఆలయాలు వారి వారి సాంప్రదాయ సిద్ధంగా దర్శించుట మంచిది.

**15.** ఏ దేవాలయానికి వెళ్ళిన మొదట ధ్వజస్థంభాన్ని దర్శించాలి. శివాలయానికి వెళ్ళినపుడు మొదట నవగ్రహాలను దర్శించి ప్రదక్షిణాలు చేసి, కాళ్ళు కడుగుకొన్న తరువాత శివ దర్శనం చేసుకోవాలి. అదే విష్ణువు అలయాలు అనగా రాముడు, కృష్ణుడు, వెంకటేశ్వర స్వామి దర్శించేటప్పుడు మొదట విష్ణుమూర్తిని దర్శించి, తర్వాత మిగతావారిని దర్శించాలి. మొదట పాదములను చూసి తర్వాత ఆపాదమస్తకం దర్శించాలి.

**16.** నవ విధ భక్తిమార్గాలు శ్రవణం(వినటం), కీర్తనం(పాడటం), స్మరణం(మనసులో జపించుట), పాదసేవనం, అర్చన(పూజ), నమస్కారం, ధ్యానం (సేవ), సఖ్యము, ఆత్మనివేదనము(మనో నిగ్రహముతో సమర్పించుట) వీటిలో ఏ పద్ధతియైనను దేవునికి ప్రీతికరమే.

**17.** జపములు మూడు రకములు: - అవి ఏ). **వాచక జపము:** అందరికీ వినపడేలా బిగ్గరగా చేసేది. **బి). ఉపాంశు జపము:** ఎవరికీ వినపడకుండా పెదాలను కదుపుతూ చేసేది. **సి). మానసిక జపం:** ఎవరికీ వినపడకుండా, పెదాలు కదపకుండా, మనసులో చేసేది. అన్ని జపాలలో కెల్లా మానస జపం ఉత్తమం. వాచక జపం సామాన్యం, ఉపాంశు జపం-మధ్యమం.

**18.** స్త్రీలు ఓంకారాన్ని జపించకూడదు.

**19.** ప్రదక్షిణాలు వినాయకునికి ఒకటి, ఈశ్వరునికి మూడు, అమ్మ వార్లకు నాలుగు, మిష్ణుమూర్తికి నాలుగు, మర్రిచెట్టుకు ఏడు ప్రదక్షిణాలు చేయాలి.

వ్యక్తిత్వ వికాస కథలు

# పిచ్చుక నేర్పిన పాఠం



**యు**వకుడు ఒకడు ఒక జ్ఞాని వద్దకు వెళ్ళాడు.అతడు జ్ఞానితో ఇలా చెప్పాడు.**"అయ్యా! ఈ ఊళ్ళో నాకు పని దొరక లేదు. ఇక్కడ నాకు ఆదాయానికి మార్గం ఏదీలేదు.కాబట్టి నేను సుదూరంలో ఉన్న పెద్దనగరానికి ఉద్యోగం చూసుకుంటాను.**అందు నిమిత్తం నేడే నేను మన ఊళ్ళో నుండి బయలు దేరుతున్నాను.

నేను వెళ్ళే నగరంలో నాకు ఒక మంచి ఉద్యోగం లభించి,అక్కడ నేను జీవితంలో స్థిరపడాలని నన్ను ఆశీర్వదించండి"

అలాగే ఆ యువకుడ్ని,జ్ఞాని మనసారా ఆశీర్వదించి పంపించాడు. కొన్ని రోజులు గడిచాక, జ్ఞాని అదే ఊళ్ళో ఆ యువకుడ్ని చూసి ఆశ్చర్యపోయాడు.

ఆ యువకుడి వద్దకు వెళ్ళి, ఆ జ్ఞాని,**"నాయనా! నువ్వు ఇంకా ఆ నగరానికి బయలుదేరి వెళ్ళలేదా? నువ్వు నన్ను కలుసుకున్న రోజునే, ఉద్యోగార్థం ఊరు విడిచి వెళుతున్నట్లు చెప్పావే?"** అని అడిగాడు.

అందుకు ఆ యువకుడు ఇలా జవాబిచ్చాడు.**"అయ్యా! నేను ఆరోజునే,అప్పుడే బయలు దేరాను,దారిలో నిర్మానుష్యమైన ఎడారివంటి ప్రాంతం తారసపడ్డది.** అక్కడున్న ఒక ఈత చెట్టు నీడన కాసేపు విశ్రాంతి కోసం కూర్చున్నాను.

అక్కడ నేనొక దృశ్యం చూసాను. నేను కూర్చున్న చోటుకు కాస్త దూరంలో కాలువిరిగిన ఒక పిచ్చుక ఆకలితోను, అమితబాధతోను నడవలేక తల్లడిల్లిపోతుండడం కంటపడింది. దాన్ని చూసి నేను ఈ పిచ్చుక దానంతట అదే ఎగిరి వెళ్ళి ఆహారం వెతుక్కోవడానికి దారిలేదే! ఇది ఎలా బ్రతకగలదు? అని ఆలోచిస్తూ ఉండిపోయాను.

ఇలా నా ఆలోచనలు సాగుతుండగా,ఎక్కడ నుంచో ఒక పిచ్చుక ఎగిరి వచ్చింది. అది తన నోటితో ఆహారం దెచ్చి, కాలు విరిగిన పిచ్చుక నోట్లో పెట్టి తినిపించింది.

అది చూచి నేను ఆహా! కాలువిరిగిన ఈ పిచ్చుకకు కూడా ఆహారం లభించడానికి,భగవంతుడు ఒక ఏర్పాటు చేసి ఉంచాడే! అలాంటప్పుడు మనిషినైన నేను జీవించడానికి భగవంతుడు నాకొక ఏర్పాటు చేయకుండా ఉంటాడా? అని అనుకొని పయనం రద్దు చేసుకొని, మన ఊరికే తిరిగి వచ్చేసాను".

అంతా విన్న ఆ జ్ఞాని **నాయానా! నువ్వు ఎందుకు ఆ కాలు విరిగిన పిచ్చుకలా ఉండాలని ఆశిస్తున్నావు?** తన శ్రమతో తన ఆహారాన్ని సముపార్జించుకొని మరో పిచ్చుకకు కూడా ఆహారం తీసుకవచ్చిన ఔదార్యం గల ఆ రెండవ పిచ్చుకగా ఉండాలని నీవు ఎందుకు ఆశించడం లేదు? అని ప్రశ్నించాడు.

ఇతరుల శ్రమలో జీవించాలని అనుకోవడం హీనాతి హీనం.

***తన స్వక్రియ శ్రమతో జీవిస్తూ,ఇతరులకు కూడా సహాయ పడాలని ఆశించాలి.ఆకాంక్షించాలి.అప్పుడే మనిషి జీవితానికి సార్ధకత చేకూరుతుంది. మరో కథ వచ్చేమాసంలో చదువుకుందాం. . .***



కొలనుకొండ వద్ద కామాక్షి ఆలయం, వేదపాఠశాలకు శంకుస్థాపన కార్యక్రమంలో కంచికామకోటి పీఠాధిపతి జయేంద్రసరస్వతి. చిత్రంలో శంకర విజయేంద్రసరస్వతి, దేవాదాయశాఖ ముఖ్యకార్యదర్శి జేఎస్వీ ప్రసాద్, దుర్గగుడి ఈఓ సూర్యకుమారి

## ఆంధ్రప్రదేశ్‌లో కంచికామకోటి పీఠం శాఖ

### కొలనుకొండలో కామాక్షి ఆలయానికి భూమి పూజ

తాడేపల్లి: ఆంధ్రప్రదేశ్‌లో వేదశాస్త్రాల ప్రచారంతోపాటు సంస్కృతం, శాస్త్రీయ సంగీతం, కూచిపూడి, నృత్యం వంటి అంశాలపై ప్రచారం చేసేందుకు కంచి కామకోటి పీఠం శాఖను ఏర్పాటు చేస్తున్నట్లు శంకర విజయేంద్రసరస్వతి తెలిపారు. గుంటూరుజిల్లా తాడేపల్లి మండలం కొలనుకొండ వద్ద నవంబరు 20వతేదీన కామాక్షీదేవాలయంతోపాటు వేదపాఠశాల నిర్మాణానికి కంచి కామకోటి పీఠాధిపతి జయేంద్ర సరస్వతి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా శంకరవిజయేంద్ర సరస్వతి మాట్లాడుతూ కంచి కామకోటి పీఠం కాంప్లెక్స్ ఏర్పాటు ద్వారా వేద సంస్కృతిని విస్తృత పరుస్తామన్నారు. హోమాలు,పూజలు చేసేందుకు ఇది దోహద పడుతుందని తెలిపారు. ప్రతిజిల్లాలోను ధర్మప్రచార కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు.

అందరూ ఎక్కువ కాలం జీవించాలనుకున్నవారే.కానీ చక్కగా జీవించాలనుకునేవారు అరుదు.

# ఇంట్లో ఈ ఒక్క ఫోటో వుంటే చాలు, సంపద,సుఖసంతోషాలు మీస్వంతమవుతాయట.



కాలం మారింది. వేగంగా పరిగెత్తితే కానీ దేన్నీ అందుకోలేకపోతున్నాం.ఈ వేగంలో మానసిక ప్రశాంతతకు దూరమవుతున్నాం.కుటుంబం,బంధుమిత్రులతో మనస్పర్థలు వచ్చేస్తున్నాయి. ఇలాంటి సమయంలో ఇంట్లో ఈ ఒక్క ఫోటో ఉంటే చాలట. ఇల్లు సిరిసంపదలతో, సుఖసంతోషాలతో తులతూగుతుందని శాస్త్రం చెబుతుంది.అష్టైశ్వర్యాలు ఇంట్లోకి వస్తాయట. పంచముఖ ఆంజనేయస్వామి ఫోటోను ఇంట్లో పెట్టుకుంటే అంతా శుభమే జరుగుతుందట.

***తూర్పుముఖంగా హనుమంతుడు:*** పాపాలను హరించి చిత్తశుద్ధిని కలుగజేస్తాడు.ఆంజనేయస్వామి తూర్పునకు అభిముఖుడై. బాధలను, కష్టాల నుండి రక్షించేవాడు.

***కరాళ ఉగ్ర నరసింహస్వామి:*** శత్రుభయాన్ని పోగొట్టి విజయాన్ని కలుగజేస్తాడు.నరసింహ దక్షిణాభిముఖుడు.దుష్ప్రభావాలనుండి రక్షిస్తాడు.

***పడమర ముఖంగా మహావీర గరుడస్వామి:*** దుష్టప్రభావాలను పోగొట్టి,శరీరానికి కలిగే విషప్రభావాలనుండి రక్షిస్తాడు.గరుడు,పడమర దిక్కువైపు ఆశీనుడై ఆయుర్ధాయ కాలాన్ని పెంపొందించేవాడు.

***ఉత్తరముఖముగా లక్ష్మీవరాహమూర్తి:*** గ్రహ చెడు ప్రభావాలను తప్పించి,అష్టైశ్వర్యాలను కలుగజేస్తాడు.


***వరాహ ఉత్తరాభిముఖుడు:*** మంచి జీవితాన్ని ప్రసాదించువాడు.ఊర్ద్వంగా ఉండే హయగ్రీవస్వామి జ్ఞానాన్ని, జయాన్ని మంచి జీవన సహచరిణి, సంతానాన్ని ప్రసాదిస్తాడు.

ఇక శని,మంగళవారాల్లో ఆంజనేయస్వామి తమలపాకుల మాల,వెన్న సమర్పించిన వారికి సకల సంపదలు చేకూరుతాయి.

రామాయణం ప్రకారం రామరావణ యుద్ధమునందు,రావణుడు మహీరావణుడి సహాయం కోరతాడు. పాతాళానికి అధిపతి మహీరావణుడు. ఆంజనేయుడు ఏర్పాటుచేసిన వాలశయన (తోకతో ఏర్పాటుచేసినది) నుండి రామలక్ష్మణులను మహీరావణుడు విభీషణుడి రూపంలో వచ్చి అపహరిస్తాడు. అది తెలుసుకున్న ఆంజనేయుడు శ్రీరామలక్ష్మణులను వెతకటానికి పాతాళానికి వెళతాడు. పాతాళంలో వివిధ దిక్కులలో ఉన్న 5దీపాలను ఒకేసారి విచ్ఛిన్నం చేస్తే మహీరావణుడు ప్రాణాలు వీడతాడని తెలుసుకున్న పవనుడు పంచముఖ ఆంజనేయస్వామి రూపం దాల్చుతాడు. అందులో ఒక ముఖం ఆంజనేయుడిది కాగా,గరుడ,వరాహ,హయగ్రీవ,నరసింహాదులు కలిసి పంచముఖ అవతారంగా ఏర్పడి ఆ దీపాలను ఒకేసారి విచ్ఛిన్నం చేసి శ్రీరామ, లక్ష్మణులను కాపాడుకుంటారు.




## వికాస మంత్రాలు



### తీరిక వేళల్లో:-

**ప్రతిరోజూ మనం. . .**

ఆలోచించేందుకు సమయాన్ని కేటాయించాలి!అది శక్తికి మూలం.చదవడానికి సమయాన్ని కేటాయించాలి! అది వివేకానికి పునాది.ప్రార్థించేందుకు సమయం కేటాయించాలి! అది మనశ్శాంతికి రహస్యం. శ్రమించేందుకు సమయాన్ని కేటాయించాలి! అది విజయానికి చెల్లించాల్సిన మూల్యం.


మన వెనుక గతం ఉంది. దానినుండి మనం నేర్చుకోవాలి. మన ముందు భవిష్యత్తు ఉంది.దానికోసం సిద్ధం కావాలి. కాని వర్తమానం ఇప్పుడే,ఇక్కడే ఉంది. దానిలో జీవించాలి!

ప్రతీవారిలోనూ ప్రత్యేకత ఉంది. కానీ దాన్ని కనిపెట్టే తీరిక,ఓపికలే ప్రతి ఒక్కరికీ లేవనుకుంటా!

***సూచన:-***

***మనం విశ్రాంతి తీసుకోవలసింది ఎప్పుడంటే- అందుకు మనకు బొత్తిగా సమయం లేనపుడే!!***

**మరణం తర్వాత,స్మరింపబడనివారు జీవించనట్లే.**




# రామాయణంలో వివిధ రకాల పాత్రలు-వాటి విశిష్టత

- శ్రీలక్కరాజు శ్రీనివాసరావు,అద్దంకి.సెల్:9847166751.



## లక్ష్మణుడు

రామాయణంలో శ్రీరాముని నిరంతరం అట్టిపెట్టుకొని అతని సుఖదు:ఖాలకు తోడు నీడగా వుండిన పాత్ర. అన్నదమ్ములను పదానికి చక్కని నిర్వచనము ఇచ్చినవాడు లక్ష్మణుడు.లక్ష్మణుడు సుమిత్రకు జన్మించిన వాడు.కౌసల్యకు శ్రీరాముడు,సుమిత్రకు లక్ష్మణ,శతృఘ్నులు ,కైకకు భరతులు జన్మించారు. సాధారణంగా రామలక్ష్మణులు నొక జట్టుగ,భరత, శతృఘ్నులు మరొక జట్టుగా నియమబద్ధ జీవనం గడిపిరి. తల్లులు వేరైనా తండ్రి ఒకడే. శరీరాలు వేరైనా ఆత్మలు ఒకటే లా ప్రవర్తించారు. మంచి అన్నదమ్ములకు రామలక్ష్మణులు అనే పదాన్ని వాడతారు.చిన్నతనం నుండి ఏ విద్య నేర్చుకున్నా రామలక్ష్మణులు కలసి మెలసి యుండేవారు. ఇద్దరూ శక్తివంతులే. విలువిద్యాపారంగతులే.

విశ్వామిత్రుడు తన యాగ పరిరక్షణార్ధము దశరధుడ్ని రామలక్ష్మణులను పంపమని అర్ధించాడేకాని,భరత శత్రుఘ్నులు కావాలని కోరలేదు. అతడు తపోశాలి.ధనుర్విద్యా ఆచార్యుడు,పైగా భవిష్యత్ దర్శనము తెలిసినవాడు. రాబోవు కాలంలో శ్రీరాముడు ఆకలి,నిద్ర,భయం అన్నది లేకుండా రాక్షస సంహారం చేయవలసి వచ్చునని,ఆయనకి తోడునీడగా లక్ష్మణస్వామి అవసరమని బాగా ఎరిగి ప్రవర్తించినవాడు విశ్వామిత్ర మహర్షి.కౌశిగ యాగము పరిసమాప్తి కావటానికి ముందు వారిరువురకు బల,అతిబల అను విద్యలకు పలురకాలు ఆయుధాలు,అస్త్రశస్త్రాల ప్రయోగ,విరమణ విషయాలు బోధించాడు.తొలిసారి రాలక్ష్మణుల పరాక్రమము ముఖాముఖిగా వెల్లడి చేసెను. రాక్షస సంహారానికి శ్రీకారం చుట్టిన ప్రదేశము సిద్ధాశ్రమము. శ్రీరామ కళ్యాణమునకు శివధనుర్భంగముకు ఘట్టములు తోడయ్యెను.

కైక తన రెండు వరాలు శ్రీరాముడిముందే ప్రకటించినపుడు లక్ష్మణుడు అగ్రహొగ్రుడై తండ్రి నెదిరించి మతి తప్పిన మహారాజు మాటలు ఒక ఆదేశము కాదని వాదించెను. కోపముతో త్రాచుపామువలె కైకపైకి దూక బోయెను. రాముడు తమ్ముడిని వారించి అడవులకు బయలు దేరెను. అంతట లక్ష్మణుడు అన్నగారి ననుసరించుటకై తల్లి అనుజ్ఞ కోరి రాముడి వెంట అవసరము లేకపోయినా అడవులకు వెళ్ళెను. తన భార్య ఊర్మిళను,సంసార బంధాలను సుఖాలను తృణప్రాయుడిగా విసర్జించి పద్నాలుగేళ్ళ రాముడికి తోడుగ ఉండెను.

కష్టకాలములో తోడుండేవాడేనిజమైన బంధువు సఖుడు, మిత్రుడు అన్నట్లు శ్రీరాముడికి అరణ్యవాసములో ఎన్నో రకాలుగ అండదండగ నిలిచెను. అన్నగారి ఆదేశాలను తూచ తప్పకుండా పాటించెను.కొన్ని సందర్భాలలో స్వనిర్ణయాలు కూడా చేసుకొనెను. కుటీరములు,పర్ణశాలలు నిర్మించుటను, ఆహారపదార్ధాల సేకరణను, రాక్షస సంహారములు,నక్షత్రాలకు తోడుండిన ఆకాశంలా రాముడికి నిరంతరం తోడుగ నుండెను.

సీతాపహరణ సమయంలో అన్నగారికిది రాక్షసమాయ అని మారీచుడి కుత్సితాన్ని ముందుగా తెలిపినను-భార్య కోరిక తీర్చాలనే ఉద్దేశ్యముతో మాయలేడి వెంటబడి పోయి,మారీచుడ్ని వధించెను. రాముని వెంట సీతమ్మ,సీతమ్మ వెంట సౌమిత్రి అడుగడున అడవులలో నడిచిరి. కష్టములు,సుఖాలు కంటిరెప్పలా కాచుకొని నడిచెను. సీతాన్వేషణకై రాముడు కనబడిన చెట్టు,పుట్ట,సరస్సుల,జంతువులను,ఈమె పారాడిన ప్రదేశాలు చూసి విచారముతో ప్రశ్నిస్తూ ఒక్కొక్కరి దు:ఖము పెరిగి నేలమీద పొర్లి పొర్లి ఏడ్చెను. అలాంటి వేదనా సమయములో సమయోచితంగాను,ధైర్యముగాను అన్నగారికి అనునయించి, స్వాలంభన వాక్యములను పలుకుచు,ధైర్యపు వచనాలు ఉటంకించుచూ ప్రతిక్షణము ముందుకు నడిపించెను.

కబంధుడు,విరాదుడు,ఖరదూషణాది వేలాది మంది రాక్షసుల దాడి చేసినపుడు ఆయుధం ధరించి ఒక అబేధ్యదుర్గంగా నిలబడెను.సీతాదేవిని మింగపోయిన శూర్పణకు,అయోముఖ అనే మరొక రాక్షస స్త్రీకి ముక్కు,చెవులు కోసెను. శిక్షను వెంటనే అమలు చేయటంలో ఉత్సాహం కలవాడే లక్ష్మణుడు.

కిష్కింధకాండములో సుగ్రీవునితో రాముడి మైత్రి హనుమ మంత్రిత్వము లక్ష్మణుడి చొరవతోనే జరిగెను. వాలిని సంహరించి సుగ్రీవుడిని కిష్కింధ రాజ్యానికి అధిపతిగాజేసెను. గడువు కాలం ముగిసినా సుగ్రీవుడు తన భార్యలతో అందమైన అంత:పురంలో సకల భోగాలతో తులతూగుచూ రామకార్యమును నిర్లక్ష్యం చేసెననెడి తలంపురాగానే రామ కార్యమును నిర్లక్ష్యం చేసెననెడి తలంపు రాగానే అన్నగారి తరపున కిష్కింధకేగి సుగ్రీవుడి బుద్ధిని సక్రమ మార్గంలో పెట్టెను. సీతాన్వేషణకై వానరులను సమాయత్తం చేయించెను.

యుద్ధకాండ అడుగడుగున లక్ష్మణుని పౌరుష ప్రతాపాగ్నులు కన్పించును. యుద్ధం మొదలైన తొలి రోజులలోనే ఇంద్రజిత్ ప్రయోగించిన నాగాశ్రములచే రామలక్ష్మణులు నిర్వీర్యులైపోయిరి.స్పృహ కోల్పోయిరి.రాముడు బలవంతుడు గనుక కొంత సమయానికే

మిగతాప్రక్క పేజీలో . . .

24వ పేజీ తరువాయి . . .



తేరుకొనెను. తమ్ముడు లక్ష్మణుడు తేరు కొనక పోవటంతో చాలా విచారపడెను. ఈ యుద్ధము జేయుటకు అనవసరమని, ఇంటికి తిరిగి వెళితే తన పినతల్లి సుమిత్ర నా బిడ్డ ఎక్కడని ప్రశ్నిస్తే ఏ సమాధానము చెప్పగలనని ఆవేదనపడెను.కానీ ఆ పాశబంధాలను గరుత్మంతుడి ద్వారా తెగిపోతే, పునర్జీవుడై తిరిగి యుద్ధం చేసెను.

లక్ష్మణుడు మరొకసారి యుద్ధరంగంలో మూర్ఛితుడై నపుడు అతని కొరకు బాధపడెను. హనుమంతుడు సంజీవన పర్వతం తేగా, జాంబవంతుడు ఆ మూలికతో లక్ష్మణునికి వైద్యం చేసి ప్రాణాలు కాపాడెను. రాక్షస వీరులెందరితో తెగటార్చటంలో విరోచితంగా పోరాడెను. రావణుడికి కుడి భుజము వంటివాడు. మాయా యుద్ధము ఇంద్రజిత్‌ను రణరంగంలో పోరాడి సంహరించెను. రాక్షస ప్రముఖులు సంహరించడంలో ప్రముఖ పాత్ర వహించెను.

రావణ సంహారానంతరం సీతను లంకానగరం నుండి పరిశుద్ధరాలగునట్లు మంగళస్నానములు చేయించి, నానా విధ అలంకరములతో అలంకరించి మేళాలతో విభీషణుడి పరివారం తీసుకొని వచ్చిరి. అందరు జూచుచుండగా సీతను నీ ఇష్టం వచ్చినచోటుకు వెళ్ళవచ్చునని,శీలపరీక్ష పెట్టెను. అంతట ఆ మహాసాధ్వి అగ్నిప్రవేశం చేయటానికి నిర్ణయించుకొని,యజ్ఞ గుండం ఏర్పాటు చేయమని లక్ష్మణుని కోరెను. అప్పుడు వదిన గారి సుగుణములకి కఠిన పరీక్ష కదాయని తల్లడిల్లి అన్నగారి ఆజ్ఞ పాలించెను. అగ్నిపునీతమై సీతామాత వెలికి రాగా అగ్ని, ఇంద్రుడు,బ్రహ్మాది దేవతలు సీతాదేవి శీలమును శ్లాఘించి రాముడిని స్వీకరించమని కోరిరి. లోకాపవాదానికి నేనిలా చేసానే కానీ,సీత మీద నమ్మకం లేక కాదని ఆనందభాష్పాలతో ఆమెను తన పట్టపురాణిగా స్వీకరించి,తక్షణమే అయోధ్య నగరమునకు వెళ్ళటానికి పుష్పక విమానమధిరోహించి భరతుడిని చేరి,ఆతని వ్రతదీక్షను విరమింపజేసెను. వనవాస కాల సమయమున పద్నాలుగు సంవత్సరములు తన భార్య, ఊర్మిళను విస్మరించి రాముని వెంటనే వున్న త్యాగశీలుడి పాత్ర లక్ష్మణుడి పాత్ర.

ఉత్తరకాండ రామాయణంలో ప్రజలవాక్యంగా ప్రభువు శ్రీరాముడు భావించి,మళ్ళీ సీతమ్మకు వనవాస శిక్షను విధించెను. నిండుచూలాలియగు ఆమె ఇంతకు పూర్వం కోరిన వరం మేరకు ఋషుల వాటికలతో విడిచి రమ్మని లక్ష్మణుడిని ఆదేశించెను.

ఇన్నాళ్ళు సీతమ్మ వదిన అరణ్యావాసములో తన కష్టాలు, అశోకవనములో పడిన ఇడుములు చాలవన్నట్లు మళ్ళీ వనవాసమునకు పంపుట నీకిది న్యాయమా తండ్రీ! అని అన్నగారిని ప్రశ్నించెను. అయినా అన్నగారి మాట మీరక,జారక సీతను గంగానదీ పరివాహక ప్రాంతంలోనికి వాల్మీకి మహర్షి ఆశ్రమ ప్రదేశములో విడిచి వచ్చునపుడు పడిన వేదన వర్ణాతీతం.

అశ్వమేథ యాగం చేసినపుడు కోసలదేశ యాగాశ్వ రక్షకుడిగా లక్ష్మణుడు వెళ్ళి లవకుశలతో యుద్ధం చేసెను. అయోధ్య నగర సామ్రాజ్య పరిరక్షణలోను, శ్రీరాముని ఆజ్ఞాపాలనలలో నిరంతరం తోడునీడగా యున్న పాత్ర లక్ష్మణుడు పాత్ర. వీరము, క్రోధము, ఆవేశము గల పాత్ర. చిరస్మరణీయు పాత్ర. ఇద్దరు అన్నదమ్ముల అన్యోన్యాను రాగానికి చిహ్నాము లక్ష్మణుని పాత్ర.

మిగతావచ్చే సంచికలో . . .

యజ్ఞోపవీతం పత్రిక
ప్రతి బ్రాహ్మణుని హృదయ స్పందన!
ప్రతి బ్రాహ్మణుడు ఈ పత్రిక ద్వారా లబ్ది పొందాలి!!

**యజ్ఞోపవీతం పత్రిక**
**ఉన్న ఇంట**
**సకల సౌభాగ్యాలే !**


**చందాదరులకు గమనిక: ప్రతినెలా 20వతేదీలోగా మీకు "యజ్ఞోపవీతం"పత్రిక అందనట్లయితే 20-30లోగా మీరు మీచందానెంబరు తెలుపుతూ, సెల్:9966250595కు యస్.యం.యస్.తెలపండి!**

**యజ్ఞోపవీతం చేతపట్టి బ్రాహ్మణుడిగా**
**గర్వపడండి!**
**బ్రాహ్మణ కార్పోరేషన్ సేవలను**
**వినియోగించుకొని**
**తలెత్తుకు జీవించండి!**
**తోటి బ్రాహ్మణునికి సహాయపడండి!!**

# సోదరి బృందంతో కృష్ణవేణి

-శ్రీముళ్ళపూడి పాండురంగ సాయినాథ్,శ్రీమున్నలూరి బోస్,

*గత సంచిక తరువాయి. . .*



ఒక సోమవతి అమావాస్యనాడు నర్మదా స్నానానికి వెళదామని గజానన్ మహరాజ్‌ను నలుగురు భక్తులు కోరారు. నర్మద ఎక్కడ లేదు? ఇదే నర్మదా అన్నారు షేగాం లోని నూతిలోని నీటిని చూపిస్తూ. భక్తులు ఆయనపై వత్తిడి తెచ్చారు. ఇక ప్రయాణం తప్పలేదు. ఓంకారేశ్వరుని,నర్మదను సేవించి తిరుగు ప్రయాణంలో నరద్మానదిని నావపై వారందరూ దాటుతున్నారు. నదిమధ్యలో నావకు చిల్లుపడి నీరు నావలోనికి వచ్చేస్తుంటే ఆ భక్తులు బయపడి గజానన్ మహారాజ్‌ను ప్రార్థించారు. గజాననుడు యాత్రను ఎందుకు వద్దన్నారో ఆ భక్తులకు అప్పుడు అర్థమైంది. గజాననులు **నర్మదాస్తవం** చేశారు. భక్తులు చేతులుజోడించి నిలబడ్డారు. నావలోని నీరంతా మళ్ళీ నదిలోనికి వెళ్ళిపోయింది. అకస్మాత్తుగా ఒక జాలరి స్త్రీ తడిసిన బట్టలతో నావను నెట్టుకుంటూ తీరానికి చేరింది. ఆ భక్తులు **"అమ్మా! మీరు మమ్మల్ని రక్షించారు. నేను కొత్త వస్త్రాలను కొని తెస్తాను.మీరెవరు?"** అని ప్రశ్నించారు ఆమె. ఆ జాలరి **"నేను ఓంకార జాలరి కూతుర్ని, నాపేరు నర్మద.తడిసిన వస్త్రం కట్టుకోవడం నాకు అలవాటే. నేనెప్పుడూ తడిసే వుంటాను. ఈ జలమే నా అసలైన రూపం"** అని పలికి గజాననులకు నమస్కరించి క్షణాలలో మాయమయ్యింది. సందేహం తీరని భక్తులు ఆ జాలరి ఎవరని గజాననులను అడిగారు.**"ఓంకార జాలరే,ఓంకారేశ్వరుడు. ఆమె తానెవరో చెప్పింది కదా! ఆమే నర్మదాదేవి. ఆమెకు జయ జయధ్వనాలు చేయండి"** అన్నాడు గజాననుడు.

సత్పురుషుల పిలుపుకై, సత్పురుషుల సేవకై సదా నిరీక్షిస్తుంటారు నదీమ తల్లులు!.

## ఇది కర్తవ్యం:-

ఆనంద మోహన్ ఆలోచనలు ఆధ్యాత్మికం వైపు మరలాయి. ఒకసారి ఆయనకు గంగానది తీరంలోని ఋషేకేష్‌ను దర్శించి,స్నానం చేయాలని సంకల్పం కలిగింది .నదిలో మూడు మునకలు వేయడానికి ఆయన దిగాడు. రెండు మునకలు పూర్తి చేశాడు. ఇక మూడో మునక పూర్తిచేయగానే ఆయన చేతిలోనికి తాళపత్రాలలో లిఖించబడిన భగవద్గీత వచ్చింది. ఆది నా కర్తవ్యదీక్ష అని అనుకున్నాడు ఆనంద మోహన్.ఆ రక్షను గంగ ఇచ్చింది. ఆయన అనేక గీతాయజ్ఞాలను నిర్వహించాడు. ఆయన రచించినది గీతామకరందం. ఆయన ఎవరో కాదు శ్రీవిద్యా ప్రకాశానంద గిరి.

## మోగించు మా వీణను:-

ముత్తుస్వామి దీక్షితులు తన గురువైన చిదంబరనాథ యోగితో కాశీకి వెళ్ళి గురువును సేవించాడు. గురువు సంతృప్తి చెందారు. ఇక తిరుగు ప్రయాణం చేయాలి. గురువుగారు ముత్తుస్వామి దీక్షితులను గంగలో మూడు అడుగులు వేసిన తరువాత ఏమి జరిగిందో చెప్పమని అడిగాడు.గురువు ఆజ్ఞ ప్రకారం గంగలో మొదటి రెండు అడుగులు వేసి, మూడవ అడుగు వేశాడు. అదే గురువుగారు వేయమన్న మూడవ అడుగు. గంగా ప్రవాహం నుండి ఒక వీణ ఆయన చేతిలోనికి వచ్చింది. దానిపై రామ్ అని లిఖించబడింది. ఈ సంగతి గురువుకు చెప్పాడు. వీణను చూపాడు. ఇది ప్రసాదము,సద్గురు ప్రసాదము కూడా. కర్ణాటక సంగీత త్రయములో ఒకరైనారు ముత్తుస్వామి.

## తుకారాం:

తుకారాం ఎన్నో అవంగాలను వ్రాశాడు. ఆ అవంగాలు వైదీక ధర్మానికి విరుద్ధంగా ఉన్నాయని వాటిని రాయితో కట్టి ఇంద్రాయణి నదిలోనికి విసరాలని తీర్మానించారు పెద్దలు. తాను వ్రాసిన అవంగాలకు గుడ్డను కట్టి దానిపై రాతిపలకును ఉంచి,ఇంద్రాయణిలో పారేశాడు. తుకారాం తన జీవిత సర్వస్వం పోయిందని నిద్రాహారాలు మానాడు. అలా 12రోజులు గడిపాడు. 13వ రోజు అందరూ చూస్తుండగా అవంగాల మూట ఏ మాత్రం తడవకుండా ఒడ్డుకు వచ్చింది. దానికి కట్టిన అవంగాల మూట మునగకుండా,తాటాకు కట్టి తడవకుండా ఈ 12 రోజులు ఎలా ఉన్నాయి? ఎలా ఒడ్డుకు చేరాయి? అన్నది ఇంద్రాయణి మాతకి తెలుసు. భగవంతుని ప్రసాదం నీళ్ళపాలు కానివ్వ లేదు ఇంద్రాయణీ దేవి.




## సాహిత్యపు కెరటాలు:

ఒకసారి షిరిడీ సాయిబాబా వద్దకు కాకాసాహెబ్ దీక్షిత్ అనే భక్తుడు వచ్చి ఏ గ్రంథాన్ని పారాయణ చేయాలో తెలుపమని కోరాడు. నీవు ఏక్‌నాథ్ బృందావనమే చదువు అన్నారు. కాకాతో సాయి అటువంటి గ్రంథమే ఏకనాథుడు రచించలేదని అన్నారు భక్తులు. కాకాతో అయితే సాయిని మరలా ఈ విషయమై కాకా ప్రశ్నించలేదు.

కాకా ఏకనాథ భాగవత పారాయణ ప్రారంభించాడు.దాదాపు అది చివరలో ఉన్నాడు. అక్కడ ఏకాదశ స్కంధం కాదు. 31 అంతస్థుల

మిగతా ప్రక్కపేజీలో. . .

26వ పేజీ తరువాయి . ..




బృందావనమే అనే ఒకస్తోత్రం వంటి వని చదివాడు కాక. అపుడు కాకాకు అర్ధమయ్యింది. ఎందుకు ఏకనాథ బృందావనాన్ని చదవమని సాయి ఆదే శించారో? ఇది 38,798 ఓ.వి లు వున్న మహాగ్రంథాలు ఏకనాథుడు గోదావరీ తీరాన వున్న పైఠాన్‌లో దీని రచన ప్రారంభించాడు. అది మరాఠీ భాషలో ఉన్నవి. తాను వ్రాసిన భాగవతాన్ని ఎప్పటికప్పుడు గుమిగూడి ఉండే భక్త బృందానికి వినిపించే వాడు ఆయన. ఈ వార్త కాశీ నగరం చేరింది. కాశీ నగరంలోని సంస్కృత విద్యపీఠ అధిష్టాన వర్గం భగ్గుమన్నది. వారు కోపోద్రిక్తులై ప్రాకృతంలో ఇటువంటి గ్రంథాన్ని రచించడం. అనువాదం కొనసాగించడం దోషమని అన్నారు. మరాఠీ భాషలో రచించిన ఆ గ్రంథంతో కాశీకి రమ్మని ఆజ్ఞాపించారు పండితులు. అలాగే వెళ్ళాడు ఏకనాథుడు. అతడు అనువదించిన భాగవత గ్రంథం ప్రతిని జనులు చూస్తుండగా గంగానదిలో పారేయాలని పండితుల తీర్పు ఈశ్వరేచ్ఛ ఇలా ఉంది కాబోలు అని అనుకు న్నాడు ఏకనాథుడు. ఆ గ్రంథాన్ని గంగకు సమర్పించాడు, నమస్కరించాడు.

పరమ పావని గంగాదేవి అందరూ చూస్తుండగా“ **ఏకనాథా! ఈనాడెంతో సుదినం.నీవు రచించిన భాగవత గ్రంథ రాజం నాలో గ్రుంకులిడి నన్ను అమితానంద పరిచింది. ఈ అవనిలో సూర్యచంద్రులు ఉన్నంత వరకు ఈ పవిత్ర గ్రంథం శోభిల్లుతుంది** అని ఆ గ్రంథాన్ని గంగామాత ఏకనాథునికి ఇచ్చింది. అందరూ హర్షధ్వానాలు చేశారు.

గోదావరీ తీరంలోని పైఠాన్‌లోని భాగవత రచనకు ఉపక్రమించిన ఏకనాథుడు వారణాశిలోని మణికర్ణికా మహా తీరంలో పంచముద్ర అనే పేరు గల పీఠంలో సంపూర్తి గావిం చాడు. ఇది విశేషమే.గోదావరి,గంగలు ఒకటే కదా! కావ్య ఆరంభం ఒకచోట,సంపూర్తి వేరొకచోట జరిగాయి. అంతేకాక ఆ రచన మహత్తును గంగాదేవియే చూపింది.

తుకారాముని అవంగాలను గోదావరి, ఏకనాథ భాగ వతాన్ని గంగ ముముక్షువులకు తిరిగి ఇచ్చివేసి జ్ఞాన బిక్షను ప్రసాదించాయి. భగవాన్ శ్రీరమణమహర్షిని కావ్యకంఠ వాశిష్ట గణపతి మునిని తెలియని తెలుగువారు ఉండరు. అయితే బ్రాహ్మణ స్వామిగా పేరొందిన రమణులకు భగవాన్ రమణ మహర్షి అన్న నామధేయాన్ని కావ్యకంఠులవారే ఏర్పరిచారు. కావ్యకంఠులవారే రమణులను వీరిని భగవాన్ అనియే సంబోధింపవలె. మీరందరూ రమణ నామస్మరణంచే ధన్యులగు దురు గాక! ఇందులకు మనకు సహాయమగుటకు ఈ క్షేత్ర దైవమైన సహాయ తల్లిని ప్రార్ధించుము అని ఒక పర్యాయం పలికారు. బ్రాహ్మణ స్వామి లేదా చిన్న స్వామిని భగవానునిగా చేసినది కావ్యకంఠులే. రమణులు కావ్యకంఠ గణపతి మునిని నాయనా! అనేవారు. నాయనా నామముతోనే గణ పతిముని సుప్రసిద్ధులు.



ఒకసారి గణపతి మునులు దేవీస్తవ రూపంలో ఉమాసహస్రాన్ని 20రోజులలో రచిస్తానని గడువులోపల పూర్తికాకున్న పక్షంలో గ్రంథాన్ని చింపివేస్తానని శపథం చేశారు.గ్రంథరచన వేగంగా సాగింది. కొన్నిరోజుల తర్వాత కావ్య కంఠుల కుడిచేతి బొటనవ్రేలుపై గెరుచుట్టువంటిది ఏర్పడి రచనకు ఆటంకం కలిగింది. అప్పటికి 750 శ్లోకాలు పూర్తయ్యాయి. ఇంకా 250మిగిలున్నాయి. అదే చివరి రోజు. ఆ రాత్రి ఆయన అయిదుగురు లేఖకులను ఏర్పరచుకుని అసువుగా శ్లోకాలను చెప్పసాగారు. నాయన వెనుకనే భగవాన్ రమణులు కూర్చొని ఉన్నారు. చివరి శ్లోకం పూర్తయ్యింది. భగవాన్ రమణులు**“నాచే చెప్పబడినదంతయూ రాసి కొంటిరా?”**అని ప్రశ్నించారు. నాయనా సంతోషంతో చిత్తం అట్లే గ్రహించి గ్రంథమును ముగించితిని అన్నారు. ఆ ఉమాసహస్రం పూర్తిఅవడం భగవాన్ రమణుల అనుగ్రహమే అనుకున్నారు నాయన.

ఒకసారి కావ్యకంఠులవారు తన రచనతో పడేవీడు చేరారు. రేణుకా దేవి క్షేత్రమే పడేవీడు. అక్కడ కుండలిని అను నది ప్రవహి స్తున్నది. ఆయన అంటే గిట్టనివారు ఆయన యువకులను మంత్రదీక్ష లిచ్చి,ప్రభుత్వంపై తిరుగుబాటు తెస్తున్నారని,ఉమాసహస్రంలో ఆ తిరుగుబాటు భావాలు ఉన్నాయని వదంతిని లేపసాగారు. ప్రభుత్వం ఈ వదంతిని నమ్మింది.

పోలీసులు,అధికారులు విచారించడానికి వచ్చారు. కావ్య కంఠ గణపతి మునివారు ఏదో నెపంతో దానిలో తిరుగుబాటు భావా లు ఉన్నాయని చెప్పే అవకాశం ఉందని భావించారు. ఆయన కను సైగ చేయగా శిష్యులు ఉమాసహస్ర కావ్యాన్ని కుండలినీ నదీ తీరంలో ఒకచోట దాచారు. ఆ పోలీసులు,అధికారులు కావ్యకంఠులని నిర్దోషిగా భావించి వెళ్ళిపోయారు.

ఆ రాత్రి కుండలినీ నదికి వరద వచ్చి గ్రంథం కొట్టుక పో యింది. కావ్యకంఠుల వారు విచారించలేదు. కుండలినీ నది తన గర్భమున ఆ గ్రంథాన్ని భద్రపర్చుకుంది అని అన్నారు.ఉమాసహస్ర కావ్యం ఆ నదీమతల్లికి ఇష్టమైనట్లున్నది. కావ్యకంఠులవారు ఆ ఉమాసహస్రాన్ని మరలా రచింపగలనని రమణులకు సందేశం కూడా పంపారు. ఆ ఉమాసహస్రం రచించి శ్రీరమణులకు సమర్పించారు గణపతి ముని.నదీనదాలన్నీ ఆరాధ్యదేవతలే. అంతేకాదు,ఆ నదులు మాతృ స్వరూపాలు కూడా.

*ఇంకావుంది.*

*మిగతా వచ్చే మాసంలో . . .*



# పురాణ మీమాంస

శ్రీ కప్పగంతుల సుబ్బరామ సోమయాజులు సిద్ధాంతి,
సెల్ : 9848520336.

*గత సంచిక తరువాయి . ..*

ప్రశ్న: *స్వరములు అనగా ఏమి?*

**జవాబు:** వివిధ శాస్త్రములలో వేరువేరుగా దీన్ని గూర్చిచెప్పబడ్డాయి. ఉదాహరణకు సంగీతంలో సప్త స్వరములు అనే పేరుతో **"సరిగమ పదని"** లను చెబుతారు. వేదంలో పలుకుబడికి సంబంధించి స్వరం అంటారు. అనుదాత్త,ఉదాత్త పరితరములు అనేవి స్వరమునకు సంబంధించిన విశేషములు. పలుకుబడి ప్రధానంగా ఉన్నది వేదం. దానికి శబ్దం,స్వరం,విశేషం.వ్యాకరణ శాస్త్రంలో **"అచ స్వరా:"** అని సూత్రం అనగా అచ్చులు స్వరముగా చెప్పబడ్డాయి.

ప్రశ్న: *నివేదన గురించి పాటించవలసిన నియమములు-*

**జవాబు:** ఇది తెలుసుకొనేటప్పుడు మనం పూర్వం నుండి మన పెద్దలు ఆచరించిన కొన్ని ఆచారాలు మనం తెలుసుకోవాలి. అవి. **1.**నివేదన చేసిన ఏ పదార్ధమైనా ప్రసాదమవుతుంది.అటువంటి ప్రసాదం పారవేయకూడదు.పని వారికి ఇవ్వవలసివస్తే, వారికి కూడా **"విస్తరి"**వేసి వడ్డించి తినిపించాలి.అంతేకానీ ఆ పదార్ధం పారవేస్తే,అవమానం చేసినట్లవుతుంది.అందుకే నివేదన చేయు పదార్ధం వేరేగా ఒక పళ్ళెంలోకి తీసి నివేదన చేయాలి.అది లఘువుగా ఉంటుంది. కాబట్టి పారవేయు అవకాశం ఉండదు. **2.** నివేదన చేసిన పాత్ర **"దేవుడికి సంబంధించిన వస్తువు"** అవుతుంది. దేవుడికి సంబంధించిన ఏ వస్తువులైనా పనివారికి ఇచ్చి శుభ్రం చేయిస్తే అష్టైశ్వర్యాలులో ఏదో ఒక ఐశ్వర్య లోపం కలుగుతుంది. **3.** ఈ దృష్ట్యా వండిన పాత్రలలో ప్రత్యక్షంగా నివేదన చేయడం పనికి రాదు. **4.**వండిన గిన్నెలో నుండి వేరే పళ్ళెంలోనికి తీసి,నివేదన చేసిన పదార్ధం ఇంటిలోనివారు ప్రధానంగా యజమాని తినడం అనేది ఒక ఆచారంగా ఏర్పాటు చేశారు. అందుకే అందరూ భోజనం చేయునపుడు వారి వారి పాత్రలలోని పదార్ధములు నివేదన చేయడం ముఖ్యం. దేవునికి నివేదన చేయని పదార్ధం భుజింపరాదు. ఈవిషయాల ఆధారంగానే ఇంటిలో పాత్రలు శుభ్రంచేయువారికి ఎంగిలి వస్తువులు కడుగుటకు వేయుట నిషేదమని,ఎంగిలి పాత్రలు వెంటనే శుభ్రం చేయకపోతే ఆఇంట లక్ష్మీ ఆగ్రహం రాగలదని కనీసం ఎంగిలి పాత్రలు వెంటనే కడగాలని చెబుతారు. ఇలా దేవుని పాత్రలు,నివేదన పాత్రలు,ఎంగిలి పాత్రలు ఒకచోట ఉంచకూడదన్న విషయంగా ఇంత కట్టడిచేశారు.అన్నీ కూడా శాస్త్రాల ఆధారంగా చేసుకుని చెప్పినవే.

ప్రశ్న: *సంఘంలో మనం చేస్తున్న పొరపాటులు ఏమిటి?*

**జవాబు:** చాలా చేస్తున్నాం. ఉదాహరణకు కవర్లమీద,సంచులమీద, బిల్లుపుస్తకాల మీద అన్నిటిమీద దేవుని బొమ్మలు వేస్తున్నాం. అవసరం తీరిపోగానే ఆ బొమ్మలు ఎక్కడికి వెళుతున్నాయి. చెత్తలోకి వెళుతున్నాయి.మరి మనమే స్వయంగా దేవుడి బొమ్మలు చెత్తలో వేయు అవకాశం ఖండించడం లేదు కదా! అలాగే దేవుడి తలలు నరికినట్లుగా దేవతల శిరస్సులు మాత్రమే పూజలో పెట్టుకోవడం **ఉదాహరణకు:** మొండెంవరకే ఉన్న వేంకటేశ్వరస్వామి బొమ్మ, కేవలం గణపతి తలకాయ బొమ్మ పూజలోపెట్టి పూజిస్తున్నాం అలాగే ఎన్నో రకాలైన తప్పులు మనం చేస్తున్నాము.

ప్రశ్న: *గాయత్రి చేయకున్నా,ఇతర పూజలు చేయరాదా?*

**జవాబు:** గాయత్రి అనుష్ఠాన అధికారం ఉన్నవారు. గాయత్రీ జపం చేయకుండా ఇక ఏ ఇతర జప,దాన. హోమాది కర్మలు చేసినా అవి నిష్ప్రయోజనమే. నేటి ఆధ్యాత్మిక గురువు ఈ విషయం ఎరిగిప్రచారం చేయడం లేదు.పురాణాలలో గాయత్రీ మహిమ చాలా చెప్పబడినది.మూడు కాలములలోను ఎక్కడ వున్ననూ గాయత్రి విధిగా చేయవలెను.

*'నగాయత్ర్యా: పరంమంత్రం నమాతు: పరదైవతం।*

ప్రశ్న: *దేవాలయానికి,మందిరానికి తేడా ఏమిటి?*

**జవాబు:** దేవాలయమునకు సంబంధించిన నియమములను కొన్నింటిని ఆచారములతోను,కొన్నింటిని సామాజిక నియములతోను,వైద్యవిజ్ఞాన నియమములతోను నిర్ణయించారు. ఈనియమాలు ఎన్నో వైజ్ఞానిక విశేషాలతో ఏర్పరచినవి.శ్రీమద్ భాగవతంలో శ్రీకృష్ణుడు ఉద్ధవుడికి బోధించిన ఆగమ శాస్త్రం, మత్స్య పురాణం,అగ్ని పురాణాలలో ఆగమ శాస్త్రముల దృష్ట్యా మహర్షులు ఇంకా ఎన్నో విశేషాలు ఇచ్చారు.దేవాలయ నియమాలకు ప్రధాన ఆధారం ఆగమ శాస్త్రం. ఈ ఆగమ శాస్త్రంలో పాంచరాత్ర ఆగమము,వైఖానస ఆగమం,శైవా(స్మార్త) గమం, మూడు ప్రధానమైనవి. ఆగమ శాస్త్రంలో ఆలయ నిర్మాణ నిర్వహణ విశేషాలు చెప్పబడ్డాయి. ఆలయమునకు ధ్వజం,గోపురం,యాత్రం,వాహనం ఉంటాయి. మందిరానికి ఉండవు.

ప్రశ్న: *విగ్రహారాధన ఎందుకు?*

**జవాబు: ఆలయాలు ఎందుకు "చిన్మయస్య అద్వితీయస్య, నిష్కలస్య, అశరీరిణ: ఉపాసకానాం కార్యాణాం బ్రహ్మణో రూపకల్పనా"** అని భాగవతంలో శ్రీకృష్ణ ఉవాచ. విగ్రహారాధన ఎందుకు అనే విషయంలో చిన్మయం,అద్వితీయం,నిష్కళం అయిన పరమాత్మను ఉపాసకులకు,కార్యసిద్ధి కొరకు బ్రహ్మగారు విగ్రహాలుగా రూపొందించారు. అశరీరమైన పరమాత్మకు వివిధ రూపాలను ఉపాసకుల సౌలభ్యంకోసం రూపకల్పన చేయబడినది.

**మిగతా వచ్చే సంచికలో. ..**

## విద్యా,ఉద్యోగ సమాచారం

### ఆంధ్రప్రదేశ్‌లో...

**ఏ.**పి.పి.యస్.సిలో భేటీలో నిర్ణయాలు: గ్రూప్-2పోస్టుల భర్తీకి ఇటీవల నోటిఫికేషన్‌ను విడుదలచేసిన ఏ.పి.పి.యస్.సి,ఇపుడు మిగిలిన నోటిఫికేషన్లపై దృష్టిసారించింది. అన్ని నోటిఫికేషన్లను డిసెంబరులోగా విడుదలచేయాలని నిర్ణయించింది.6నెలలోగా అన్ని రిక్రూట్‌మెంట్లు పూర్తిచేయాలని సంకల్పించింది. ఇందులో **గ్రూప్ -1సర్వీసెస్-94పోస్టులు,క్యారీఫార్వర్డ్ కలిపి మొత్తం 1054 పంచాయితీ కార్యదర్శుల పోస్టులతో కూడిన గ్రూప్-3నోటిఫికేషన్లు ఉన్నాయి.** అలాగే మెడికల్‌పోస్టులతో సహా ఇతర నోటిఫికేషన్లు ఉన్నాయి.గ్రూప్-1 సర్వీసెస్ ఖాళీపోస్టులకు సంబంధించి సోషల్ వెల్ఫేర్,సి.సి.యల్.ఏ. డిపార్టుమెంట్ల నుంచి ఇంకా ఇండెంట్లు రాకపోవడం వల్లే నోటిఫికేషన్ల ఆలశ్యం అవుతుందని తెలిపారు.వైద్యశాఖ నుండి ఖాళీపోస్టుల సమాచారం తీసుకొని దాదాపు 200పోస్టుల భర్తీకి విడిగా నోటిఫికేషన్ వేయాలని నిర్ణయించారు.1999 గ్రూప్-2,సర్వీసెస్ ప్రొవిజనల్ సెలక్షన్ జాబితాను 10రోజులలో సిద్ధం చేయాలని నిర్ణయించారు.మొత్తం 1084పోస్టు భర్తీకి దాదాపు 2,500మంది అభ్యర్థులతో తాజాగా గతంలో రాతపరీక్ష,ఇంటర్వ్యూలలో అభ్యర్థులు సాధించిన మార్కులను బట్టి రివైజ్డ్ జాబితాను రూపొందించింది. తమకు ఎగ్జిక్యూటివ్ పోస్టులు వద్దంటూ సెక్రటరేట్ లో పనిచేస్తున్న 32మంది తాజాగా సుప్రీంకోర్టుకు వెళ్ళి సానుకూల ఉత్తర్వులు పొందారు.అందువల్ల ఆయా అభ్యర్థుల విషయంలో సుప్రీకోర్టు ఆదేశాలను అమలుచేయాలని ఆతర్వాత సుమారు 60మంది అభ్యర్థులు తమకు కూడా ఆప్షన్ ఇవ్వాలని ఏ.పి.పి.యస్‌ని కోరారు.అయితే ఆ అభ్యర్థనను ప్రొవిజనల్ సెలక్షన్‌లిస్టు తయారీయ సందర్భంలో పరిగణనలోనికి తీసుకోరాదని కమీషనర్‌భేటీలో నిర్ణయం తీసుకున్నారు. విభజనకు ముందు ఏ.పి.పి.యస్‌కి మొత్తం 445పోస్టులు ఉన్నాయి,కానీ ప్రస్తుతం 150మంది రెగ్యులర్ సిబ్బందే ఉన్నారు. కనీసం 50మందిని ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికపై తీసుకొనేందుకు ప్రభుత్వాన్ని కోరాలని కమీషనర్ నిర్ణయం తీసుకున్నది.

### కేంద్రప్రభుత్వ నోటిఫికేషన్లు

**ఆర్.ఆర్.బి** నుండి 23వేల801 అసిస్టెంట్ లోకో పైలెట్,టెక్నీషియన్స్ పోస్టులకు నోటిఫికేషన్ డిసెంబరులో వెలువడనున్నది.

**ఐ.డి.బీఐ బ్యాంక్‌**లో 500ఉద్యోగాలకు నోటిఫికేషన్ వెలువడింది. అసిస్టెంట్ మేనేజర్-గ్రేడ్-ఏ,, రాతపరీక్ష జనవరి-4వతేది,ఆన్‌లైన్ ద్వారా రాతపరీక్ష,

**నైవేలి లిగ్నైట్‌లో** 365 పోస్టులు,మొత్తం కాళీలు-385,టెక్నీషియన్ ఖాళీలు-200,/ఇంజనీరింగ్‌వారు ఇ.ఇ.ఇ,మెకానికల్, ఎలక్ట్రికల్,కెమికల్,మైనింగ్,ఇ.సి.ఇ,ఎలక్ట్రానిక్ అండ్ కమ్యునికేషన్ ఇంజనీరింగ్ వారు అర్హులే.అర్హత: జనవరి14-2017 తరువాత కనీసం 55శాతం మార్కులతో సంబబందజత విభాగాంలో ఇంజనీరింగ్ విభాగంలో ఇంజనీరింగ్ డిప్లొమా పూర్తి చేసి ఉండాలి.

**నొయిడా మెట్రో రైల్‌లో** 745ఖాళీలు,స్టేషన్ కంట్రోలర్,జూనియర్ ఇంజనీర్,ఆన్‌లైన్ దరకాస్తుకు: డిసెంబర్-15వరకు.

ఎన్‌టీ..ఈసీలో 117 ట్రైనీ పోస్టులు,రాతపరీక్ష: జనవరి-22వతేది.

**ఎన్ఎఫ్‌సీలో స్పెషల్ రిక్రూట్‌మెంట్**-పోస్టులు-5,డిగ్రీ క్వాలిఫికేషన్,

**విశాఖ నావల్ డాక్ యార్డ్‌లో** 260అప్రెంటీస్ పోస్టులు: రాతపరీక్ష: ఫిబ్రవరి-1-2017,అర్హత: 10వతరగతిలో 50శాతం మార్కులు,35శాతం మార్కులు ఐ.టి.ఐలో ఉండాలి.

**ఎయిర్‌పోర్స్ అథారిటి ఆఫ్ ఇండియాలో** 682పోస్టుటు,అర్హత: బి.టెక్/బి.ఇ, వయసు: డిసెంర్ 31నాటికి కనీసం-18ఏళ్ళ వయసు దాటాలి.

**యూనియన్ పబ్లిక్ కమీషన్ కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్** -463పోస్టులు,పురుషులు మాత్రమే దరకాస్తుచేసుకోవాలి.డిగ్రి క్వాలిఫికేషన్ ఉండాలి.1994జనవరి2నుంచి 199 జనవరి 1వతేదీ మధ్యలో జన్మించి ఉండాలి.

**ఎయిమ్స్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు:** 692,జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీలో డిగ్రి/డిప్లొమా ఉండాలి.18-30ఏళ్ళవాళ్ళు అర్హులే.రాతపరీక్ష:జనవరి-22వతేది,దరఖాస్తులకు చివరి తేది: డిసెంబర్-9,ఆన్‌లైన్ దరఖాస్తులో పంపాలి.

### తెలంగాణాలో...

ప్రస్తుతం తెలంగాణాలో ఏనోటిఫికేషన్లు జారీచేయలేదు.



మహిళా పేజి

# మార్గశిర లక్ష్మీ వ్రతం



## ఐశ్వర్యప్రదమైన మార్గశిర లక్ష్మీ (గురువార వ్రతం)



పూర్వం ఈ వ్రతాన్ని శ్రీకృష్ణుడు చెప్పగా ద్రౌపదీదేవి ఆచరించినట్లు,ఫలితంగా పాండవులకు తిరిగి సకల సంపదలు లభించినట్లు పురాణ కథనం.ఈ కలియుగంలో ఈ వ్రతాచరణ వెనుక ఆసక్తికరమైన గాథ దాగి ఉన్నది.

**వ్రతకథ:-**

పూర్వం కళింగదేశంలో ఒక విప్రుడు నివసిస్తూ ఉండేవాడు. ఆయనకు ఒక కుమార్తె జన్మించిన తరువాత భార్య మరణించడంతో రెండవ వివాహం చేసుకున్నాడు. ఆమెకు ఒక కుమారుడు జన్మించాడు.విప్రుడి కూతురిని సవతి తల్లి అనేక కష్టాలు పెడుతుండేది.అయినా ఏమీ పట్టించుకోకుండా దైవ భక్తిని పెంచుకొని మట్టితో ఒక లక్ష్మీదేవి బొమ్మను చేసుకుని పూజలు చేస్తూ, ఆటలు ఆడుకుంటూ కాలం వెళ్ళబుచ్చేది. సవతి తల్లి తన కుమారుడిని ఆమెకు అప్పగించి,ఆడించమని చెబుతుండడంతోపాటు, తినేందుకు బెల్లం ఇస్తుండేది. ఈ అమ్మాయి ఆ బెల్లాన్ని లక్ష్మీదేవికి నైవేద్యంగా సమర్పిస్తూ ఉండేది.ఈ విధంగా చేయడాన్ని సవతి తల్లి వ్యతిరేకిస్తూ ఉండేది. అలా చేసినందుకు ఆమెను తిట్టేది, కొట్టేది. కొంతకాలానికి ఆమెకు యుక్త వయసురాగా,విప్రుడు వరుడిని వెతికి ఘనంగా వివాహం జరిపించాడు. అత్తవారింటికి సాగనంపాడు. చిన్నప్పటి నుంచి తనతో ఉన్న లక్ష్మీ బొమ్మను తనతో తీసుకొని అత్త వారింటికి చేరింది. అత్తమామలు, భర్త అనురాగాన్ని పొందుతూ, దైవభక్తితో పూజలు చేస్తూ అత్తవారింట విప్రుడి కూతురు అష్టైశ్వర్యాలతో, సకల సంపదలతో సుఖంగా జీవించ సాగింది. ఇలా ఉండగా పుట్టి నింట్లో సంపదలు నశించి, దారిద్ర్యం తాండవించడం తెలుసు కున్న ఆమె తమ్ముడిని పిలిపించి బంగారు నాణెములను ఇచ్చి పంపింది.అయితే అతను ఇంటికి చేరకముందే వాటిని దొంగలు దోచుకున్నారు. అలా రెండు, మూడుసార్లు పుట్టింటికి సహాయం చేసేందుకు ప్రయత్నించగా, అది పుట్టింటికి చేరక ముందే దొంగలపాలు కాసాగింది. ఈ విషయాన్ని తెలుసు కొని, తీవ్ర బాధకు లోనైన ఆమె,భర్త అనుమతి తీసుకొని పుట్టింటికి చేరుకుంది. అనేక విధాల ఆలోచించి మార్గశిర మాసంలో తన సవతి తల్లిచేత లక్ష్మీవార వ్రతం చేయిస్తే దారిద్ర్యం తొలగిపోతుందని భావించి, అందుకు ప్రయత్నించింది. అయితే మార్గశిర లక్ష్మీవార వ్రతం చేయించాలనుకున్న నాలుగు గురువారాలు తల్లి ఉదయాన్నే ఆహారాన్ని స్వీకరించడం వల్ల ఆటంకం కలిగి, వ్రతం చేసుకొనేందుకుఅవకాశం లేకుండా పోయింది. అయితే అదృష్టం కొద్ది ఆ సంవత్సరం మార్గశిర మాసంలో అయిదవ గురువారం కూడా ఉండడంతో తెల్లవారుఝామున నిద్రలేచి నప్పటి నుంచి సవతి తల్లి వెంట ఉండి ఎటువంటి తప్పులు,పొరపాట్లు చేయ కుండా చూసి వ్రతాన్ని నియమానుసారంగా ఆచరింపచేసి, ముత్తైదువులకు తాంబూలాలను సమర్పించింది. దీనితో లక్ష్మీదేవి ప్రసన్ను రాలైంది. ఫలితంగా ఆ ఇంట దారిద్ర్యం తొలగి, సకల సంపదలు, అష్టైశ్వర్యాలు సిద్ధించా యి. ఆమె ప్రతి సంవత్సరం ఈ వ్రతాన్ని ఆచరిస్తూ సుఖ సంతోషాలతో జీవించింది.

**వ్రత విధానం:-**

మార్గశిర మాసంలో వచ్చే గురువారాలనాడు పూజామందిరంలోగానీ,పూజ చేయదలచిన చోట ఏర్పాటు చేసుకున్న మండపంలో గానీ శ్రీలక్ష్మీదేవి ప్రతిమను గానీ,లేదంటే కలశాన్ని గాని ప్రతిష్టించుకోవలెను. ముందుగా వినాయకుడిని పూజించి,తర్వాత లక్ష్మీదేవికి షోడశోపచార పూజ చేసి,అష్టోత్తరాది స్తోత్రాలతో పూజించి,నైవేద్యము ను సమర్పించాలి.అనంతరం వ్రత కథను చదివి,అక్షతలు వేసి నమస్కరించవలెను.ఈ విధంగా మార్గశిర మాసంలో ఎన్ని గురువారాలు వస్తే అన్ని గురువారాలు చేయవలెను. ఐదు వారాలు వస్తే అయిదు వారాలు చేయవలెను. లేదంటే మార్గశిర మాసంలోని నాల్గువారాలు,పుష్యమాసంలో మొదటి గురువారం వ్రతాన్ని చేయవలెను.ఈ వ్రతంలో నైవేద్యంగా మొదటివారం పులగం,రెండవవారం క్షీరాన్నం,మూడవవారం కుడుములు, నాల్గవవారం పరమాన్నం, ఐదవ వారం పూర్ణం బూరెలను నైవేద్యంగా సమర్పించాలి.అంతేకాకుండా చివరివారం పూర్ణం బూరెలను తాంబూలంలో ఉంచి ముత్తైదువులకు ఇవ్వడంతోపాటు ఐదుమంది ముత్తైదువులను లక్ష్మీ స్వరూపులుగా భావించి భోజనం పెట్టడం వల్ల అధిక ఫలం లభిస్తుంది.

**ఉద్యాపన:-**ఈ వ్రతానికి ఉద్యాపన లేదు. జీవితాంతం,లేదా వీలైనన్ని సంవత్సరాలు ఆచరించవచ్చు.

ఈ విధంగా మార్గశిర మాసంలో లక్ష్మీవారపు వ్రతం ఆచరించడం వల్ల సకల దారిద్ర్యాలు తొలగిపోయి,అష్టైశ్వర్యాలు,సకల సంపదలు సిద్ధిస్తాయని శాస్త్ర వచనం.అన్నింటా విజయాలు లభిస్తాయని శాస్త్ర వచనం.ఈ మాసంలో ధనుర్మాస వ్రదాన్ని కూడా వైష్ణవులు,వైష్ణవారాధకులునిర్వహిస్తారు.

**పుస్తకాలు లేని ఇల్లు, కిటికీలు లేని గది లాంటిది.**

# తెలుగు పద్య సౌరభ ప్రచారానికి బాలచైతన్య కృషి!




**బా**లచైతన్యం (శ్రీఘట్టి కృష్ణమూర్తి,హైదరాబాద్, బి.హెచ్ఇ.యల్ నిర్వహిస్తున్న తెలుగు పద్య అధ్యయనం స్వచ్ఛంధ శిక్షణా సంస్థ) డా॥రాళ్ళబండి కవితా ప్రసాద్ ప్రథమ వర్ధంతి సందర్భంగా తెలుగు రథం నిర్వహించిన అక్షర నివాళి సారస్వత సమాలోచనం.తెలుగు విశ్వవిద్యాలయంలో ఇటీవల జరిగిన కార్యక్రమంలో భాగంగా–

తెలుగు పద్యసౌరభంలో చిన్నారి చిరంజీవి విష్ణుభొట్ల కార్తీక్,4వ తరగతి విద్యార్ధి ఆలపించిన డాక్టర్ రాళ్ళబండి కవితా ప్రసాద్ రచన **"కాదంవిని"** శతక పద్యం 5పద్యాలు మరియు సప్తగిరిథామ: కలియుగ సార్వభౌమ శతక పద్యకావ్యం రెండు పద్యాలు

**తల్లితండ్రులారా!** మీరు తమతోపాటు మీపిల్లలకి తెలుగు పద్యంపై ఆసక్తిని మీరు పెంచుకుంటూ,వారికి కూడా పెంచండి.సాహిత్య,సాంస్కృతిక సభల్లో తెలుగు పద్యానికి ప్రాధాన్యమివ్వండి.తెలుగుపద్యంపై మీరు,మీ కుటుంబం చేస్తున్న కృషికి నిదర్శనంగా ప్రత్యేక తెలుగు పద్య కార్యక్రమాలను ఏర్పాటు చేసుకొనే దిశలో ఆలోచించండి. విద్యాలయాల్లో కూడా ఇతర విద్యార్థుల్లో ఈ చిన్నారుల ద్వారా మరింత ఆశక్తిని పెంపొందించడానికి నేను సైతం అంటూ మీ కృషిని సలపండి.

ఈ దిశలో తమసంస్థ తెలుగురథం చేస్తున్న మీరు స్వచ్ఛంధంగా భాగస్వామ్యం వహించండి. తెలుగు పద్యానికి మీరు ప్రణామాలు చేయండి. మీపిల్లల తెలుగు బాషాపటిమకు తల్లితండ్రులుగా కేవలం మీరే బాధ్యులు అని మాత్రం మరవకండి అని **కొంపెల్ళశర్మ తెలుగు రథం వారు కోరుతున్నారు.**

# భోజనంచేసిన తర్వాత ఈ ఆకు ఒక్కటి తినండి చాలు!



**హి**ందూ సంస్కృతిలో తాంబూలానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. ఆయుర్వేద శాస్త్రం ప్రకారం తమలపాకు ఆరోగ్యానికి చాలామంచిది. భగవంతుని పూజలో తమలపాకును వాడుతూవుంటాం.ఆధ్యాత్మిక విషయాలను ప్రక్కన పెడితే తమలపాకు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఏ విటమిన్,సి విటమిన్,కాల్షియమ,ఫోలిక్‌యాసిడ్ తమలపాకులో పుష్కలంగా ఉన్నాయి.

ముఖ్యంగా తాంబూలంలో రోగనిరోధక శక్తిని పెంచే అద్భుత శక్తి ఉంది. తమలపాకులో పీచు పదార్ధం ఎక్కువగా ఉంటుంది. జీర్ణవ్యవస్థకు చాలా మేలు కలుగజేస్తుంది. అనేక రకాలైన విషాలను హరించగల ఔషదగుణాలు తమలపాకులో ఉన్నాయి. చిన్నపిల్లలకు జలుబు చేసినపుడు తమలపాకు రసం ఒకటి,రెండు చుక్కలు పాలతో రంగరించి ఇస్తే జలుబు,దగ్గు దూరమవుతాయి.

తమలపాకుతో సున్నం కలిపివేసుకుంటే శరీరం కాల్షియం సమపాళ్ళలో ఉండేలా చూస్తుంది. ఎప్పటికీ ఎముకలు అరిగిపోకుండా చేస్తుంది. ఎముకలు ధృఢంగాబలంగా ఉంచడంలో తమలపాకు,సున్నం అత్యంత ప్రధాన పాత్ర పోషిస్తాయి. బాలింతలు తాంబూలం వేసుకుంటే ఎంతో మంచిది. వక్కా, తమలపాకు మరియు సున్నం రెండింటినీ అనుసంధానంచేసి శరీరంలో వేడి పెరగకుండా సమతుల్యం చేస్తుంది.

రెగ్యులర్ చిన్నారుల పేజి

# రంతి దేవుడు

శ్రీమద్భాగవతంలోని కథ



పూర్వం రంతిదేవుడను రజేంద్రుడుండెడి వాడు. అతడు రాజైననూ మహ ఆయోగి వలె విషయ వాంఛలకు లోనెగాక నిరంతరం హరినామస్మరణతో కాలం గడిపేవాడు.దైవవశమున లభించిన దానితోనే తృప్తిపడేవాడు.ఆ రాజు తన సంపదలను దానం ఇచ్చి ఇచ్చి బీదవాడైనాడు.కుటుంబంతో సహా చాలా కష్టాలపాలైనాడు.నలభై ఎనిమిది రోజులు అన్నము,నీళ్ళు లేకుండా సకుటుంబంగా తిరుగులాడవలసి వచ్చినా గుండెదటవు కోల్పోలేదు.

ఒకరోజు ప్రాత:కాలమున అతనికి నెయ్యి,పాయసము, హల్వ,నీళ్ళు లభించాయి. భోజనకాలం వచ్చాక రంతిదేవుడు సకుటుంబముగా భోజనముచేయు సిద్ధపడ్డాడు.. భరింపరాని క్షుద్భాను తీర్చుకుందామని అనుకుంటుండగా ఓ దీన బ్రాహ్మణుడు అతిథియై వచ్చాడు. రంతిదేవుడెంతో ప్రేమతో అతని గౌరవించి హరిసమర్పణముగా ఆహారంలో అర్ధభాగాన్ని అతడికిచ్చాడు. ఆ విప్రుడు కడుపారా భుజించి సంతృప్తుడై వెళ్ళాడు.

ఇంతలో ఒక శూద్రుడు వచ్చి అన్నంపెట్టమని అడిగాడు. వచ్చిన అభ్యాగతునితో భగవంతుడిని దర్శించి ఆదరంతో ఆ శూద్రునికి ఆహారంలో ఒక భాగాన్నిచ్చాడు రంతిదేవుడు. వాడు సంతృప్తిగా తిని వెళ్ళాడో లేదో కుక్కల గుంపుతో ఒకడు వచ్చాడు.**రాజా! " నేను, ఈ కుక్కలు ఇకలిచే మిగుల పీడితులమై యున్నాము. మాకు సరిపోయే ఆహారము ఇమ్ము"** అని వాపోయాడు. అతడికి మిగిలిన ఆహారమంతా ఇచ్చి నమస్కరించి మంచి మాటలాడి పంపాడు రంతిదేవుడు.

ఇక రంతిదేవుని వద్ద నీళ్ళొకటి మిగిలాయి.అదీ ఒక్కడికి సరిపోయేవే ఉన్నాయి. **దప్పికతో ప్రాణాలు కడగడుతున్న రంతిదేవుడు అని త్రాగబోగా ఓ చండాలుడు వచ్చి ఇలా అన్నాడు."అయ్యా!నేను చాలా దీనుడను,చాలా దాహంగా ఉంది నీరసముతో అడుగు ముందుకు వేయలేకున్నాను. నీవద్ద నున్న నీటితో నా గొంతు తడిపి నా ప్రాణాలు నిలబెట్టు".** ఆయాసంతో దాహంతో దాహంతో ఉన్న ఆ దీనుని చూచి **"ఓ అన్నా! నావద్ద అన్నంలేదు కాని ఈ తియ్యని నీళ్ళున్నాయి. దగ్గరకురా.నీ దాహం తీరేటట్లు త్రాగు.**

**ఆపదకలిగిన వారి కష్టాలు పోగొట్టి వారిని ఆదుకోవడం కన్నా పరమార్థమేమున్నది మానవులకు?** అని రంతిదేవుడన్నాడు.తన ప్రాణాలను తీస్తున్న దాహాన్ని లెక్కచేయక రంతిదేవుడు **"నా జలదానంతో ఈతడి బాధ ఆయాసం దాహం తొలగితే నాకంతే చాలు. అంతా ఈశ్వరేచ్ఛ"** అని ఆ చండాలుని పాత్రలో నీళ్ళు పోశాడు.

బ్రహ్మాది దేవతలు సంతోషించి రంతిదేవుని ఎదుట ప్రత్యక్షమై జరిగినదంతా విష్ణుమాయా ప్రభావం అని చెప్పాడు. బ్రాహ్మణ,శూద్ర,చండాల వేషములలో వచ్చినది వారే అని ఎరుక పర్చి ఆశీర్వదించారు.రంతిదేవుడు వారికి నమస్కరించాడు. ధీరుడైన రంతిదేవుడు వారికి ఏదీ కోరలేదు.స్థిరమైన విష్ణుభక్తులకి కోరికలుండవు కదా! కడకు విష్ణుపదాన్ని పొందాడు.ఆ రాజేకాదు. ఆ రాజు కథను బాగా విని అర్థంచేసుకున్న వాళ్ళందరూ అతని మహిమచే యోగులై కడకు మోక్షం సంపాదించారు.

***పిల్లలూ! ఈకథలోని నీతిని మరొక్కమారు చూద్దాం!***

దానము తీసుకొనువానికి హితము కలిగించు దానిని ఫలాపేక్షరహితంగా ప్రేమతో ఇవ్వడం ఉత్తమ దానం.ఇదియే అడిగినవానిలో భగవంతుడిని దర్శించి తన ప్రాణాలు నిలబెట్టుకోవడానికి ఎంతో అవసరమైనది తనకు లేక పోయినా ఇచ్చివేసిన రంతిదేవుడు ధన్యుడు.

ఆరోగ్య యజ్ఞం

# రాత్రివేడినీళ్ళల్లో ఈ పొడి కలుపుకొని తాగితే మూడు నెలల్లో శరీరంలోవేస్ట్ కొవ్వు కరిగి బరువు తగ్గుతారు



మీకు ఎటువంటి అనారోగ్య సమస్యలున్న వాటన్నిటికీ సర్వరోగ నివారిణి ఆయుర్వేదంలో ఒకటి ఉంది–

దీనిని మీరే ఇంట్లో స్వయంగా తయారుచేసుకోవచ్చు. కావవలసినవి: 250గ్రాముల మెంతులు, 100గ్రాముల వాము,50గ్రాముల నల్లజిలకర. ***తయారీ విధానం:-***

ముందుగా మూడు పదార్థాలను రాళ్ళు,మట్టివంటివి లేకుండా శుభ్రం చేసుకోవాలి. వేరు వేరుగా పెనంపైన వేసి,కొద్దిగా వేడి చేయాలి.మెంతులు,వాము,నల్లజిలకర కలిపి పొడిగా చేసుకోవాలి.గాలిపోయే వీలులేని సీసాలో నిల్వ చేసుకోవాలి. ఇలా వాడాలి:–

1.రోజు రాత్రి భోజనం తర్వాత ఒకగ్లాసు వేడినీళ్ళల్లో ఒక స్పూన్ చూర్ణం పొడిని కలిపి త్రాగాలి.

2.ఆ తర్వాత ఎటువంటి ఆహారం తీసుకోరాదు.

3.రోజూ ఈ పొడిని తాగితే శరీరంలో పేరుకున్న విష పదార్థాలు మల,మూత్ర,చెమటల ద్వారా బయటకు వస్తాయి.

4.క్రమం తప్పకుండా 40,50రోజులు తీసుకున్న తర్వాత గొప్ప ఫలితాలు అనుభవ పూర్వకంగా తెలుసుకుంటారు.

3నెలలు వాడితే మీ ఆరోగ్యానికి ఇక తిరుగుండదు.

ఈ పొడిని వాడిన తర్వాత శరీరంలోని అదనపు కొవ్వు మొత్తం కరిగిపోతుంది.

రక్తం శుభ్రపడుతుంది.శరీరంలో మంచి రకత్తం ప్రవహిస్తుంది.

శరీరంపై వున్న ముడతలు పోయి శరీరంలో యవ్వనత్వం సంతరించుకుంటుంది.శరీరం బలంగా,చురుకుగా,ప్రకాశ వంతంగా తయారవుతుంది.

**బోలెడు ప్రయోజనాలు:-**

కీళ్ళు,మోకాళ్ళనొప్పులు తగ్గిపోతాయి.

ఎముకలు బలంగా తయారవుతాయి.

కంటిచూపు మెరుగవుతుంది.

జుట్టు పెరుగుదలను మెరుగుపరుస్తుంది.

మలబద్ధకం శాస్వతంగా దూరమవుతుంది.

రక్తప్రసరణ మెరుగుపరుస్తుంది.

దీర్ఘకాలిక దగ్గుపోతుంది.

గుండెపనితీరు మెరుగవుతుంది.

మెదడు చురుకుగా మారుతుంది.

వినికిడి పెరుగుతుంది.

రోజూవారి పనుల్లో చలాకీగా పాల్గొంటారు.

గతంలో తీసుకున్న ఇంగ్లీషు మందుల సైడ్ ఎఫెక్టులను ఇది క్లియర్ చేస్తుంది.

పళ్ళు,చిగుళ్ళు బలంగా,ఆరోగ్యంగా మారతాయి.


షుగర్ నియంత్రణ లోనికి వస్తుంది.

గ్యాప్‌లేకుండా 3నెలలు ఈ చూర్ణ వాడినవారు అద్భుత ఫలితాలకోసం మళ్ళీ వాడాలను కుంటే 15రోజులు గ్యాప్ ఇచ్చి మళ్ళీ 3నెలలు వాడుకోవచ్చు.

# ఒక్కసారి చెప్పలతో ఇంట్లోకి వస్తే ఎన్నిలక్షల బ్యాక్టీరియా ఇంట్లోకి వస్తుందో తెలుసా? తెలిస్తే ఇక జన్మలో చెప్పలతో ఇంట్లోకి రారు.




ఇంటిబయట చెప్పులు వదిలి కాళ్ళు కడుక్కొని ఇంట్లోకి రావడం అనేది మనపెద్దలు నేర్పిన పద్ధతి.కానీ ఇపుడు కిచన్‌లోకి కూడా చెప్పులతో వస్తున్నారు. ఇలా చెప్పులతో రావడం వల్ల లక్షలకొద్ది బ్యాక్టీరియాను ఇంట్లోకి ఆహ్వానిస్తున్నామని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు.హరిజోనా యూనివర్శిటీ చేసిన పరిశోధనలో అనేక విషయాలు వెల్లడయ్యాయి.చెప్పులు,బూట్లు బయట వదిలి రావడం అనేది సాంప్రదాయమే కాదు, ఆరోగ్యానికి ఎంతో మంచిదని అంగీకరించాల్సిందే. ఒక్కసారి పాదరక్షలతో ఇంట్లోకి వస్తే 4లక్షల21వేల జాతుల బ్యాక్టీరియాను తీసుకువస్తామట.చెప్పులతో పాటు ఇంట్లోకి వచ్చే ఈ బ్యాక్టీరియాలు అనేక వ్యాధులను కలుగుజేస్తాయి.ఈ ప్రమాదకరమైన బ్యాక్టీరియా ఇంట్లోకి చేరి విరోచనాలు,వాంతులు,పేగుల్లో ఇన్‌ఫెక్షన్,ఊపిరితిత్తుల సమస్యలు వస్తాయట. ముఖ్యంగా చిన్నారులున్న ఇంట్లోకి వస్తే అనేక రోగాలను తీసుకవచ్చినట్లే అని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు.వాకిలి బయట చెప్పులు వదిలి రావాలన్న మన పెద్దలమాటలో ఎంతో ముందు చూపు దాగివుందని అంగీకరించక తప్పదు. సంప్రదా యంగా కాకుండా శాస్త్రంగా చూస్తే మనపెద్దలు నేర్పిన అల వాట్లలోని మంచి తెలుస్తుం. చెప్పులు బయట వదలడం వల్ల బ్యాక్టీరియాను నివారించడంతోపాటు 60శాతం కాలుష్యాన్ని ఇంట్లోకి రాకుండా జాగ్రత్తపడవచ్చని ఈ తాజా పరిశోధనలు స్పష్టంచేస్తున్నాయి.



# డిసెంబర్ నెల రాశి ఫలాలు


## పంచాంగకర్త : డా॥ శంకరమంచి రామకృష్ణశాస్త్రి (ద్రైవమ్ సౌజన్యంతో)

| | |
|---|---|
| **మేషం :**  | శుక్రుని శుభ స్థితివల్ల దఅనుభవజ్ఞుల సలహాలతో విజయం సాధిస్తారు.వస్త్రలాభం కలదు.గురుభక్తి,స్వధర్మం,చిత్తశుద్ధి కలిగి ఉంటారు.రవి,కుజ,బుధ గ్రహాల దోషం ఉంది.వృథా ప్రయాణాలవల్ల నిరుత్సాహం విచారం,కలుగుతాయి.ఒక వార్త మీ మనసుని కలవరపెడుతుంది.అల్పాహారం వల్ల అనారోగ్యసమస్యలు తలెత్తుతాయి.శత్రువులు పెరుగుతారు.మీ ప్రమేయం లేకుండానే మిమ్మల్ని నిందిస్తారు.రవి,కుజ,బుధ గ్రహాల ధ్యానశ్లోకాలు చదవడ& వల్ల మనశ్శాంతి,మనోనిబ్బరం పొందుతారు. |
| **వృషభం:**  | శుక్రుని శుభస్థితి వల్ల బంధుమిత్రులను కలుస్తారు.అధికారుల సహాయంతో ఒక పని పూర్తి చేస్తారు.రవి,కుజ,బుధ గ్రహాల దోషం ఉంది.ఆరోగ్యం వల్ల శ్రద్ధ వహించాలి.కుటుంబసభ్యులతో జాగ్రత్తగా వ్యవహరించాలి.రవి,కుజ,బుధ గ్రహాల ధ్యానశ్లోకాలు పఠించి,ఉత్తమ ఫలితాలు అందుకోండి. |
| **మిధునం:**  | రవి గ్రహ శుభస్థితి వల్ల మీ శ్రమకూ,మీలోని నిజాయితీకి గుర్తింపు లభిస్తుంది. ఆరోగ్యం ఫరవాలేదనిపిస్తుంది. వస్త్ర ధాన్యాది లాభాలుంటాయి. కుజ,బుధ,శుక్రుని దోషం ఉంది. స్థానచలనం సూచితం. అప్పుల బాధ ఎక్కువ. అధికారులతో జాగ్రత్తగా వ్యవహరించండి. మితభాషణ అవసరం. భయాందోళనలకు గురౌతారు. కుజ,బుధ,శుక్ర గ్రహాల ధ్యాన శ్లోకాలు పఠించి, ఉత్తమ ఫలితాలు అందుకోండి. |
| **కర్కాటకం:**  | బుధ గ్రహ శుభస్థితివల్ల వస్త్ర ధాన్యాది లాభాలుంటాయి.మనోధైర్యం కలిగి ఉంటారు.విద్య,వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. రవి,కుజ,శుక్ర గ్రహాల దోషం ఉంది. మోహమాటం వల్ల డబ్బులు ఖర్చవుతాయి.కీలక విషయాల్లో చంచలబుద్ధి ఇబ్బంది పెడుతుంది.ఒక చెడువార్త మీ మనసుని కలవరపెడుతుంది. ఆగ్రహావేశాలకు పోకూడదు.అలసటగా అనిపిస్తుంది.మానసిక ప్రశాంతత తగ్గుతుంది.రవి,కుజ,శుక్ర గ్రహాల ధ్యానశ్లోకాలు పఠించి,ఉత్తమ ఫలితాలు అందుకోండి. |
| **సింహం :**  | కుజ,శుక్ర గ్రహాల శుభస్థితివల్ల వస్త్ర,ధ్యాన,ధన లాభాలుంటాయి.మనోల్లాసం,ధర్మసిద్ధి,లాభం,సుఖం,భోజన సౌఖ్యం పొందు తారు.రవి,బుధ,గ్రహాల దోషం ఉంది.ఇంటి సభ్యులతో ఓర్పుగా వ్యవహరించండి.ప్రయాణంలో ఆటంకాలు వస్తాయి.రవి,బుధ గ్రహాల స్తోత్రాలు చదివి శుభ ఫలితాలు పొందగలరు. |
| **కన్య :**  | రవి,బుధ,శుక్ర గ్రహాల శుభస్థితి వల్ల తల్లి బంధువుల సహకారం లభిస్తుంది.సుఖసంతోషాలతో గడుపుతారు.ఆదాయ మార్గాలను పెంచుకుంటారు.మీ తెలివితేటలతో అందరినీ మెప్పిస్తారు.గౌరవం లభిస్తుంది.ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న ఓ పని పూర్తవుతుంది.కుటుంబ సభ్యులకు మంచికాలం.మిమ్మల్ని ప్రభావితం చేసేవారితో పరిచయం ఏర్పడుతుంది.ఆరోగ్యం సహకరిస్తుంది.కుజుని దోషం ఉంది.మనసు చెడును శంకిస్తుంది.కుజ గ్రహధ్యాన శ్లోకం చదివితే మంచి జరుగుతుంది. |
| **తుల :**  | శుక్ర శుక్ర గ్రహ శుభస్థితి వల్ల వ్యాపారంలో కీలక నిర్ణయాలు తీసుఉంటారు. ఆర్థికంగా పుంజుకుంటారు.రవి,కుజ,బుధ గ్రహాల దోషం ఉంది. అందరినీ కలుపుకు పోవడం వల్ల తలపెటిటన కార్యం శీఘ్రంగా సిద్ధిస్తుంది.చంచలబుద్ధి వల్ల ఇబ్బందులు రావచ్చు.అనారోగ్య సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోండి. రవి,కుజ,బుధ గ్రహాల ధ్యాన శ్లోకాలు పఠించి, ఉత్తమ ఫలితాలు అందుకోండి. |
| **వృశ్చికం:**  | కుజ,బుధ,శుక్ర గ్రహాల శుభస్థితి వల్ల విజయాలు సొంతమవుతాయి. కుటుంబ సభ్యుల సహాయ సహకారాలు లభిస్తాయి.ధన ప్రవాహం పుష్కలంగా ఉంటుంది. ఆరోగ్యం నిలకడగా ఉంటుంది.సుఖశాంతులు,మహానుభావులతో పరిచయాలు ఏర్పడతాయి. సమాజంలో పలుకుబడి పెరుగుతుంది.రవి గ్రహ దోషం ఉంది.పనిలో శ్రమ పెరుగుతుంది.సమయానికి నిద్రాహారాలు పాటించండి.రవి గ్రహ ధ్యాన శ్లోకం చదివితే మంచి జరుగుతుంది. |

మిగతా ప్రక్క పేజీలో . . .

34వ పేజీ తరువాయి. . .

**ధనుస్సు:**



శుక్ర గ్రహ శుభస్థితి వల్ల ఏకాగ్రతతో పనిచేసి విజయాన్ని అందుకుంటారు. మానసికోల్లాసం,ధనలాభం ఉంటాయి.రవి, కుజ,బుధ గ్రహాల దోషం ఉంది. సాధ్యమైనంత వరకూ అప్పులు ఇవ్వకండి.దృఢసంకల్పంతో ఎటువంటి సమస్యనైనా అధిగమిస్తారు.ఒక సంఘటన కారణంగా మనోపచారం కలుగుతుంది.నిద్రాహారాల సమయాన్ని పాటించండి.గిట్టనివారు మిమ్మల్ని తప్పుద్రోవ పట్టిస్తారు.రవి,కుజ,బుధ గ్రహాల ధ్యాన శ్లోకాలు చదవడం వల్ల మనశ్శాంతి,మనోనిబ్బరం పొందుతారు.

**మకరం :**



రవి గ్రహ శుభ స్థితి వల్ల ఇంట్లో శుభకార్యాలు జరుగుతాయి.ధనలాభం కలిగే సూచన ఉంది.కుజ,బుధ,శుక్ర గ్రహాల దోషం ఉంది. స్వల్ప అనారోగ్య సమస్యలు ఇబ్బంది పెగతాయి. కలహాలకు దూరంగా ఉండాలి.కొందరి ప్రవర్తన బాధ కలిగిస్తుంది. పనుల నిర్వహణలో శ్రమ అధికమవుతుంది.గృహ రక్షణ విషయంలో భద్రతను పెంచాలి.కుజ,బుధ,శుక్ర గ్రహాల స్తోత్రాలు చదివి శుభ ఫలితాలు పొందగలరు.

**కుంభం :**



రవి,బుధ,శుక్ర గ్రహాల శుభస్థితి వల్ల ఈ నెలలో అదృష్టం వరిస్తుంది.గౌరవం లభిస్తుంది. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఓ పని నెరవేరుతుంది.ఆరోగ్యం బాగుంటుంది.అధికార పరిధి పెరుగుతుంది.ఆనందోత్సాహాలతో ముందుకు వెళతారు.కుజ గ్రహ దోషం ఉంది.ఖర్చులు అదుపు తప్పే సూచన.అనవసర ప్రయాణాల వల్ల సమయం వృథా కాకుండా జాగ్రత్తపడండి.కుజ గ్రహ ధ్యాన శ్లోకం చదవడం వల్ల మనశ్శాంతి,మనోనిబ్బరం పొందుతారు.

**మీనం :**



కుజ గ్రహ శుభస్థితి వల్ల పెద్దల ఆశీర్వచనంతో విజయం సాధిస్తారు.విశేష ధనలాభం సుచితం.ఆరోగ్యం సహకరిస్తుంది.కీలక సమయాల్లో ధైర్యంగా వ్యవహరిస్తారు.రవి,బుధ,శుక్ర గ్రహాల దోషం ఉంది. సకాలంలో పనులు పూర్తి చేసుకోవాలి.ఖర్చులు అదుపు తప్పకుండా జాగ్రత్తపడాలి.కలహాలకు తావివ్వరాదు.చేయని పొరపాటుకు బాధ్యత వహించాల్సి వస్తుంది.రవి,బుధ, శుక్ర గ్రహాల ధ్యాన శ్లోకాలు చదివితే మంచి జరుగుతుంది.


యజ్ఞోపవీతం వారి వివాహబంధం-4

వెయ్యిమందికి పైగా వధువుల జాబితా వుంటుంది. అన్ని శాఖల వారికి,అన్ని వయస్సుగల వారికి ఉపయోగపడుతుంది.

వెల రూ.300/-,కావలసిన వారు సంప్రదించగలరు-

*యజ్ఞోపవీతం: సెల్: 9966250595/ 9440458966/9912417906.*


## జ్యోతిర్మార్గదర్శిని కూపన్

పేరు.......................................................................

పుట్టిన తేది...................................

పుట్టిన సమయం...............................ఉదయం/రాత్రి

పుట్టిన స్థలం...................... (దగ్గరిపట్టణం పేరు)............

వృత్తి..............................

ఫోన్/సెల్ నెం...............................................

మీప్రశ్న(సమస్యక్లుప్తంగా,ఒక్కటిమ్రాయాలి)..........................

.......................................................................

.......................................................................

గమనిక:

కూపన్ యజ్ఞోపవీతం

చిరునామాకు పంపండి. పంపిన వారి సంతకము


**ఇంటర్‌నెట్‌లో**

**మీ అబ్బాయి/అమ్మాయి వివరాలు**

యజ్ఞోపవీతం ఇన్‌నెట్‌లో

“యజ్ఞోపవీతంవివాహబంధం”లో

మీ అబ్బాయి/అమ్మాయి ఫోటోతో

వివరాలు ఉంచడమేగాక,3నెలల

పాటు యజ్ఞోపవీతం పత్రికలో

ఫోటోతో

ఉచితంగా ప్రచురిస్తూ,3నెలలు

పత్రికను

ఉచితంగా మీకు

పంపబడుతుంది.

కేవలం **రూ.1050/-** మాత్రమే.

**వివరాలకు:**

సెల్:9966250595

# యజ్ఞోపవీతం వివాహబంధం

**1.** హరితస,ముళ్ళపూడి శివవెంకట రామనారాయణశర్మ,యం.యస్.సి, ఫిజిక్స్,18–3–1988,అర్ధరాత్రి.1 2.02లకు,కపిలేశ్వరపురం,ఉత్తరాభాద్ర–4,5.3"తెలుపు,జూనియర్ అసిసెంట్,డిఫెన్స్ కంటోన్మెంట్ బోర్డు, టాక్సు డిపార్టుమెంట్,సికింద్రాబాద్,సం॥3లక్షల,60వేలు,**కా.వి:** తెలుపు, పి.జి,5.2",**చిరునామా:** ముళ్ళపూడి వెంకట రామకృష్ణశర్మ,814, రామాలయం బజార్, కపిలేశ్వరపురం, కృష్ణాజిల్లా,సెల్:9493151499.

**2.** భారద్వాజస,వైదికి,వెలనాడు.బింజుపల్లి అనూష,బి.టెక్,ఇ.ఇఇ,6–12–1991,ఉద॥ 5.05లకు,ఒంగోలు,జ్యేష్ఠ–1 5.5",చామనఛాయ,కాన్వెంట్ టీచర్,నెలకు.రూ. 7వేలు,**కా.వి:** సాఫ్ట్‌వేర్/బ్యాంకు/ప్రభుత్వ ఉద్యోగి,5–6సం॥ల గ్యాప్, సెల్:9010323122,**చిరునామా:** జి.యస్.ఆర్.ఏ.శర్మ,జెడ్.పి.కాలని,యం.యం.గొంక,ఒంగోలు,

**3.** హరితస,వైదికి వెలనాడు,కొండూరిశ్రీశైలజ,యం.టెక్,17–9–1989,ఉద॥ 11.30లకు,కూచిపూడి,రేవతి–3,5.5", తెలుపు,అసిస్టెంట్ ప్రొఫెసర్.ఇంజ.కాలేజి,విజయవాడ,నెలకు.రూ. 30వేలు,**కా.వి:** గవర్నమెంటు/సాఫ్ట్‌వేర్,సెల్:99598 74859,**చిరునామా:** కె.గోపాలకృష్ణ,5–51,సుబ్బన్నశాస్త్రివీధి,యస్.ఇ.ఆర్.సెంటర్,ప్రసాదంపాడు,విజయవాడ–8,

**4.** భారద్వాజస,వైదికి,వెలనాడు,చోడవరపు డి.జ్యోతి,బి.టెక్,ఇ.సి.ఇ.,27–3–1990,మధ్యా॥ 3.42లకు,తణుకు, రేవతి–2, 5.4",తెలుపు,**కా.వి:** బి.టెక్/యం.టెక్,సాఫ్ట్‌వేర్,సెల్:8008313098,**చిరునామా:** సిహెచ్.విఠలరావు,31–13–13, మాచవరం,పోతినేనివారి వీధి,విజయవాడ–4,

**5.** కౌండిన్యస,వైదికి,వెలనాడు,వీరుబొట్ల శ్రీలలిత,బి.టెక్.ఇ.సి.ఇ.,11–6–1994,మధ్యా॥5.45 లకు,హైదరాబాద్, పునర్వసు –1,5.4",తెలుపు,సాఫ్ట్‌వేర్ ఇంజనీర్,టెక్‌మహేంద్ర,హైదరాబాద్,సం॥రూ.3.25వేలు,**కా.వి:** బి.టెక్/యం.టెక్/ యం.యస్,సాఫ్ట్‌వేర్,సెల్:9490334967,**చిరునామా:** బి.యస్.శాస్త్రి,ఫ్లాట్–209డి,బి.ఆర్.ప్రాజెక్టు,తాడేపల్లి,




**6.** కౌండిన్యస,వైదికి,తెలగాణ్య,కాశావఝ్ఝల రామకోటిశాస్త్రి,యం.సి.ఏ.,8–8–1988,తెల్లవా॥ 4గం॥లకు, మార్కాపురం,5.5",తెలుపు,సీనియర్ ఇంజనీర్,క్వయల్ కమ్మిడియా లిమిటెడ్,చెన్నై,వార్షికంగా రూ. 8లక్షల 50వేలు,**కా.వి:** ఉద్యోగం చేసినా/చేయకపోయినా,సాంప్రదాయం,కనీసం ఏదైనా డిగ్రి,తెలుపు,**చిరునామా:** కే. .కేశవశర్మ,ఏజెంట్:శ్రీవెంకటేశ్వరా ఆయుర్వేద నిలయం,రథంబజార్,మార్కాపురం,ప్రకాశంజిల్లా సెల్: 9177994915, ఫోన్:08596–224496

**యజ్ఞోపవీతం పత్రిక ఆత్మీయునిగా మీరు మరో ముగ్గురు ఆత్మీయులను పరిచయం చేయండి! యజ్ఞోపవీతం పత్రిక అభ్యున్నతికి సహకరించండి!!**

**బ్రాహ్మణుడిగా జన్మించినందుకు గర్వపడు ! బ్రాహ్మణునిగా మనం ఆచరించాల్సిన సంప్రదాయాలను ఆచరించు ! ఆదర్శవంతునిగా ప్రవర్తించు ! .ఇదే మన పూర్వీకులు ఇచ్చిన ఆస్థి !!**




సాయి పుష్పగిరి
బాబా చూపిన లీలలు, సూక్తులు
శ్రీ సాయి మందార మకరందాలు
సనాతన సర్వస్వం శ్రీ సాయి సచ్చరిత్ర
రచయిత : " సాయి బానిస " రావాడ గోపాలరావు



ఒక పుస్తకం వెల : 150/-
ఒక పుస్తకం వెల : 100/-
రెండు కలిపి రూ. 250/- లు పంపిన పుస్తకాలు మీకు కొరియర్‌లో పంపబడును.
వివరములకు : సాయిసన్నిధి, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా. సెల్ : 99662 50595


**చందాదారులకు గమనిక:–**

మీకు "యజ్ఞోపవీతం"పత్రిక ప్రతినెలా **20**వ తేదీలోగా అందకపోతే దయచేసి ఫోన్లు చేయకుండా,మీ అడ్రసు తెలుపుతూ.మీకు ఏ నెల పత్రిక రాలేదో తెలియజేసి మాసెల్: **9966250595**కు యస్.యం.యస్ పంపండి.మేము తిరిగి **30**వతేదీలోగా పత్రిక మరోకాపి పంపుతాం లేదా కొత్త సంచికతోపాటు మీకు అందలేదన్న ఆ పత్రికను కలిపి పంపుతాం. *పుస్తకం అందనివారు దయచేసి ఫోన్లు చేయక, యస్.యం.స మాత్రమే పంపండి.*

ఈ విషయం చందాదారులు గమనించ ప్రార్థన. –సంపాదకులు

**యజ్ఞోపవీతం లేని గృహం బ్రాహ్మణ గృహమే కాదు.**



## బ్రాహ్మణ ఉచిత వివాహ సమాచార కేంద్రం -విజయవాడ

శ్రీరాజేశ్వరి కళ్యాణమండపం,శంకరమఠం,హనుమాన్‌పేట,విజయవాడ.
సెల్: **9390176856,9440158927,8985061435.**



# వధువులు:

**1.** కౌండిన్యస,,ఆరువేల నియోగులు,ధర్మవరపు యన్ స్వాతి, బి.టెక్,29-12-1990,మధ్యాహ్నం.1.20,రామబొట్లపాలెం, గుంటూరుజిల్లా,రోహిణి నక్షత్రం-1వ పాదం,ఎరుపు రంగు, హైదరాబాద్,విప్రో,నెలకు రూ.15వేలు,5.2",**కా.వి:** బి.టెక్ రెండు సంవత్సరాల గ్యాప్,గవర్నమెంట్ సాఫ్ట్‌వేర్/బ్యాంకు ఉద్యోగం,సెల్: 9866862998,**చిరునామా:** డి.నాగేశ్వర రావు,పెట్రోల్ బంకు వెనకాల,కొత్తపేట,హైదరాబాద్,

**2.** భారత్వాజస,ఆరువేలనియోగులు,యల్లప్రగడ సౌజన్య, బి.యస్‌సీ, యం.బి.ఏ.,(2వ సం॥),27-9-1994,మధ్యా. 3.43ని॥లకు,విజయవాడ,మృగశిర-3,5.5",తెలుపు,**కా.వి:** సాఫ్ట్‌వేర్/గవర్నమెంటు,3-4సం॥ల వయసు గ్యాప్,సెల్: 9133404783,**చిరునామా:** వైశ్రీనివాసరావు,27/70,డి.వి. సుబ్బారావు వీధి,కొజ్జిల్లిపూట్,మచిలీపట్నం.

**3.** కౌండిణ్యస,ఆరువేల నియోగులు,గుడిపూడి సౌజన్య, బి.కామ్ .యం.బి.ఏ.,8-10-1990,సాయం॥7.80, కొత్త గూడెం, రోహిణి-2, 5.3",తెలుపు,**కా.వి:** సాఫ్టవేర్/బ్యాంకు/ గవర్నమెంటు ఉద్యోగం,రూ.50వేలు నెలకు ఉండాలి, 6సం॥ ల వయసు గ్యాప్ ఉండాలి,సెల్:9491751850, ఫోన్: 08662439789,**చిరునామా:** జి,మురళీధర్,33-8-11సి, బంకపల్లివారి వీధి,సీతారామపురం,విజయవాడ-2,

**4.** శ్రీవత్సస,ఆరువేలనియోగులు,యద్దనపూడి లక్ష్మీపావని, యం.కామ్,12-11-1990,ఉద॥ 11.22ని॥లకు,హైదరా బాద్,ఉత్తర-1,5.5",తెలుపు,అకౌంటెంట్ (ప్రైవేట్ సర్వీస్) నెలకు రూ.12వేలు,**కా.వి:** మంచి ఉద్యోగం ఉంటూ హైదరా బాద్‌లోనే స్థిరపడి ఉండాలి. 3-5సం॥ల వయస్సు గ్యాప్, సెల్:9959481908,**చిరునామా:** వై.శ్రీహరిరావు,శ్రీవెంకటే శ్వరస్వామి మందిరం దగ్గర,వనస్థలిపురం,హైదరాబాద్,

**5.** హరితస,ఆరువేలనియోగులు,మామిదాన్న సూర్యప్రత్యూష, బి.టెక్,ఇ,ఇ,ఇ,23-8-1993,ఉద॥ 9.27ని॥లకు,కొత్త గూడెం,విశాఖ-1,5.2",తెలుపు,ఇన్‌ఫోసిసె,హైదరాబాద్,నెలకు రూ.35వేలు,**కా.వి:** సాఫ్ట్‌వేర్/బ్యాంకు,5.6ఎత్తు,3-5సి॥ల గ్యాప్,సెల్: 9502460710,**చిరునామా:** యం.సుబ్రహ్మణ్యం యం.డి-28,మెయిన్ హాస్పటల్ ఏరియా,ఏ పవర్ హౌస్, బస్తీ,కొత్తగూడెం.

**6.** హరిత,వైదికి,వెలనాడు,జనపతి వాగ్ధేవి రమ్య,బి.టెక్, ఇ.సి.ఇ., 10-9 -1989,రాత్రి,గం॥ 11.30ని॥లకు,హైదరాబాద్, పూర్వా షాడ-4,5.4",తెలుపు,యు.యస్.ఏలో 4వేల డాలర్లు,**కా.వి:** యం. టెక్/బి.టెక్,సాఫ్ట్‌వేర్ ఇంజనీర్,అమెరికాలో 4,5సం।7లుగా ఉండి ఉండాలి,సెల్: 9247160189,**చిరునామా:** జె.శ్రీకృష్ణప్రసాద్,టీచర్, 11-268,కోమలనగర్,చల్లాపల్లి.

**7.** హరితస,వైదికి,వెలనాడు,సాధుదీపిక,బి.టెక్.,యం.బి.ఏ.,14-2-1985, ఉద॥ 9.30లకు,కోదాడ,జైష్టా-3,5.4",తెలుపు,అసిస్టెంట్ ప్రొఫెసర్, ఇంజనీరింగ్ కాలేజి,కోదాడ,సం॥కి లక్షా 60వేలు,**కా.వి:** యం.టెక్/ బి.టెక్/సి.ఏ/యం.సి.ఏ/బ్యాంకు ఉద్యోగి,సెల్: 9441093393,**చిరు నామా:** యస్.సుబ్రహ్మణ్యం,3-247-4-8,థియేటర్ వీధి,నయానగర్ కోదాడ.

**8.** గార్గెయ,వైదీకి,వెలనాడు,భమిడిపాటి నాగదేవి,బి.టెక్.ఐ.టి., 27-9-1990,రాత్రి.10.30లకు,బిక్కవోలు,సామర్లకోట,పూర్వాషాడ-2, 5.0",తెలుపు,సాఫ్ట్‌వేర్ ఇంజనీర్,ఆర్.సి.ఐ.కంపెనీ,హైదరాబాద్,సం॥కి 2లక్షలు,**కా.వి:** బి.టెక్ చదివి,2లక్షలకు పైగా జీతం ఉండాలి, సెల్:9490224622,8897671237,**చిరునామా:** వి.వి.యస్. యన్.మూర్తి,ప్లాట్-303,12-11-196/ఏ,ఉప్పరబస్తీ,వరాసీ గూడ,హైదరాబాద్.

**9.** కౌండిన్యస,వైదికి,వెలనాడు,వెలమూరి ఆర్ష,బి.టెక్,యస్.ఏ.పి.సాప్ వెబ్ క్రోజావా,10-8-1992,ఉద॥ 10.45లకు,ఏలూరు, పూర్వా షాడ-2,5.6"**కా.వి:** బి.టెక్/యం.టెక్/యం.సి.ఏ/సి.ఏ,సెల్: 944 0905546,9492488393,**చిరునామా:** బి.శ్యామసుందర్,7-82/ 1,4యఫ్4,జి.కె.వెంకటసాయి లవర్స్,ప్రసాదం పాడు,విజయవాడ.

**10.** గౌతమస,వైదీకి,వెలనాడు,గబ్బిట సాయిరామసాహితి,బి.కామ్, యం.బి.ఏ,ఫైనల్ ఇయర్,14-12-1990,ఉద॥ 7.15ని॥లకు, సూర్యా పేట, నల్గొండజిల్లా,విశాఖ-2, 5.1",మీడియం. **కా.వి:** పి.జి/ గవర్నమెంటు ఉద్యోగం,నెలకు రూ.50వేలు,6సం॥ల గ్యాప్,సెల్:98 49408267,**చిరునామా:** జి.ఉదయభాస్కరరావు,48-8-6,శిరిహరిణి టవర్స్,జియాన్ హైస్కూలు దగ్గర,గుణదాల,విజయవాడ.

**11.** కశ్యప,వైదికి,తెలగాణ్యులు,మామిడాల రేవతి,బి.టెక్.యం.యస్, యుయస్.ఏ.,18-3-1991,ఉద॥7.57లకు,గుంటూరు జిల్లా,రేవతి- 3, 5.6",తెలుపు,**కా.వి:** బి.టెక్/యం.టెక్,యం.యస్.,యుయస్.ఏ., బ్యాంకు/ సాఫ్ట్‌వేర్,అమెరికా/ఇండియాలో ఉద్యోగం,ఫోన్:0863233 0234.సెల్:8985896667,9849714076.**చిరునామా:** యం.వి. రత్నప్రసాద్,2-14-96-6,3వలైన్ ఎక్స్‌టెషన్, గుంటూరు.

**వరులు ప్రక్కపేజీలో . . .**

# వరులు

**1.**గౌతమస,ఘంటసాల వెంకటసుబ్బారావు,10వ తరగతి,1-5- 1982 ఉద॥ 10.22లకు,చందోలు, చామన ఛాయ, పురోహితుడు,విజయవాడ,,నెలకు.రూ.8వేలు,**కా.వి:** తెల్లగా ఉండాలి,10వ తరగతి,గృహిణి.**చిరునామా:** ఘంటసాల కుటుంబయ్యశర్మ,20-3-1-62ఏ,జీ-1,చింతచెట్ల బజార్, అయోధ్యానగర్,విజయవాడ,సెల్:9246782808.

**2.**కౌసికస,యేలేశ్వరపు వెంకట సత్యకృష్ణప్రదీప్,యం. కామ్, యం.బి.ఏ.,3-3-1984,ఉద॥10.30,రావులపాలెం, పూర్వా భాద్ర-2,5.4',అసిస్టెంట్ క్యాపిటల్,ఐ.క్యూ,నెలకు. రూ.30వేలు,**కా.వి:** తెలుపు,పి.జి.సంప్రదాయం,**చిరునామా:** ఇ.రామకృష్ణశర్మ,74-24- 43ఏ,కాకతీయబజార్,అశోక్ నగర్, పడమట,విజయవాడ-7,సెల్:9885325859.

**3.**భారద్వాజస,ప్రభాల శ్రీనివాస్,యం.సి.ఏ.,బి.యస్.సి., కంప్యూటర్స్,2-4-1984,మధ్యా॥ 1.15లకు,గుంటూరు, రేవతి- 4,5.7",తెలుపు,సాఫ్ట్‌వేర్ఇంజనీర్,కాగ్నిజెంట్ కంపెని, చెన్నైయ్,నెలకు రూ.75వేలు,**కా.వి:** తెలుపు,బి.టెక్/ పి.జి,**చిరునామా:** ప్రభాల సీతారామయ్య,24-9-129, ఆర్.అగ్రహారం,గుంగూరు-3,సెల్:8142270418.

**4.**భారద్వాజస,జొన్నవిత్తుల సూర్యనారాయణ,బి.ఏ.,యం.బి.ఏ.,21-7-1975,ఉద॥ 7.08గం"లకు,రాజమండ్రి,మూల-4,5.10", తెలుపు,రియలెన్సు,జియోబ్రాంచ్ హెడ్,కావలి,సం॥ రూ.15లక్షలు, **కా.వి:** తెలుపు,డిగ్రి,**చిరునామా:** జె.వి.శర్మ,7-362-, గొడుగుపేట, మచిలీపట్నం, కృష్ణాజిల్లా,సెల్:8008266514.

**5.**కౌసికస,తొగరాటి హరికృష్ణ,యం.ఏ.,బి.ఇ.డి.,16-11-1980, ఉద॥ 1.52,చింతలపూడి,ధనిష్ఠ-3,5.7",తెలుపు,స్వంతంగా ఫ్యాన్సీ కమ్యునికేషన్స్,నెలకు.రూ.20వేలు,**కా.వి:** తెలుపు,ఇంటర్/డిగ్రి,**చిరునామా:** ఏ.అంజనీకుమార్,7-17-273,1వలైన్, మల్లికార్జునపేట, గుంటూరు,సెల్:9394653185.

**6.**కౌండిణ్యస,కోటాసీతారాం,బి.కామ్,ఐ.సి.డబ్ల్యు.ఏ.,ఇంటర్,15-3-1989,ఉద॥ 7.05లకు,విజయవాడ,మృగశిర-4,6.0",తెలుపు, బ్యాంక్ఆఫ్ న్యూయార్క్,చైన్నైయ్,అకౌంటెంట్,నెలకు,రూ.40వేలు, **కా.వి:** తెలుపు,జాబ్/డిగ్రి,**చిరునామా:**కోటా త్రివిక్రమశాస్త్రి,గొల్లపూడి, విజయవాడ,సెల్:9390235724

**ఈకూపన్ పంపుతూ మీ అబ్బాయి లేదా అమ్మాయి వివరాలు మాత్రమే ప్రచురించుటకు రూ.100/- (నెలకు)ఫోటోతో అయితే రూ.200/- పంపితే ప్రచురిస్తాము.వరుసగా 6నెలలకు రూ.500/-, ఫోటోతో 6నెలలకు రూ.1000/- చెల్లించాలి.**

**ఇంటిపేరుతోసహాపూర్తిపేరు:**..........................................................................................
**పుట్టిన తేదీ:**..........................
**నెల:**..............................**సంవత్సరం:**..................................
**శాఖ**.................................. **గోత్రం:**..............................
**నక్షత్రం:**..................................
**చదువు:**........................................
**ఎత్తు:**..................................**రంగు:**............................
**ఉద్యోగ వివరాలు:**......................................................**జీతం వివరాలు (నెలకు)రూ**..................
**కావలసిన వధువు/వరునికి ఉండాల్సిన లక్షణాలు:**..............................................................
.....................................................................................................................
**పూర్తి చిరునామా::-**..........................................................................................
.....................................................................................................................
**ఫోన్:**..............................**సెల్:**..................................


సంబంధిత వ్యక్తి సంతకం

Edited,Printed,Published & Owned by Oruganti Mallik,**5/51**,Sivalayam Street, Markapur- **523316**,Prakasam Dt,A.P.Cell:**9966250595,**
Printed at Sri Saisannidhi Offset,**5/51**,Sivalayam Street, Markapur- **523316**,Ph:**08596-222325,Editor:Oruganti Mallik**

# యజుర్వేద సంధ్యా వందన వి.సి.డి. లు లభించును.



+




= 150/-

సంధ్యావందనం ఎలా చేయాలి ? ఉచ్ఛరణ, ముద్రలు, ఆచరణ పద్ధతులు మీకు వీడియోగా చూపిస్తూ సంధ్యావందనం (యజుర్వేదం) ఆచరించబడింది. వెల రూ. 130/- ఈ వి.సి.డి. తోపాటు సంధ్యావందన పుస్తకం కూడా యివ్వబడును. ఇతర రాష్ట్రాలవారు, రిజిష్టర్ పోస్ట్‌లో కోరువారు రూ. 150/- లు చెల్లించవలెను.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966

# " యజ్ఞోపవీతం " పాఠకులకు అద్భుత అవకాశం



యజ్ఞోపవీతం చందాదారులు " సాయి సన్నిధి " పత్రికను తెప్పించుకొనుటకు అద్భుత అవకాశం కల్పిస్తుంది. వార్షిక చందా : రూ. 200/-లు. యజ్ఞోపవీతం పత్రిక చందాదారులు రూ. 180/- పంపితే మీకు సంవత్సరం పాటు " సాయి సన్నిధి " పత్రిక పంపబడును.



కొత్తగా " యజ్ఞోపవీతం " మరియు " సాయి సన్నిధి " ఒక సంవత్సరం పాటు పత్రిక తెప్పించుకోదలచిన వారికి కేవలం రూ. 350/- పంపిన ఒక ఏడాది పాటు రెండు పత్రికలు పంపబడును.

వివరములకు : 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 . 94404 58966

# మీకు సంపూర్ణ జాతకం కావాలా ?

అయితే దీని కొరకు రూ. 400/- మీరు యం. ఓ. పంపుతూ మీ పూర్తిపేరు, పుట్టిన తేది, పుట్టిన సమయం (ఉదయం / రాత్రి) పుట్టిన పేరు (ఏ జిల్లాలో, ఏ గ్రామంలో) తెలిపిన వారంలోగా మీకు సంపూర్ణ జాతకం కొరియర్‌లో అందుతుంది.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966

Despatch Date : every Month 4th
December 2016 YAGNOPAVEETAM R.N.I. No. : APTEL 20695/2007, Postal Licence No.

Website : www.tripuranthakambrahmanasatram.com
E-Mail : abnas.tripuranthakam@gmail.com

Cell : 9966250595, 9912417906



# అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం

రి.నెం. 49/11

**శ్రీ బాలత్రిపుర సుందరీదేవి దేవస్థానం దగ్గర,**
**త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.**

అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం : 5/51, శివాలయం వీధి, మార్కాపురం. ప్రకాశం జిల్లా.

శ్లో॥ వారణాశ్యామ్ ఏకలక్షంతు । గయాయాం ద్విలక్షకం ॥ ప్రగాయే సప్త లక్షంతు ।
గోసమేతంతు శ్రీ గిరౌ ॥ పశ్చిమోత్తం పూర్వంచ । దక్షిణ ద్వారమేవచ ॥

భావం : కాశిలో లక్ష మందికి, గయలో 2 లక్షల మందికి, ప్రయాగలో 7 లక్షల మందికి భోజనం పెట్టిన ఎంత పుణ్యమో, శ్రీశైలం ప్రాగ్ద్వారముగు **ఈ త్రిపురాంతక క్షేత్రమునందు ' ఒక ముద్ద ' పెట్టినను అంతటి పుణ్యం లభించును.**



**మన సత్రంలో గోశాల వున్నది.**
**గోశాలకు విరాళము ఇవ్వదలచినవారు**
**ఒక నెల పశు గ్రాసమునకు : రూ. 5,116/- లు,**
**గో పూజకు : రూ. 216/- లు, చెల్లించవలయును.**

**అపర కర్మ కార్యక్రమాలు :** తద్దినం / ఏడాది కార్యక్రమములు ఈ సత్రంలో నిర్వహించుకునే వసతి కలదు. ముందుగా మాకు తెలిపిన ఆ తేదీల యందు రిజర్వేషన్ చేసి అన్ని వసతులు కల్పించబడును.

అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం **SBI Markapur Online SB A/c. No. 32192389779 / IFS Code SBIN0012918** లో జమచేసి మాకు తెలిపిన మీకు రిజిష్టర్ పోస్ట్‌లో శాశ్వత అన్నదాన బాండును, రశీదును పంపబడును.

**SBI Online Tripuranthakam Current A/c No. 34626606882, IFS Code SBIN0003728** కు నేరుగా జమ చేయవచ్చు.

ఇంటర్‌నెట్ సదుపాయం వున్నవారు **Online** ద్వారా పంపవచ్చును. మీకు సైకం పంపినట్లు మాకు **abnas.tripuranthakam@gmail.com** కు **email** ఇవ్వవచ్చును. పాస్‌పోర్ట్ సైజు ఫోటో పంపిన ఐడెంటీ కార్డును జారీ చేయబడును.

STATE BANK OF INDIA లో AKHILA BRAHMANA NITYANNADANA SATRAM, పేరుతో A/c కలదు.
PAN CARD NO AADAA3354K

**మీరు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్, 5/51. శివాలయం వద్ద, మార్కాపురం-523 316. ప్రకాశం జిల్లా.**
**సెల్ నెం. 9966250595, 9912417906**

ఇట్లు : **అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం, త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.**

Edited, Printed, Published & Owned by :Oruganti Mallik, 5/51,Sivalayam Street, Markapur-523316., Prakasam Dt., Cell : 9440458966,
Printed at Sai sannidhi offset , 5/51, Sivalayam Street, Markapur, Ph:08596-222325, Editor : ORUGANTI MALLIK

Cover Page Designed & Printed at : Sri Gopikrishna Offset, Markapur.